ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-11-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 284, పేజీలు : 12 వెల : 6.50



టి20 విశ్వవిజేత ఇంగ్లండ్
ఐదు వికెట్ల తేడాతో పాకిస్థాన్ ఓటమి -'ఆట'లో

# చిరుధాన్యాలకోసం ప్రత్యేక బోర్డు



## సీడ్, మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు
## రైతులకు డ్రిప్, స్ప్రింకర్ల సదుపాయాలు
## 1075 కమ్యూనిటీ కేంద్రాలు: సీఎం జగన్

**విజయవాడ, నవంబరు13 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో చిరుధాన్యాల కొనుగోలు కోసం ప్రత్యేకబోర్డును ఏర్పాటు చేసే దిశలో ప్రభుత్వం కార్యచరణను ముమ్మరంగా చేసింది.వరిని ప్రోత్సహిస్తునే చిరుధాన్యాలకు అవసరమైన చేయూతను ఇస్తోంది.మార్కెటింగ్ సదుపాయాన్ని కల్పిస్తోంది. ఆ దిశలో సిఎం జగన్ ఇచ్చిన ఆదేశాల కనుగుణంగా చర్యలను చేపట్టింది.వ్యవసాయరంగంలో ప్రత్యామ్నయ పంటల సాగుకు అత్యంత ప్రాధ్యానతను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తోంది.. ప్రత్యేక చిరు ధాన్యాల(మిల్లెట్స్)బోర్డు ద్వారా కొనుగోళ్లను వేగవంతం చేస్తోంది.ఇందుకు సంబంధించి సిఎం జగన్మోహనరెడ్డి పూర్తి స్థాయిలో చర్యలను చేపట్టాలని అధికారులకు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. సమాచార శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుస రించి రైతుల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో సీడ్ కమ్ మిలెట్ ప్రోసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. నియోజక వర్గాలవారిగా తొలివిడుతలో 3250 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు, మలి విడుతలో అదే సంఖ్యలో ఏర్పాటు చేస్తా_మన్నారు.వీటిలో హార్వేస్టర్లు,85హబ్స్ ఏర్పాటు చేస్తారు.మూడవ దశలో ఈ ఏడాది డిసెంబరునాటికి 4250 సెంటర్లు. 535 హార్వెస్టర్లు, 85 హబ్స్ ఏర్పాటుచేస్తారు. మొత్తంగా 10750కమ్యూనిటి కేంద్రాలు అందుబాటులోకి వస్తాయన్నారు. మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లుల్లో సదుపాయాల కోసం రూ.14,562 కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరించారు.

అరటి, చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మ, పసుపు, మిర్చి తదితర పంట లకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు. పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు.ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు.పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించవ దన్నారు.రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి.,ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీ కృతంగా సిద్ధం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో ≫2



ఆదివారం పూడి గ్రామంలో యమ రిబ్బన్ కంపెనీకి శంకుస్థాపన చేస్తున్న మంత్రి అమర్‌నాథ్ తదితరులు

## త్వరలోనే పూడిమడకలో
# ఫిషింగ్ హార్బర్
### పారిశ్రామిక నగరంగా అనకాపల్లి అచ్యుతాపురం
### చైనా కంపెనీకి శంకుస్థాపన సభలో మంత్రి అమర్‌నాథ్

**విశాఖపట్నం (అల్లిపురం), నవంబరు 13, ప్రభాతవార్త :** అనకాపల్లి అచ్యుతాపురం ప్రాంతం పారిశ్రామిక నగరంగా ఆంధ్రప్రదేశ్ ముఖ చిత్రంలో నిలుస్తుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. సుమారు 300 కోట్ల రూపాయల వ్యయంతో ఎలమంచిలి నియోజకవర్గంలోని పూడి గ్రామంలో 15.76 ఎకరాల్లో చైనాకు చెందిన యమ రిబ్బన్ కంపెనీ నిర్మాణానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే స్టీల్‌ప్లాంట్, హెచ్పీసీఎల్ , షిప్‌యార్డ్, బిహెచ్ఇఎల్ వంటి అనేక భారీ పరిశ్రమలతో పెద్ద పారిశ్రామిక నగరంగా విశాఖ వెలుగొందుతోందని ఇదే సమయంలో అచ్చుతాపురం సెజ్‌లో మరిన్ని పరిశ్రమలు కార్యకలాపాలు ప్రారంభిస్తున్నాయని దీనికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పారిశ్రామిక ప్రగతికి అనుగుణంగా తీసుకుంటున్న నిర్ణయాలే కారణమని అన్నారు. 300 కోట్ల రూపాయల పెట్టుబడితో నెలకొల్పనున్న మాయా రిబ్బన్స్ కంపెనీలో రెండు వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశం వుందని మంత్రి తెలియజేశారు. 1500 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేసిన ఏ సిటీ టైర్ల కంపెనీ వేలాది మందికి ఉపాధి అవకాశాలు అచ్చుతాపురం, రాంబల్లి, నక్కపల్లి నుంచి కాకినాడ వరకు పారి శ్రామిక ప్రగతి పరుగులు తీస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో 25 వేల ఎకరాల పారిశ్రామిక భూమి అందుబాటులో ఉందని ఎన్ని పరిశ్రమలు వచ్చిన వాటికి భూమి కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వ అన్ని విధాల సహకరింస్తుందని అన్నారు. యమా రిబన్స్ కంపెనీ వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి కార్యకలాపాలు ప్రారంభిస్తున్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. ఈ కంపెనీలో మహిళలకు అధిక సంఖ్యలో ఉద్యోగాలు లభించనున్నాయని చెప్పారు. జనాభా విషయంలో చైనా, భారతదేశం దాదాపు ఒకే విధంగా ఉందని సాంకేతిక రంగంలో కూడా ఇరుదేవాలకు చెందిన వారు ప్రపంచంలోని అనేక ముఖ్య నగరాల్లో విధులు నిర్వహిస్తున్నారని విషయాన్ని మంత్రి అమర్నాథ్ గుర్తుచేశారు. పీఎం మిత్ర స్కీమ్‌ని ఆంధ్రప్రదేశ్లో కూడా అమలు చేయాలని సమావేశానికి హాజరైన సెంట్రల్ టెక్స్టైల్స్ డైరెక్టర్ అనిల్ కుమార్‌కు ≫2



## జి 20 సదస్సుకు
# ప్రధాని మోడీ
### నేడు ఇండోనేసియాకు పయనం
### డిసెంబర్ నుంచి జి20 అధ్యక్షత భారత్‌దే

**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఇండోనేసియాలోని బాలినగరంలో జరిగే జి20 దేశాధినేతల సదస్సుకు సంబంధించి ప్రధాని నరేంద్రమోడీ కీలకమైన మూడు సదస్సుల్లో పాల్గొంటారు. ఆహారం, ఇందనభద్రత, డిజిటల్ పరివర్తనం, ఆరోగ్యవిబాగాలపై జరిగే సదసుసల్లో పాల్గొం టారని విదేశాంగకార్యదర్శి వినయ్ క్వాట్రా వెల్ల డించారు. ఇండోనేసియాలోని బాలి నగరానికి సోమవారం బయలుదేరి మూడురోజులపాటు అక్కడ వివిధ సదస్సుల్లో పాల్గొంటారు. ఉక్రె యిన్ వివాదం, వాటిపరిస్థితుల ప్రభావంతో పాటు వివిద పర్యావరణ సమస్యలకు సంబంధించిన అంశాలపైనా జరిగే సదస్సుల్లో పాల్గొంటారు. మోడీ ఇతర నాయకులు ప్రపంచ ఆర్థికవ్యవస్థ, ఇంధన భద్రత, వాతావరణం, డిజిటల్‌ఫరివర్తనం వంటి కీలక అంశాలపై చర్చలుజరుపుతారు. అమెరికా అధ్యక్షుడు జోబైడన్, బ్రిటన్‌ప్రధానమంత్రి రిషిసునక్, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్, చైనా అధ్య క్షుడు జిన్‌పింగ్‌లుకూడా ఈ సదస్సుల్లో పాల్గొం టారు. జి20 దేశాధినేతలతో మోడీ వివిధ ద్వైపాక్షికచర్చలుజరుపుతారు. ఇండోనే సియా అధ్యక్షుడు జోకో విడోడో ≫2

# 'పోలవరం' మరో ఐదేళ్లు!
### కాళేశ్వరంకంటే ముందు ప్రారంభమైనా పోలవరం కదలడంలేదన్న తెలంగాణమంత్రి హరీష్‌రావు
### నాలుగేళ్లలోనే కాళేశ్వరం పూర్తి
### పోలవరానికి ఇంకా ఐదేళ్లపైనే పట్టవచ్చని అభిప్రాయం



**చిన్నకోడూర్, నవంబరు 13, ప్రభాత వార్త:** కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్ట్ కన్న ముందు ప్రారంభమైన పోలవరం ప్రాజెక్ట్ ఇప్పటి వరకు పూర్తి కాలేదని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా పాల్గొన్న మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ సర్కార్ కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్ట్‌ని నాలుగే ళ్లలో పూర్తి చేసి రాష్ట్రంలోని ప్రతి పల్లెలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించి మంచి ఫలితాలను సాధిస్తున్నామన్నారు. అదే పోలవరం ప్రాజెక్ట్ ఇంక ఎన్ని ఏండ్లలలో పూర్తవుతుందో అర్థం కావడం లేదని, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కావడానికి ఐదేండ్లే పట్టోచ్చు లేక మరెన్ని ఏండ్లు పడుతుందో అంతు చిక్కడం లేదని అక్కడి ఇంజనీర్ అధికారులు అంటున్నారు. ప్రభుత్వాలు మారుతున్న పోలవరం ప్రాజెక్ట్‌కు మోక్షం ఎప్పుడో, ప్రాజెక్ట్ సాగునీరు ప్రజలకు ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో తెలవడం లేదన్నారు.



# రాజధాని పేరిట మోసం!
### ఉత్తరాంధ్రులకు ఇంకా అన్యాయమే: పవన్

**విజయనగరం, ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర ప్రజలను రాజధాని పేరిట అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసం చేస్తున్నారని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ విమర్శించారు. బంగారు భవిష్యత్ కోసం ఉత్తరాంధ్రులు జనసేనను నమ్మాలని పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లా గుంకలాంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీని పవన్ కళ్యాణ్ పరిశీలించారు. అనంతరం స్థానికులను ఉద్దేశించి పనవ్ కళ్యాణ్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంపేరుతో రూ.12వేలకోట్ల అవినీతి జరిగిం దని ఆరోపించారు. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేలందరికీ ఉచితంగా ఇసుక అందిస్తామని వెల్లడించారు. వైఎస్సార్సీ ప్రభుత్వ మోసాన్ని ప్రజలంతా గుర్తించాలని, ఉత్తరాంధ్రు లకు బలమైన రాజకీయ అధికారం దక్కాలని ఆకాంక్షించారు. జనసేనకు ఒక్క అవకాశం ఇస్తే మార్పు అంటే ఏంటో చూపిస్తామన్నారు.

యువత తన శక్తిని అవినీతి నిర్మూలనకు వినియోగించాలని పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం తనను నమ్మాలని.. తనపై నమ్మకం ఉంచితే గూండాలతో పోరాడేందుకు తాను సిద్ధమని పిలుపునిచ్చారు. మత్స్యకారులు ఉపాధి కోసం గోవా, ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని.. జనసేన అధికారంలోకి వస్తే ఇక్కడే జెట్టీలు నిర్మించి వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని పవన్ కల్యాణ్ అన్నారు.

మత్స్యకారులకు హాని కలిగించే దేన్నైనా జనసేన అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. అవినీతిపై రాజీలేని పోరాటం చేద్దామని.. అవినీతి రహిత ప్రభుత్వాన్ని తీసుకొద్దామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర జనసైనికులు ధైర్యంగా పోరాడాలని.. బలంగా ఎదుర్కోవాలని సూచించారు. పోలీసులు కేసులు పెడితే మీతో పాటు నేనూ జైలుకు వస్తానని పవన్ కల్యాణ్ వెల్లడించారు. అందరం కలిసి అవినీతి కోటల్ని బద్దలు కొడదామని పవన్ పిలుపునిచ్చారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జెఎసి కన్వీనర్ రామిరెడ్డి, పాల్గొన్న కెవి.రమణ తదితరులు

# 16న 'శ్రీబాగ్' దీక్ష
### పార్టీలకతీతంగా పాల్గొనండి
### రాయలసీమ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలి
### అవసరమైతే ఎన్నికలను బహిష్కరించడానికి కూడా ప్రజలు సిద్ధం కావాలి
### అభివృద్ధి వికేంద్రీకరణ సాధన జెఏసి పిలుపు

**అనంతపురం, నవంబరు 13 ప్రభాతవార్త బ్యూరో :** ఈ నెల 16వ తేదిన శ్రీబాగ్ ఒడంబడిక చేసుకున్న రోజును పురస్కరించుకుని, వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం శ్రీబాగ్ ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అనంతపురం నగరంలోని శ్రీకల్లూరు సుబ్బారావు లలిత కళాపరిషత్ ప్రాంగణంలో బుధవారం ఉదయం 10 గంటలకు సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నట్లు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన జాయింట్ యాక్షన్‌కమిటీ (నాన్ పొలిటికల్) పిలుపునిచ్చింది. ఆది వారం అనంతపురం నగరంలోని లలిత కళా పరిషత్‌లో జెఏసి కన్వీనర్ ఆలూరు రామిరెడ్డి, అభివృద్ధి వికేంద్రీక రణ సాధన సమితి (ఏవిఎస్ఎస్) రాష్ట్ర అధ్య క్షులు కెవి.రమణ అధ్యక్షతన విలేకర్లు సమా ≫2

## నేటి నుంచి గ్రంథాలయ
# వారోత్సవాలు
### గ్రామీణ లైబ్రరీలకు సైతం ఇంటర్నెట్ సదుపాయం

**విజయవాడ,నవంబరు13,ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయోద్యమంలో గ్రంథాలయాలు కీలకపాత్రను వహించా యని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు మందపాటి శేషగిరిరావు తెలిపారు. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజల్లో కలిగించడానికి గ్రంథాలయ ఉద్యోమం సహకరించిందన్నారు. సామాజిక రుగ్మతులు,రాజ్యాంగ స్ఫూర్తిని నేటి యువతలో కల్పించడానికి ఈ నెల 14 నుంచి 20వ తేది వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రామీణ స్థాయి నుంచి నగరాల వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ సమకాలీన పరిస్దితులకు అనుగుణంగా రాష్ట్రంలో పల్లెల నుంచి గ్రంథాలయాలను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు.సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా గ్రామీణ గ్రంథాలయాలకు సైతం ఇంటర్నెట్ సదుపాయంతో పాటుగా డిజిటలైజేషన్ చేస్తున్నామని తెలిపారు.ఇందులో భాగంగానే గ్రంథాలయాల అవశ్యకతను వివరిస్తూ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక స్పృహను,విద్యావశ్యకతను వివరించే దిశలో వారోత్సవాలను నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర స్థాయిలో గ్రంథాలయ వారోత్సవాలను సోమవారం ఉదయం విజయవాడ తుమ్మపల్లి కళాక్షేత్రంలో ప్రారంభి స్తామన్నారు. మంత్రులు బొత్స సత్యనారాయణ, తానేటి వనిత,జోగి రమేష్,స్థానిక శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు హాజరవుతారని తెలిపారు.



గ్రంథాలయ వారోత్సవాల గురించి వివరిస్తున్న ఏపీగ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు మందపాటి శేషగిరిరావు





ఆదివారం ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ దంపతులకు సీమ్‌రీప్‌లో ఘనంగా స్వాగతం పలుకుతున్న అక్కడి గవర్నర్

# ప్రత్యేక బోర్డు

≫పాటుగా, మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. ఉద్యాన పంటలను సాగు చేసే రైతులను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రయోజనం కలిగించేందుకు రాష్ట్రంలో పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటి తగ్గకుండా 25 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సిఎం జగన్ ఆదేశించారు. సరిగ్గా మార్కెటింగ్ జరుగక, గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు, ఎనిమిది రకాల పంటను గుర్తించి, వాటి ప్రాసెసింగ్‌తో పాటు, వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేసుకోవాలన్నారు. పంటలు అమ్ముడు పోవడం లేదని, రైతులు ఆందోళన పడకూడ దన్నారు. వీటన్నింటికి సంబంధించి ఎక్కడెక్కడ ఏమిచేస్తున్నామో దానిపై నెల రోజుల్లో నివేదిక సిద్ధం చేయాల న్నారు. అదే విధంగా రైతు భరోసా కేంద్రాల స్థాయి నుంచి ఎక్కడెక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ చేయగలమనే ఆలోచన చేయాలన్నారు. ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయగలం, ఇందుకు ఎంత ఖర్చు అవుతుందనే వాటిపై సమగ్ర నివేదికను రూపొందించాలన్నారు. తదనుగుణంగా ఒక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల, నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు. టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు. టమోటాలను నిత్యావసర వినియోగంతో పాటుగా, ప్రాసెసింగ్ విలువగా కూడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు. పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని, మార్కెటింగ్‌లో దళారులధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయన్నారు., ఈ పరిస్థితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి, చీనీ, టమోటా, బత్తాయి, నిమ్మ ఇతర పంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రాయలసీమ, ప్రకాశం వంటి ప్రాంతాల్లో 10 ఎకరాల్లోపు, మిగిలిన చోట్ల అయిదు ఎకరాల్లోపు రైతులకు డ్రిప్, స్ప్రింక్లరు సదుపాయాల్లో ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో ఆలోచనలు చేసి, ఒక కచ్చితమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. రైతు భరోసా కింద ప్రభుత్వం వీరికి మూడు పర్యాయాలుగా ప్రతి ఏడాది పంటల సీజన్లో పెట్టుబడి సాయాన్ని అందిస్తుందన్నారు. అయినప్పటికి సాగు పద్ధతుల్లో, విత్తనాలు, ఇతరత్రా వాటికి అండగా నిలిచివుండాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు. ఆ దిశలోనే వాటికి రైతు భరోసా కేంద్రాల ద్వారా పరిపూర్ణ సహకారాన్ని అందిస్తోందన్నారు. రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్న బహుళార్థక ప్రయోజన (మల్టీ పర్పస్ సెంటర్ సెంటర్లు)పై అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధను చేపట్టాల్సి వుందన్నారు. ఈ కేంద్రాల్లో దాదాపు 14 రకాల సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. రాష్ట్రంలో సన్న, చిన్నకారు రైతాంగానికి పూర్తి స్థాయిలో ప్రయోజనాన్ని కల్పించే దిశలో ప్రభుత్వం వ్యవసాయం, ఉద్యానపంటల సాగులో విప్లవాత్మక మార్పులను తీసుకుని వస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో సేంద్రీయ సాగుపద్ధతుల్లో ఎక్కువ ఉత్పత్తులను సాధించే దిశగా రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.



తమిళనాట కురుస్తున్న భారీ వర్షాలకు వరదలు ఉధృతం కావడంతో పడవల్లో వెళ్తున్న ప్రజలు

## ముగ్గురు నిందితుల పిటిషన్‌పై
# నేడు సుప్రీంకోర్టు తీర్పు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన టిఆర్ఎస్ ఎంఎల్ఎలను ప్రలోభపెట్టేందుకు జరిగిన కుట్ర కేసులో నిందితులుగా వున్న రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లు మూడు అంశాలపై దాఖలు చేసిన పిటిషన్‌లపై సుప్రీం కోర్టు సోమవారం తీర్పు వెలువరించనుంది. ఈ నెల ఒకటవ తేదీన ముగ్గురు నిందితులు తమ అరెస్టును కొట్టివేయాలని, తమపై నమోదైన కేసులను ఎత్తివేయాలని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించడం తెలిసిందే. ఇ దే సమయంలో ఎసిబి కోర్టు తమను రిమాండుకు తరలించడాన్ని కూడా కొట్టి వేయాలని వారు సుప్రీం కోర్టును కోరడం విదితమే. తమ అరెస్టు పూర్తిగా అక్రమమని, ఈ విషయంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను నిలుపుదల చేయాలని వారు కోరారు. నగర శివార్లలోని మొయినాబాద్‌లో గల తాండూరు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫాం హౌస్ లో అక్టోబర్ 26వ తేదీన నలుగురు తెరాస ఎంఎల్ఎలను బిజెపిలో చేరేందుకు వీలుగా రామ చంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్ లు రోహిత్ రెడ్డితో మంత నాలు సాగించడం, దీనిపై రోహిత్ రెడ్డి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ వ్యవహారం రట్టవడం తెలిసిందే. దీనిపై మొయినాబాద్ పో లీసులు రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లను అరెస్టు చేసి మరుసటి రోజున ఎసిబి కోర్టులో హాజరు పరచగా నిందితులకు రిమాండు విధించేందుకు న్యాయమూర్తి తిరస్కరించగా మరుసటి రోజున సైబరాబాద్ పోలీసులు హైకోర్టును ఆశ్రయించి మరీ ముగ్గురిని రిమాండుకు తరలించారు. ముగ్గురు నిందితులు ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో వున్నారు. కాగా తమపై సైబరాబాద్ పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టి వేయాలని రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లు దా ఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు విచారణకు స్వీకరించింది. దీనిపై ఈ నెల నాలుగవ తేదీన విచారణ చేసి తదుపరి విచారణను ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసి ంది. కాగా ఇదే కేసును పూర్తి స్థాయిలో విచారించేందుకు తెలంగాణ సర్కారు సిట్‌ను ఏర్పాటు చేయడంతో ఈ కేసు విచారణ వేగం పుంజుకుంది. ఇదే సమయంలో ముగ్గురు నిందితులను ఎసిబి కో ర్టు రెండు రోజుల పాటు పోలీసు కస్టడీకి కూడా ఇచ్చింది. నిందితుల కస్టడీ ముగియంతో వారంతా తిరిగి జైలులో రిమాండులో వు న్నారు. ఓవైపు ఇదే కేసులో సోమ వారం నాడు ఎసిబి కోర్టులో ముగ్గురు నిందితుల బెయిలు పిటిషన్‌పై సోమవారం విచారణ సాగనుండగా ఇదే సమయంలో సుప్రీం కోర్టులో వీరి పిటిషన్‌పైనా విచారణ జరగనుండడం గమనార్హం.

## ఫిషింగ్ హార్బర్

≫అమర్నాధ్ విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా త్వరలోనే పూడిమడకలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి ముఖ్యమంత్రి త్వరలోనే శంకుస్ధాపన చేయనున్నారని మంత్రి అమర్నాధ్ తెలిపారు. అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గత మూడు సంవత్సరాల నుంచి ఈచ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో నెంబర్ వన్ స్ధానంలో ఉందని, సింగల్ విండో విధానంలో పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు (కన్నబాబు) మాట్లాడుతూ ఈ ప్రాంతానికి వచ్చే కొత్త కంపెనీలు అన్నిటికీ పూర్తి స్ధాయిలో సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏర్పాడిన ఈసెజ్‌లో అనేక కంపెనీలు వస్తున్నాయని ఆయన చెప్పారు. టెక్స్‌టైల్స్ డైరెక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ యమ రిబ్బన్స్ కంపెనీ 2వేల మందికి ప్రత్యక్షంగాను, మరో 2వేల మందికి పరోక్షంగాను ఉపాధి కల్పించనుందని ఆయన చెప్పారు. చైనా జనరల్ కాన్సులేట్ జాలియో మాట్లాడుతూ కంపెనీ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని కొనియాడారు. వ్యాపార, వాణిజ్య రంగాలలో భారత్, చైనా సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యమ ఇండియన్ హెడ్ స్టీవ్, ఏపీఐఎస్సి జెడ్ ఎం త్రినాథ్, యమ రిబ్బన్స్ కంపెనీకి చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ డాక్యుమెంటరీ చిత్రాలకు
# జాతీయ అవార్డులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్13:** తెలంగాణలోని వివిధ అంశాలపై రూపొందించిన డాక్యుమెంటరీలను జాతీయ అవార్డులు వరించాయి. రాష్ట్రానికి చెందిన ప్రముఖ డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణ సంస్థ డీఎస్ఎన్ ఫిల్మ్స్ ప్రతిష్టాత్మక పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అన్యూవల్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2022 లో ఐదు అవార్డులు గెలుచుకుంది. పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కోల్‌కత్తాలో నిర్వహించిన గ్లోబల్ కమ్యూనికేషన్ కాంక్లేవ్‌లో డిఎస్‌న్ ఫిల్మ్స్ ప్రైవేటు లిమిటెడ్ సీఈవో అండ్ ఎండీ దూలం సత్యనారాయణ ఈ అవార్డులను అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం కోసం తాము రూపొందించిన ఫిల్మ్స్‌కు అవార్డులు ప్రకటించిన జ్యూరీ, పిఆర్సీఐకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. డీఎస్ఎన్ ఫిల్మ్స్ సాధిస్తున్న విజయాలకు సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌మద్దతు ప్రోత్సాహమే కారణమని సత్యనారాయణ పేర్కొన్నారు. తెలంగాణ బిడ్డగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి చేరవేసే పాత్ర పోషిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తమ సంస్థ రూపొందించిన వీడియోలతో తెలంగాణలో ఉన్న టూరిజం, ఇతర అంశాలు దేశం దృష్టిని ఆకర్షించినందుకు గర్వంగా ఉందన్నారు. ఆద్యాత్మిక పర్యాటక చిత్రానికి (బుద్ధవనం) క్రిస్టల్ అవార్డు, విజనరీ లీడర్‌షిప్ క్యాంపెయిన్ ఆఫ్ ది ఇయర్(సిఎం కెసిఆర్ నేతృత్వంలో ప్రగతిశీల తెలంగాణ), చిత్రానికి గోల్డ్ అవార్డు, ట్రావెల్, లీజర్, హాస్పిటాలిటీ క్యాంపెయిన్‌పై (తెలంగాణ టూరిజం సోమశిల టూరిజం సర్క్యూట్) చిత్రానికి గోల్డ్ అవార్డు, హెల్త్ కేర్ కమ్యూనికేషన్ ఫిల్మ్(తెలంగాణలో కోవిడ్ -19 అవగాహన ప్రచారం)కు గోల్ అవార్డు, ప్రభుత్వ కమ్యూనికేషన్ ఫిల్మ్( రైతుబంధు, రైతుబీమా)కు గాను బ్రాంజ్ అవార్డు దక్కింది. తెలంగాణ రాష్ట్రం, అభివృద్ధి సంక్షేమ పథకాలపై డాక్యుమెంటరీ చిత్రాలకు అవార్డులు దక్కడంపై మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హర్షం వ్యక్తం చేశారు. సత్యనారాయణ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

## వారం - వర్జ్యం

**14-11-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
షష్ఠి రా.11-47; పునర్వసు ఉ.11-04
వర్జ్యం రా.07-56 ల 09-42
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:13/11/22

DAY - SINGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 244164
2nd Prize Rs.7000/- 28165
3rd Prize Rs.3500/-
09607 26317 63923 70705 77618
77921 79015 82692 90759 98573
4th Prize Rs.200/-
2070 2642 2729 3637 3945 4075 4540
4735 4846 7405
5th Prize Rs.100/-
0518 2153 2233 2490 4428 4622 6936
7657 7976 9087
6th Prize Rs.50/-
0006 1989 3528 5301 6133 7555 9118
0467 2031 3571 5331 6140 7580 9307
0556 2320 3625 5399 6199 7972 9386
0621 2322 3699 5415 6248 8027 9405
0773 2486 3709 5453 6290 8212 9602
0853 2572 3927 5623 6341 8318 9624
0945 2640 4303 5690 6615 8326 9678
1046 2776 4323 5800 6916 8382 9681
1190 3060 4790 5846 6958 8418 9820
1601 3155 4827 5981 6964 8474 9863
1620 3169 4947 5992 7218 8567
1656 3221 5064 5998 7253 8767
1720 3245 5102 6046 7403 8900
1860 3456 5171 6087 7479 8938
1916 3500 5221 6096 7541 9108

DAY - KUIL SERIES Dr No:160
1st Prize Rs.100000/- 473736
2nd Prize Rs.7000/- 28298
3rd Prize Rs.3500/-
12705 16123 17789 20036 24260
49356 58407 65507 89107 99986
4th Prize Rs.200/-
1889 2175 6193 7463 8340 8568 8573
9191 9327 9915
5th Prize Rs.100/-
2027 3999 4402 4751 4779 7415 8151
8452 9116 9716
6th Prize Rs.50/-
0211 1575 3507 4783 6837 8484 9585
0349 1636 3519 4863 6841 8665 9661
0402 1660 3584 5029 7098 8847 9702
0410 1724 3657 5129 7336 8885 9723
0824 1982 3781 5142 7368 8938 9819
0833 2020 3803 5233 7385 9065 9852
0993 2432 3889 5366 7442 9136 9920
1045 2739 3915 5726 7556 9165 9922
1051 2820 3952 5925 7575 9225 9940
1105 3018 4155 6110 7788 9227 9992
1135 3104 4245 6163 7983 9334
1192 3236 4276 6447 8014 9359
1232 3293 4335 6641 8133 9434
1449 3334 4655 6671 8222 9482
1547 3489 4682 6713 8249 9554

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:13/11/22

DAY - ROSA SERIES Dr No:160
1st Prize Rs.100000/- 741829
2nd Prize Rs.7000/- 74449
3rd Prize Rs.3500/-
01169 16996 20954 50453 66602
67062 84921 86886 93496 98995
4th Prize Rs.200/-
0747 3843 3914 4096 5715 6822 7470
7663 8163 9810
5th Prize Rs.100/-
0178 0574 1782 1936 2299 3442 3676
6054 8023 9538
6th Prize Rs.50/-
0052 1667 2802 4570 6709 8134 9056
0058 1817 2816 4572 6713 8184 9347
0121 1852 2976 5067 6727 8189 9401
0205 1875 3233 5212 6729 8212 9502
0380 2116 3330 5472 6919 8253 9640
0627 2177 3863 5523 7031 8281 9725
0775 2324 3905 5726 7137 8378 9782
0949 2327 3966 5928 7269 8393 9790
1044 2357 4073 6090 7403 8461 9794
1203 2482 4153 6092 7525 8466 9899
1261 2506 4198 6130 7574 8608
1262 2546 4235 6205 7633 8740
1313 2552 4278 6288 7908 8764
1417 2624 4318 6483 7974 8924
1634 2676 4336 6507 8047 8955

DAY - DEER SERIES Dr No:160
1st Prize Rs.100000/- 826142
2nd Prize Rs.7000/- 91880
3rd Prize Rs.3500/-
00754 23308 31100 39917 52163
61062 68596 75864 75920 95432
4th Prize Rs.200/-
0737 2413 2625 6157 6645 7542 8133
8672 8735 8748
5th Prize Rs.100/-
0256 1845 2837 3081 3542 4455 5498
8230 8958 9222
6th Prize Rs.50/-
0073 1783 3277 4376 5608 7089 8742
0381 1988 3284 4462 5665 7194 8836
0428 2052 3665 4556 5684 7322 9064
0814 2102 3743 4572 5991 7370 9075
0829 2273 3841 4574 6017 7693 9147
0861 2278 3930 4595 6266 7704 9163
0866 2308 3957 4810 6353 7957 9178
0916 2471 3969 5056 6401 7972 9312
1050 2473 4022 5135 6415 8089 9408
1239 2477 4071 5181 6438 8160 9675
1315 2515 4126 5231 6715 8175
1533 2571 4151 5236 6815 8251
1541 2670 4158 5245 6821 8294
1548 2818 4230 5259 6912 8481
1623 3100 4288 5302 7059 8506

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:13/11/22

DAY - THANGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 789688
2nd Prize Rs.7000/- 89297
3rd Prize Rs.3500/-
04740 08639 08914 09521 19740
52144 60430 65823 91420 96455
4th Prize Rs.200/-
0161 0257 0690 1486 3094 4017 7361
8273 8880 9904
5th Prize Rs.100/-
0626 1136 2209 4661 4985 5973 6739
7794 7880 8425
6th Prize Rs.50/-
0055 1191 2943 4754 5947 7819 8993
0187 1273 2967 4818 6061 7822 9048
0196 1325 3126 4885 6069 7854 9088
0289 1551 3206 5083 6081 7899 9142
0504 1743 3269 5127 6315 7922 9345
0541 1778 3794 5129 6329 7941 9549
0679 2010 3898 5202 6376 7946 9577
0784 2038 4000 5307 6413 8019 9655
0812 2051 4042 5515 6486 8095 9967
0969 2060 4146 5526 7049 8124 9984
1040 2171 4245 5583 7135 8384
1067 2491 4429 5689 7319 8685
1082 2731 4480 5818 7442 8755
1108 2784 4567 5821 7455 8769
1159 2827 4704 5873 7738 8989

DAY - VAIRAM SERIES Dr No:19
1st Prize Rs.50000/- 523971
2nd Prize Rs.7000/- 05403
3rd Prize Rs.3500/-
26610 29996 32652 35866 44444
49956 70404 71010 80966 84281
4th Prize Rs.200/-
0358 3707 4104 4437 5327 6980 7215
7615 7621 7812
5th Prize Rs.100/-
0343 0356 1336 2477 3153 3452 4428
7232 9738 9888
6th Prize Rs.50/-
0073 1214 2170 3354 5201 6747 8859
0101 1329 2279 3430 5225 6918 8969
0367 1347 2390 3518 5363 7023 9079
0465 1377 2443 3522 5376 7039 9188
0549 1457 2454 3576 5507 7081 9501
0583 1470 2747 3592 5669 7176 9700
0612 1496 2805 3655 5760 7643 9749
0628 1501 2864 3737 5825 7732 9818
0707 1520 2882 3753 5910 7750 9885
0768 1541 2955 3796 5997 7797 9952
0795 1590 3086 4668 6184 7957
0837 1616 3101 4754 6333 8477
0913 1699 3113 4827 6614 8530
0961 1776 3182 5015 6633 8627
1057 1913 3334 5043 6710 8659

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:13/11/22

DAY - NALLANERAM SERIES Dr No:160
1st Prize Rs.50000/- 757824
2nd Prize Rs.7000/- 10946
3rd Prize Rs.3500/-
09403 17585 41173 55195 61544
77560 79549 91581 95754 98028
4th Prize Rs.200/-
0869 1391 3004 4601 4782 5682 8262
9611 9830 9957
5th Prize Rs.100/-
1313 2509 2894 3545 3639 4963 5473
7490 7697 8960
6th Prize Rs.50/-
0275 1821 2713 4470 5404 7271 9235
0326 2060 2950 4576 5533 7351 9274
0334 2100 2961 4648 5630 7394 9347
0571 2252 3243 4795 5810 7857 9436
0749 2295 3258 4856 5854 8014 9458
0801 2297 3412 4918 6034 8135 9673
0876 2312 3623 4923 6053 8204 9718
0925 2357 3659 4962 6173 8209 9729
0975 2392 3703 5036 6231 8406 9743
1039 2401 3715 5062 6458 8676 9755
1249 2457 3801 5072 6530 8851
1298 2496 3822 5139 6567 8941
1451 2546 3938 5218 6622 9076
1697 2571 4359 5271 6743 9106
1810 2655 4402 5332 7088 9131

DAY - MANI SERIES Dr No:19
1st Prize Rs.50000/- 137339
2nd Prize Rs.7000/- 17447
3rd Prize Rs.3500/-
04409 16470 31452 52241 79016
79623 82452 84061 92135 99741
4th Prize Rs.200/-
1505 1910 3135 3789 4676 5168 7627
7990 8436 9892
5th Prize Rs.100/-
0389 1953 2496 3801 5667 6486 7113
8601 9392 9923
6th Prize Rs.50/-
0123 2035 2974 4864 6837 8191 9237
0210 2089 2994 4894 6864 8255 9304
0293 2113 3101 5076 6891 8265 9348
0315 2174 3317 5139 7042 8313 9502
0420 2180 3600 5340 7051 8375 9570
0506 2223 3755 5683 7169 8489 9571
0516 2371 3827 5704 7197 8674 9727
0630 2463 4206 5885 7276 8749 9824
0674 2500 4230 5985 7504 8797 9880
0975 2610 4234 6042 7566 8860 9994
1029 2631 4369 6243 7606 9008
1058 2689 4383 6657 7651 9054
1151 2838 4454 6699 7774 9083
1155 2892 4546 6754 8073 9166
1861 2953 4727 6785 8179 9199

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:13/11/22

DAY - KUMARAN SERIES Dr No:160
1st Prize Rs.50000/- 582129
2nd Prize Rs.7000/- 63948
3rd Prize Rs.3500/-
07149 26938 40490 42006 51996
54408 59050 61221 73821 93655
4th Prize Rs.200/-
3393 3982 4148 4263 4906 5412 5749
6840 9423 9674
5th Prize Rs.100/-
1826 1863 2582 3505 4882 5800 5894
6999 7004 7450
6th Prize Rs.50/-
0141 1901 3258 5243 6953 8064 9323
0157 2115 3283 5277 6977 8195 9368
0309 2359 3404 5359 7096 8219 9442
0798 2426 3500 5386 7126 8523 9472
0849 2460 3637 5431 7260 8613 9492
1023 2480 3671 5449 7368 8713 9576
1072 2589 3734 5462 7457 8748 9779
1096 2622 3780 5477 7483 8798 9791
1119 2653 4127 5503 7642 8883 9805
1245 2766 4219 5549 7715 8929 9873
1443 2770 4687 5847 7771 8932
1613 2782 4718 6196 7802 8980
1667 2931 4822 6592 7865 9124
1699 2986 4991 6713 7922 9206
1730 3142 5016 6750 8008 9247

DAY - VISHNU SERIES Dr No:160
1st Prize Rs.50000/- 245422
2nd Prize Rs.7000/- 52616
3rd Prize Rs.3500/-
08593 12675 20786 23874 29065
44194 47514 91943 94733 97596
4th Prize Rs.200/-
1246 1540 2237 2338 2561 3532 3546
4325 7412 9147
5th Prize Rs.100/-
0078 0574 0707 1960 3826 7310 7698
8311 8596 9574
6th Prize Rs.50/-
0206 1590 3142 4373 5471 7251 8845
0269 1706 3320 4420 5476 7314 8887
0408 1887 3398 4428 5634 7393 9066
0437 1966 3563 4439 5883 7570 9383
0643 2003 3652 4627 5964 7647 9620
0820 2051 3717 5073 6014 7853 9657
0898 2193 3862 5117 6077 7945 9771
0931 2331 3983 5175 6318 8005 9910
1037 2427 4084 5180 6353 8074 9978
1063 2478 4102 5218 6724 8246 9983
1103 2720 4150 5313 6778 8358
1169 2732 4162 5334 6834 8435
1302 2873 4246 5338 6871 8478
1536 2938 4274 5423 6955 8501
1538 2986 4275 5442 7020 8700

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:13/11/22

SWARNALAXMI SERIES Dr No:160
1st Prize Rs.50000/- 192716
2nd Prize Rs.7000/- 68927
3rd Prize Rs.3500/-
13630 24531 35324 46149 57437
68180 79647 81721 81910 92825
4th Prize Rs.200/-
0506 1530 2846 3627 4353 5019 6091
7936 8571 8871
5th Prize Rs.100/-
0040 0062 0575 0628 1503 5347 6034
6218 8579 9357
6th Prize Rs.50/-
0075 1048 2539 3985 5404 7099 8621
0078 1260 2595 4063 5587 7119 8700
0164 1375 2683 4179 5709 7191 8805
0369 1546 2725 4319 5918 7285 8910
0460 1548 2906 4439 6054 7358 9038
0487 1603 2972 4561 6181 7483 9186
0557 1736 3053 4833 6330 7702 9568
0672 1760 3068 5004 6383 7810 9587
0680 1844 3173 5063 6443 7835 9721
0683 1865 3181 5176 6490 7871 9886
0711 1880 3287 5217 6496 8066
0746 1945 3547 5262 6731 8187
0761 2125 3768 5367 6778 8415
0924 2158 3846 5377 6828 8485
1035 2332 3916 5402 6996 8551

DAY - LION SERIES Dr No:19
1st Prize Rs.50000/- 612913
2nd Prize Rs.7000/- 45823
3rd Prize Rs.3500/-
12274 23506 34876 45322 45744
56285 67605 78519 89265 91386
4th Prize Rs.200/-
0036 0626 2341 3319 3956 4620 5827
6356 9278 9992
5th Prize Rs.100/-
0094 0156 0967 1650 2605 3264 4767
5684 8163 8454
6th Prize Rs.50/-
0030 1574 3355 5703 6459 7578 8928
0039 1597 3569 5772 6617 7593 9239
0128 1695 3574 5788 6640 7776 9337
0207 1787 3730 5819 6675 8082 9380
0395 1908 4054 5945 6720 8176 9386
0612 1938 4098 5971 6729 8227 9395
0646 2009 4226 6020 6751 8243 9669
0684 2064 4247 6036 6814 8386 9757
0753 2070 4521 6059 6908 8415 9922
0825 2305 4719 6105 7052 8441 9937
0857 2328 4763 6148 7166 8446
0966 2810 4851 6155 7274 8450
1194 2974 5051 6190 7323 8726
1224 3205 5179 6231 7392 8767
1236 3285 5567 6336 7439 8801

# 16న 'శ్రీబాగ్' దీక్ష

≫వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1937 నవంబర్ 16న శ్రీభాగ్ ఒడంబడిక జరిగిందన్నారు. ఈ ఒప్పందం జరిగి ఇప్పటికీ 85 సంవత్సరాలు కావస్తున్నా అమలుచేయకుండా పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ముఖ్యంగా జలవనరుల విభజన, ప్రాజెక్టులు, విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి వంటి అనేక రంగాల్లో రాయలసీమ ప్రాంతం తీవ్రంగా నష్టపోయిందని పేర్కొన్నారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన అనంతరం, కర్నూలు రాజధానిగా ఉన్న రాయలసీమ ఆ రాజధానిని కూడా కోల్పోయి, హైదరాబాద్ రాజధానిగా ఏర్పడిందనాన్రు. అప్పటి నుంచి ఇప్పటి దాకా రాయలసీమ ప్రాంత నేతలు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పటికీ ఈ ప్రాంతాన్ని ప్రణాళిక బద్దంగా, దూరాలోచనతో అభివృద్ధి చేసి ఆదుకున్న దాఖలాలు లేవని అభిప్రాయ పడ్డారు. ఇప్పుడు హైదరాబాద్ రాజధానిని కూడా కోల్పోయి మరోసారి దగాకు గురైందన్నారు. కేంద్రీకృత విధానాల వల్ల ఈ విధమైనటు వంటి నష్టాన్ని రాయలసీమ అనుభవించాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. మద్రాస్‌రాష్ట్రం నుంచి విడిపోయిన సందర్భంలో భవిష్యత్తులో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని గుర్తించిన నాటి పెద్దలె శ్రీభాగ్‌ఒడంబడిక ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని కోరారన్నారు. శ్రీబాగ్ ఒడంబడిక కమిటీలో అనంతపురం జిల్లాకు చెందిన కల్లూరు సుబ్బారావు, పప్పూరు రామాచార్యులు వంటి వారు కూడా ఉన్నారన్నారు. వారు ఆశించిన మేరకు వారి ఆశయాలకు అనుగుణంగా శ్రీభాగ్ ఒప్పందం అమలు జరగడం లేదన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లోని మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ పరిస్థితుల్లో సీమవాసులు ఏకతాటిపై రాకుంటే భవిష్యత్తు తరాలు తీవ్రంగా నష్టపోతాయని, విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి కోసం వలసలు వెళ్లాల్సిన దౌర్భాగ్యం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు రాబోయే ప్రమాదాన్ని గుర్తించి ఈ ఉద్యమాన్ని ఇంటింటా ప్రజా ఉద్యోంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ నెల 16వ తేది చేపడుతున్న సత్యాగ్రహ దీక్ష కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రజలందరూ విచ్చేసి జయప్రదంచేయాలని వారు పిలుపు నిచ్చారు. అభివృద్ధి వికేం ద్రీకరణ సాధన జేఏసి కో కన్వీనర్ సి.హనుమన్న, కోర్ కమిటీ సభ్యులు లలితకళ పరిషత్ చైర్మన్ గాజుల వెంకట సుబ్బయ్య తదితరులు మాట్లాడారు. విలేకర్ల సమా వేశంలో జేఏసి కోర్ కమిటీసభ్యులు సీనియర్ జర్నలిస్టు కేపీ కుమార్, యువ సాహితీవేత్త అప్పిరెడ్డి హరినాథరెడ్డి, ఎంపిడిఓ నాగరాజు, రైతు సంఘం నాయకులు శ్రీనివాసులురెడ్డి, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు రామాంజినేయులు, కుళ్లాయిస్వామి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## వార్తాఫలం

**మేషం:** ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది. దేవాలయాలు సందర్శిస్తారు.
**వృషభం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ప్రయాణ సూచన.
**మిథునం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.
**కర్కాటకం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. గృహ యోగం.
**సింహం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.
**కన్య:** స్త్రీలకు శుభ యోగం. బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.
**తుల:** శుభ కార్య చర్చలు వాయిదా. వివాదాలు సమసిపోతాయి. ఖర్చులు అధికం.
**వృశ్చికం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు. నూతన వస్తువులు కొనుగోలు.
**ధనుస్సు:** వ్యాపారులకు సామాన్యం. ప్రత్యర్థుల వ్యూహాలను ధైర్యంతో ఎదుర్కొంటారు.
**మకరం:** భూ వివాదాలు మరింత తీవ్రం. సహోద్యోగులతో సఖ్యత ఏర్పడుతుంది.
**కుంభం:** కుటుంబ బాధ్యతలు తీరుతాయి. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యం.
**మీనం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ప్రధాని మోడీ

≫ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ ఈసదస్సులో పాల్గొంటున్నారు. జి20 కూటమికి ప్రస్తుతం ఇండోనేసియా అధ్యక్షస్థానంలో ఉంది. డిసెంబరు ఒకటవ తేదీనుంచి భారత్‌కు జి20 అధ్యక్ష స్థానం వస్తుంది. ప్రపంచంలోని అభివృద్ధిచెందిన చెందు తున్న 20 దేశాల కూటమిని గ్రూప్20 దేశాలుగా పేర్కొంటున్న సంగతి తెలిసిందే. అర్జంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్; కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, ఇండోనేసియా, ఇటలీ, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, బ్రిటన్; అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ఆర్థిక పరస్పర సహకారానికి సంబంధించి జి20 కీలకంగా వ్యవహిస్తుంది. ప్రపంచ జిడిపిలో 85శాతం వాటా జి20దేశాలకూటమికే ఉంది. అలాగే ప్రపంచ వాణిజ్యంలో 75శాతం ప్రపంచ జనాభాలో మూడింట రెండొంతులు ఈకూటమి దేశాల్లోనే ఉన్నారు. ఇండోనేసియా, ఇటలీదేశాలతోపాటు భారత్ ప్రస్తుతమేకాకుండా రానున్న జి20 అధ్యక్ష స్థానాల్లోకూడా కొనసాగుతుందని అంచనా.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 64.02కోట్లు
మరణాలు-66.15 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 733
మరణాలు - 2

**తెలంగాణలో**
తాజా కేసులు- 34
మృతులు -0

## మాజీ ఎమ్మెల్యే మందాడి సత్యనారాయణరెడ్డి కన్నుమూత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు13:** తెలంగాణ సీనియర్ రాజకీయవేత్త, మాజీ ఎమ్మెల్యే మందాడి సత్యనారాయణరెడ్డి ఆదివారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం తుదిశ్వాస విడిచారు. 2004 ఎన్నికల్లో నాటి హన్మకొండ నియోజకవర్గం నుంచి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన మందాడి విజయం సాధించారు. ఆ తర్వాత వృద్ధాప్యంతో ఆయన ఎన్నికల్లో పోటీ చేయలేదు. అంతేకాకుండా 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో హన్మకొండ నియోజకవర్గం రద్దుఅయిపోయింది. బిజెపితో తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించిన మందాడి సత్యనారాయణరెడ్డి... ఆ పార్టీలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎదిగారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బిజెపిని వీడిన ఆయన టిఆర్ఎస్‌లో చేరారు. టిఆర్ఎస్ తరఫుననే ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు. సత్యనారాయణరెడ్డి మృతి పట్ల మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, నిరంజన్‌రెడ్డి, బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, టిపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య తదితరులు సంతాపం ప్రకటించారు.

# తగ్గని భక్త జనం: సామాన్య భక్తులకు తప్పని తిప్పలు



స్వామి అమ్మవార్ల దర్శనాలకు నిరీక్షిస్తున్న జనం

## 30వేల మంది దర్శనం

## రికార్డు స్థాయిలో అభిషేకాలు

**శ్రీకాళహస్తి,నవంబరు 13 ప్రభాతవార్త:** కార్తీక మాసం వచ్చేసింది. శివాలయ దర్శనం, ఇక్కడ దీపాలు వెలిగిస్తే మంచిదనే భావంతో భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. ముఖ్యంగా ఆదివారం ఆలయానికి సుమారు 30వేల మంది భక్తులు వచ్చినట్లు సాయంత్రం దేవస్థానం అధికారులు అందించిన సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. అయితే వచ్చిన భక్తులకు సుదర్శనం, సత్వర దర్శనానికి సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నారు. అలాగే భద్రత విషయంయంలో ఆచి తూచి అడుగులేస్తున్నారు. సంస్కరణలు చేపడుతున్నారు. అయినా ఇక్కడకు వచ్చిన భక్తులను దళారులుఏదో ఒక రూపంలో మభ్యపెడుతున్నారు. భక్తులను ఇబ్బంది పెడుతున్నారు. సంస్కరణలు చేపడుతున్న అధికారులు అమలులో విఫలమౌతున్నారు. దాంతో దొడ్డిదారి దర్శనాలు పెరుగుతున్నాయి. సామాన్య భక్తులకు తిప్పలు తప్పటం లేదు. అడ్డదారి దర్శనాలను అడ్డుకునే సిబ్బందిపై దళారులు తిరగబడుతున్నారు. దాంతో సిబ్బంది మనకెందుకులే అన్నట్లు వ్యవహిస్తున్నారు.

**కిట కిట లాడుతున్న ఆలయం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి లెక్కలేనంత మంది అతిధులు వస్తున్నారు. దాంతో ఈ ఆలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తుల దర్శనం పరిస్థితి ఆగమ్య గోచరంగా మారుతుంది. అతిధుల ముసుగులో కొందరు తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఆలయాధికారి ఏమో మధ్యవర్తులను కట్టడి చేయటానికి ఎంతో ప్రయత్నిస్తున్నారు కానీ పేరుకు సంస్కరణలు, రికార్డులు, నమోదులు. అయితే మధ్య వర్తుల దందా యథేచ్ఛగా సాగుతుంది. ఇక్కడి ఆలయంలో లెక్కకు మించి ఎపిఆర్ఓలు ఉండటంతో ఎవరు ఎవరిని దర్శనాలకు తీసుకెళు తున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఆదివారం సాయంత్రం అందిన సమాచారం మేరకు 30వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు వివరించారు. సాయంత్రం రాహుకాల సమయంలో రాహుకాల మండపాల వద్ద కిట కిట లాడారు. అలాగే ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తులు కిక్కిరిసి కనబడ్డారు. అయితే నిత్యం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబు ఆలయంలో పరిశీనలు జరుపుతున్నారు. రాహుకేతుదోష నివారణ మండపాల్లో నిఘా పెట్టారు. అయితే దళారుల దందా కొనసాగుతూనే ఉంది. దొడ్డిదారి పూజలు నిరాటం కంగా సాగుతున్నాయి. ఓవైపు అధికారులు నిబంధనలు ఉల్లఘించినారంటూ 'సస్పెషన్లు' చేస్తునే ఉన్నారు. అయినా ఇక్కడ కట్టడి కావటం లేదు. సామాన్య భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది.

**అభిషేకాల్లో రద్దీ రద్దీ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం ఉదయం నుంచి ఓ వైపు అభిషేకాలకు, మరో వైపు కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఉదయం నుంచే కాకుండా సాయంత్రం నిర్వహించే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలకు రద్దీ ఏర్పడుతుంది. దాంతో అభిషేకాలకు హాజరయ్యే భక్తులు అసంతృప్తితో వెనుదిరుగుతున్నారు. ఆదివారం కూడా అభిషేకాలకు సొమ్ములు చెల్లించిన వారు రన్నింగ్ క్యూతో తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. సాయంత్రం అభిషేకాలకు కూడా ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది.



అలంకార మండపంలో జరుగుతున్న లక్ష బిల్వార్చన కుంకుమార్చన

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో బిల్వార్చన, కుంకుమార్చన

**శ్రీకాళహస్తి,నవంబరు 13 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగాప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తి శ్రద్ధలతో స్వామి వారికి ఇష్టమైన బిల్వ పత్రాలతో లక్ష బిల్వార్చన, అమ్మవారికి ప్రీతిపాత్రమైన కుంకుమతో కుంకుమార్చన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం ఆలయంలోని అలంకార మండపంలో శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాలకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ వికె సాగర్‌బాబు దంపతులు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఉదయం అలంకార మండపం వేద పండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి మంత్రాలను పఠిస్తుండగా ఆలయ పూజారి డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ అచ్చితా గురుకుల్ వారి సహచరులు పూజలు నిర్వహించారు. 1వ కాలాభిషేకం అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు చక్కగా ఆలంకరించారు. వేద మంత్రాలతో కాకినాడకు చెందిన కుంకుమ దాతలు జోగి పోలయ్య కుటుంబసభ్యులు హాజరు కాగా పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది కుంకుమార్చనకు వారు 400 కిలోల మేలైన నాణ్యమైన కుంకుమను బహూకరించటం ఆనవాయితి. ఈ నెల 13 నుంచి 22 వరకు ఈ కార్యక్రమాల్ని నిర్వహించనున్నట్లు ఆలయాధికారులు వివరించారు. కార్యక్రమాల్ని డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎసి మల్లికార్జున్ ప్రసాద్ టెంపుల్ ఇన్స్ పెక్టర్ హరియాదవ్‌ల పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించారు. కొందరు భక్తుల సౌకర్యార్థం ఆన్‌లైన్‌లో కూడా పూజలు జరుపుకొని తీర్థ ప్రసాదాలు తీసుకునే అవకాశం కల్పించినట్లు ఆలయాధికారులు తెలి పారు.

కాగా ఆలయంలో నిర్వహించే పూజల్లో పాల్గొనే వారు రూ.200ల టిక్కెట్లు చెల్లించి పూజలు చేసుకోవచ్చునని వివరించారు. ప్రతి రోజూ ఈ పూజలు నిర్వహించబడుతుందన్నారు. ప్రతి రోజూ ఆర్చనల సందర్భంగా అమ్మవారికి లలిత సహస్రనామం, శివ సహస్రనామం రోజుకు పదివేల సార్లు పఠిస్తామని వేదపండితులు వివరించారు. ఇలా 11 రోజులు లక్ష సార్లు పఠించబడుతుందని వివరించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని వివరించారు. రోజులో ఐదు కాలాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతుందని తెలిపారు.

# ఆదిత్యుని దర్శించుకున్న చీఫ్ సెక్రటరీ



**అరసవిల్లి, నవంబరు 13 ప్రభాతవార్త:** ప్రత్యక్ష దైవం ఆరోగ్య ప్రదాత అయిన శ్రీసూర్యనారాయణ స్వామిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ సతీసమేతంగా దేవాలయంకు విచ్చేసి శ్రీస్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఘన స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. అంతకు ముందు వారు సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక సూర్యనమస్కార పూజలు జరిపించుకున్నారు. వారికి శ్రీస్వామి వారి జ్ఞాపికను ఆలయ ఇఓ వి.హరిసూర్యప్రకాష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, జాయింట్‌కలెక్టర్ నవీన్‌కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ అంబరీష్, ఎస్.పి. జి.ఆర్.రాధిక, డిఆర్ఓ ఎం.రాజేశ్వరి, ఇన్‌చార్జ్ ఆర్‌డిఓ సీతారాం, దేవాదాయ, ధర్మదాయ శాఖ అధికారి డివివి ప్రసాదరావు, పాల్గొన్నారు.



# వేడుకగా కార్తీకమాస 'స్నపనతిరుమంజనం'

**తిరుమల, నవంబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో...ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు వేదమంత్రాలతో, శాస్త్రోక్తంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామికి విశేష పవిత్ర జలాలతో నీరు, చందనం, కొబ్బరిజలం, పాలు, పెరుగు, తేనె, సుగంధద్రవ్యాలతో అభిషేకం చేశారు. శ్రీసూక్తం, భూసూక్తం పఠిస్తూ అర్చకులు ధూప దీపకర్పూర హారతులిచ్చారు. వైభవోత్సవ మండపాన్ని పలురకాల పండ్లు, పుష్పాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయ్యంగారు, చిన్న జీయ్యంగారు, టిటిడి చైర్మన్ సతీమణి స్వర్ణలత రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, డిప్యూటీ ఇఓ హరీంద్రనాథ్, అర్చకులు పాల్గొన్నారు. జోరు వర్షంతో పార్వేటమండపంలో వనభోజనం రద్దుచేశారు. ఆలయంలో జరగాల్సిన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.

# వెంకన్న దర్శనానికి 30గంటలు

**తిరుమల, నవంబరు 13 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం...వరుసగా రెండవశని, ఆదివారాలు కలసి రావడంతో ఏడుకొండల్లో భక్తుల రద్దీ విపరీతంగావుంది. ఆదివారం ఉదయం 6గంటలకే కొండపై వైకుంఠమ్‌క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో భక్తులు నిండి, వెలుపలకు సుమారు నాలుగుకిలోమీటర్ల శిలాతోరణం వరకు సర్వదర్శనం అదనపు క్యూలైన్లు చేరాయి. ఉదయానికి సాధారణ సర్వదర్శనానికి 40గంటలు సమయం కేటాయించారు. మధ్యాహ్నానికి సుమారు 27వేలమంది భక్తులకు మహాలఘులో స్వామివారి దర్శనం కల్పించడంతో అదనపు క్యూలైన్లలో భక్తులు ఏటిసి వరకు చేరారు. దీంతో మధ్యాహ్నానికి 30గంటలు సమయం నిరీక్షించాల్సి వస్తోంది.

# మోస్తరు వర్షాలతో జలాశయాలకు వరదనీరు!

## ప్రాజెక్టుల్లో 210 రోజులకు సరిపడే నిల్వ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల్లో తిరుమలక్షేత్రంపై ఉన్న ఐదు ప్రధానజలాశయాలకు వరదనీరుచేరుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతోబాటు ఈశాన్య రుతుపవనాలు సకాలంలో తోడవడంతో గత మూడురోజులుగా తిరుపతి జిల్లాలో జోరు వానలు కురుస్తున్నాయి. ఆదివారం ఉదయం వరకు తిరుమల కొండపై ఓమోస్తరుగా వర్షం కురిసింది. అల్పపీడనం ప్రభావంతో కొండపై ఓమోస్తరు వర్షం కురిసింది. అడవుల్లోంచి భారీగా వరదనీరు గోగర్భం డ్యామ్, పాపవినాశనమ్, ఆకాశగంగ తీర్థంతోబాటు కుమారధార, పసుపుధారప్రాజెక్టులకు చేరుతున్నాయి. తిరుమలలోని ఐదు జలాశయాలన్నీ 20అడుగుల వరకు కొంతమేరకు నీటిమట్టం పెరిగింది. ఏడుకొండల్లో ప్రధానతాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు. ప్రస్తుతం 1,500అడుగుల వరకు నీరు ఉంది. గతరెండురోజుల వర్షాలకు మరో 20అడుగుల వరకు నీరుచేరింది. గోగర్భం డ్యామ్‌లో వున్న నీటితో తిరుమల అవసరాలకు మూడునాలుగునెలలు సరిపడే నీరుచేరింది.




పాపవినాశనం 697.14అడుగులు.

ఆకాశగంగ జలాశయం 685లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం. ఇక తిరుమలలో మరో రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. ఈరెండు జలాశయాలను తిరుమలలో వర్షపునీటిని నిల్వకోసం 2005లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ,అప్పటి టిటిడి పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించారు. ఈ రెండు జలాశయాల్లో పసుపుధార2,833లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం, కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్ల నీటిసామర్థ్యం. తిరుమలలోని ఐదు జలాశయాలు కలిపి 14,304, 49లక్షలగ్యాలన్ల నీటిసామర్థ్యం ఉంటుంది. అయితే ఈ ఐదుజలాశయాల్లో నిల్వ ఉన్న నీరు 210 రోజులకు సరిపడేలా ఉందని టిటిడి వర్గాలఅంచనా. తిరుమలలో భక్తుల సంఖ్య భారీగా పెరుగుతుండటంతో నీటి వినియోగం కూడా ఎక్కువగానే ఉందని నీటివిభాగం వర్గాల సమాచారం. తెలుగుగంగనుంచి కూడా తిరుమలకు 18నుంచి 20లక్షల గ్యాలన్లనీటిని సరపరాచేసుకుంటున్న టిటిడి అవసరాల మేరకు వినియోగించుకుంటోంది. భారీ వర్షాలు వారం, పదిరోజులు కురిస్తే తప్ప జలాశయాలు నిండేఅవకాశం లేదని చెబుతున్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి అవమానం దురదృష్టకరం

## టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు

**మంగళగిరి, నవంబరు 13, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా ఉప్పలపాడులో ఎన్టీఆర్ విగ్రహంపై దుండగులు దుశ్చర్యను ఖండిస్తున్నాను. మహనీయులను గౌరవించుకునే మంచి సంస్కృతికి వైఎస్సార్సీ మొదటి నుంచి దూరంగానే ఉంటుంది. సంస్థలకు ఉన్న నాయకుల పేర్ల మార్పు, విగ్రహాల తొలగింపు అనేది ప్రభుత్వమే చేస్తుండడంతో ఆ పార్టీ క్యాడర్ కూడా అదే దారిలో వెళ్తుంది. వక్రబుద్ధితో వ్యవహరించే ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలి. అదే సమయంలో ఇలాంటి తప్పుడు పనులు చేస్తున్న వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వ ఉదాసీనత వల్లే ఎన్టీఆర్‌కు తరచూ అవమానం: అచ్చెన్నాయుడు**

పెదకాకాని మండలం ఉప్పలపాడులో ఎన్టీఆర్ విగ్రహానికి చెప్పులు కట్టిన నీచులపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నా వైఎస్సార్సీ అధికారంలోనికి వచ్చాక ఎన్టీఆర్ ఎన్నో అవమానాలు జరిగాయి. ఎన్టీఆర్ విగ్రహాలకు గతంలో వైఎస్సార్సీ నేతలు అగ్గి రాజేయడంతో పాటు పట్టపగలే దాడి చేశారు. వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు, ఆనాడే కఠినంగా శిక్షించి ఉంటే నేడు ఈ అవమానం తలెత్తేది కాదు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరుతొలగించి పెద్ద అవమానమే చేస్తే...దాన్ని అసరాగా చేసుకొని కొందరు దుండగులు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. ఇలాంటి ఘటనలు మరోమారు పునరావృతమైతే మా స్పందన మరోలా ఉంటుంది. ప్రభుత్వానికి ఎన్టీఆర్ పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే చర్యలు తీసుకోవాలని అచ్చంనాయుడు డిమాండ్ చేశారు.

# ప్రధానిని ప్రశ్నించలేని స్థితిలో సిఎం ఎం జగన్ ఉన్నారు: బివి రాఘవులు


**విజయవాడ,నవంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** విభజన చట్టాన్ని అనుసరించి వర్తించాల్సిన హక్కులను ఎందుకు కాలరాస్తున్నారని ప్రశ్నించలేని దుస్థితిలో సీఎం జగన్ ఉన్నారని స్పష్టమైందని సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యుడు, ఆ పార్టీ పూర్వపు కార్యదర్శి బివి రాఘవులు వ్యాఖ్యానించారు. ప్రధాని విశాఖ పర్యటనలో జరిగిన సభలో సీఎం జగన్ వ్యవహరించిన తీరు చూస్తే ఆయన ప్రధాని నరేంద్రమోడీ ప్రాపకం కోసం ప్రయత్నించారు తప్ప రాష్ట్ర సమస్యలపై సాదాసీదా నాన్చుడు వైఖరితో మాట్లాడారన్నారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సిఎం జగన్ రాష్ట్ర ప్రజలకు ప్రతినిధిగా వ్యవహరించినట్లుగా ఎక్కడా కన్పించలేదని బివి రాఘవులు వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వంతో సిఎం జగన్ సన్నిహిత సంబంధం ఉందనడాన్ని బట్టి చూస్తుంటే వ్యక్తిగతంగా ఆయనకు మోడీతో అనుబంధం ఉందని అర్థమైందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం సిఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీతో ప్రత్యేక సమావేశాన్ని ఎందుకు అడగలేదన్నారు.

సీఎం జగన్ తెలుగులో మాట్లాడితే ప్రధాని నరేంద్రమోడీకి ఏమీ అర్థమవుతుందని ప్రశ్నించారు. జగన్ రాష్ట్ర సమస్యలను ఆంగ్లంలో చెప్పి ఉంటే బాగుండేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీతో పవన్ కల్యాణ్ అర్థగంట మాట్లాడితే అది ఆయన స్వప్రయోజనాల కోసమే అయి ఉంటుందన్నారు. సిఎం జగన్ కుడా పవన్ మాదిరిగానే సొంత ప్రయోజనాల కోసం ఆలోచన చేసారన్నారు. గవర్నర్లును ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, భారతీయ జనతా పార్టీ, ఆర్ఎస్ఎస్ ఏజెంట్లుగా వినియోగించు కుంటున్నారని అభియోగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అరాచక విధానాలపై వామపక్షాలతోకలసి సంఘటిత ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు.

# చంద్రబాబుకు మేలు చేయడమే పవన్ లక్ష్యం

## పవన్‌ను ఇన్వర్టర్‌లా వాడుకుంటున్న చంద్రబాబు

## మీడియాతో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, నవంబరు 13 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి అధినేత చంద్రబాబుకు మేలు చేయడమే పవన్ కళ్యాణ్ అంతిమ లక్ష్యమని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. పేదవాడి సొంతింటి కల సాకారం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌పై విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. సాధారణంగా మన ఇంట్లో కరెంట్ పోతే ఇన్వర్టర్ అందుబాటులో ఉంచుకుంటామని, అదేతరహాలో పవన్‌కళ్యాణ్‌ను ఓ ఇన్వర్టర్‌లా చంద్రబాబు వాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆదివారం నగరంలోని 9, 10 డివిజన్లలో కార్పోరేటర్లు వై.లక్ష్మిదేవి, ఎం.దేవిలతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంతమాట్లాడుతూ.. చంద్రబాబు కోసం పవన్ కళ్యాణ్ పనిచేస్తుంటే, పేదవాడి సంక్షేమం కోసం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ఏగడపను తాకినా ఈ మూడేళ్ల పాలనలో ఎంతో సంతోషంగా ఉన్నామని ప్రజలుచెబుతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పనితీరును ఇతర రాష్ట్రాలు కూడా అధ్యయనం చ ఏస్తున్నాయన్నారు. పేదవాళ్లకు సొంతిళ్లు లేదన్న మాటే రాకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. అన్ని సదుపాయాలతో జగనన్న కాలనీలు రూపు దిద్దుకుంటున్నాయని అన్నారు. గతంలో ప్రభుత్వాలు ఇళ్ల నిర్మాణాలకు సబ్సిడిలు మాత్రమే ఇచ్చేవని, కానీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం స్థలాలు ఇచ్చి ఉచితంగా ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకున్నారని తెలిపారు. ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉంటే ప్రతిపక్షాలు మాత్రమే ఏడుస్తున్నాయని విమర్శించారు. సంక్షేమం, అభివృద్ధి ఇలాగే కొనసాగితే తమకు రాజకీయ భవిష్యత్ ఉండదని భావించి అడుగడుగునా సైంధవుల్లా అడ్డుపడుతున్నారని మండి పడ్డారు. 2014 నుంచి 2019 వరకు టిడిపి, బిజెపి కలిసే ప్రభుత్వంలో ఉన్నాయని, వారికి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మద్దతుగా ఉన్నారని గుర్తు చేశారు. ఆ ఐదేళ్ల పేదవాడికి స్థలాలు ఇవ్వాలని కానీ, ఇళ్లు కట్టించాలని కానీ చంద్రబాబు ఆలోచించకపోతే పవన్‌కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. అప్పుడు పవన్‌కళ్యాణ్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. కేవలం టిడిపి అధికారం కోల్పోయినందున బాధ, వైసీపీ అధికారంలో ఉందన్న అక్కసుతోనే ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని పవన్‌కళ్యాణ్ చూస్తున్నారన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా వాళ్లకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

# మెరైన్ పోలీసులకు చిక్కిన శ్రీలంక జాలర్లు

**కాకినాడ సిటీ, నవంబరు 13, ప్రభాతవార్త బ్యూరో:** సముద్రంలో దారి తప్పి భారత సముద్ర సరిహద్దులో వేట కొనసాగిస్తున్న శ్రీలంకకు చెందిన 11 మంది జాలర్లు మెరైన్ పోలీసులకు పట్టుబడ్డారు. భారత మెరైన్ పోలీసులు శ్రీలంక దేశానికి చెందిన బోట్లను శ్రీకాకుళం జిల్లా కళింగపట్నం నుండి 175 నాటికల్ మైళ్ల దూరంలో భారత ఈఈజెడ్‌లో సరైన లైసెన్స్‌లు, పత్రాలు లేకుండా చేపల వేటలో నిమగ్నమై ఉన్నందున వారిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ఈనెల 10వ తేదీన బంగాళాఖాతంలో ఇండియన్ కోస్ట్ గార్డ్ సిబ్బంది భారత జలాల్లో ఫిషింగ్ చేస్తున్న రెండు బోట్లతో పాటుగా 11 మంది శ్రీలంక మత్స్యకారులను గుర్తించి అదుపులోకి తీసుకుని వారి 300 కిలోల చేపలను కూడా స్వాధీనం చేసుకున్నారు. మత్స్యకారులను, రెండు బోట్లను తదుపరి చర్యల నిమిత్తం తమకు అప్పగించినట్లు కాకినాడ మెరైన్ పోలీసులు తెలిపారు. మారిటైమ్ జోన్స్ ఇండియా యాక్ట్ 1981 ప్రకారం, భారతీయ ఈఈజెడ్‌లో విదేశీ నౌకలు చేపలు పట్టడం, వేటాడటం నేరం, దీని ద్వారా శ్రీలంక ఫిషింగ్ ఓడ చట్టాన్ని, ఐక్యరాజ్య సమితి సముద్ర చట్టాన్ని ఉల్లంఘించిన నేరంగా భావిస్తారు. కాకినాడలో మెరైన్ పోలీసులు, మత్స్యశాఖ, కస్టమ్స్, ఇంటిలిజెన్స్ బ్యూరో సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నాయి. శ్రీలంకకు చెందిన జాలర్లను విచారణ చేస్తున్నట్లుగా అధికారులు



తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో వారి నుంచి స్వాధీనం చేసుకున్న చేపలను వేలం వేసినట్లుగా సమాచారం. అయితే చేపలు పట్టుకునేందుకు వేటకు వచ్చి దారి తప్పి భారత సముద్ర సరిహద్దులోకి వచ్చినట్లు శ్రీలంక మత్స్యకారులు చెబుతున్నట్లుగా తెలుస్తోంది. భారత జలాల్లోకి ప్రవేశించిన నేపథ్యంలో సంబంధిత సెక్షన్ల కింద చర్యలు తీసుకోనున్నారు. ఇప్పటికే వారి గురించి తమళినాడు చెన్నైలోని శ్రీలంక ఎంబసికి అధికారులు సమాచారం ఇచ్చి, న్యాయస్థానం ముందు హాజరు పర్చనున్నారు. రెండు బోట్లను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.


# మద్యం మత్తులో భార్యను హత్య చేసిన కసాయి

## ఆపై ఉరి వేసుకుని ఆత్మహత్య

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 13, ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం నౌపడ పంచాయతీ పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో మద్యం మత్తులో భార్య గొంతు కోసి హత్య చేసిన ఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. భార్య మృతి చెందాక తాను కూడా పక్కన ఉన్న పూరిపాకలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించి గ్రామస్తులు, పోలీసులు అందించిన వివరాలు ప్రకారం జగన్నాధపురం గ్రామానికి చెందిన దాసరి సింహాద్రి (60), దాసరి ఉమ (48)లకు 26 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఈ కుటుంబానికి భర్త మద్యానికి బానిస కావడంతో భార్యభర్తలు తరచూ గొడవ పడుతుండేవారని తెలిపారు. ఇదే క్రమంలో శనివారం రాత్రి కూడా భర్త పూటుగా తాగి రావడంతో ఇద్దరు మధ్య గొడవ జరిగింది. కొంత సమయం అయ్యాక భార్య నిద్రిస్తుండగా మద్యం మత్తులో చాకుతో ఆమె గొంతు కోసి హత్య చేసి, తాను కూడా పక్కనే ఉన్న పూరిపాకలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు.

తెల్లవారు జామున చుట్టుప్రక్కల వాళ్లు విగత జీవులుగా పడి ఉన్న వీరిని చూసి నౌపడ పోలీసులకు సమాచారం అందించారు. నౌపడ ఎస్సై షేక్ మహమ్మద్ ఆలీ, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్‌టీం వచ్చి హత్యపై వివరాలు సేకరించారు. అనంతరం టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి, తహశీల్దార్ చలమయ్య ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

# తిరుపతిలో జాతీయస్థాయి నృత్యపోటీలు



**తిరుపతి,నవంబర 13ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమరంగస్థలి కళాసంస్థ (తిరుపతి) ఆధ్వర్యంలో డిసెంబర్ 18నుంచి20వ తేదీ వరకు మూడురోజులు జాతీయస్థాయి నృత్యపోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి తెలిపారు. 32వ వార్షిక శ్రీకృష్ణదేవరాయలు ఉత్సవ నిర్వహణలో భాగంగా తిరుపతి మహతి కళాక్షేత్రంలో జాతీయ స్థాయిలో నృత్య పోటీలు ఏర్పాటుచేయడం జరుగుతోందన్నారు. శాస్త్రీయం, జానపదం రెండు విభాగాలలో 10 సంవత్సరాలు పైబడిన వాళ్ళు సీనియర్లుగా, 10ఏళ్లలోపు వాళ్ళు జూనియర్లుగా పోటీలు ఉంటాయన్నారు. గ్రూప్ నృత్యాలలో ఐదుమంది పాల్గొనాల్సి ఉంటుంది. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రధమబహుమతి 10వేల రూపాయలు, ఐదుమందికి జ్ఞాపికలు, ద్వితీయ బహుమతి 6వేల రూపాయలు, తృతీయ బహుమతి 3వేల రూపాయలు, సోలో నృత్యంలో రెండు విభాగాల్లో ప్రధమ బహుమతి 4వేల రూపాయలు ,జ్ఞాపిక, ద్వితీయ బహుమతి 3వేల రూపాయలు, తృతీయ బహుమతి వెయ్యిరూపాయలు, ప్రదర్శనా బహుమతులుగా జ్ఞాపికలు ,ప్రశంసాపత్రాలు అందజేయబడుతుందన్నారు. బయటిప్రాంతాల నుంచి వచ్చే కళాకారులకు ఉచిత భోజనం సౌకర్యం కల్పించబడుతుందని గోపీనాధరెడ్డి తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన వాళ్ళు నవంబర్ 28వతేదీ లోపు పేర్లను నమోదు చేసుకోవాలని, పూర్తి వివరాలకు 9347046608 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

వార్త

నిశ్చలమైన,ప్రశాంతమైన మనస్సే మనిషికి గొప్ప భాగ్యం.

-సెయింట్ ఆగస్టీన్

# మాంద్యం ఛాయల్లో ఐరోపా

ప్రపంచాన్ని కుదిపేసిన ఆర్థిక మాంద్యం ఛాయలు ఇప్పటికీ కొన్ని దేశాలను వీడటంలేదు. అమెరికానుంచి దారితీసిన ఈ మాంద్యం ఆనాడు ప్రపంచదేశాలను తీవ్రస్థాయిలోప్రభావితం చేసిన సంగతి తెలిసిందే. 1950 తర్వాత నుంచి ఏడు దశాబ్దాలుగా ప్రపంచదేశాలు నాలుగుసార్లు ఆర్థిక మాంద్యం పరిస్థితులు చవిచూసాయి. 1975నుంచి ప్రారంభం అయిన తర్వాత 1982 ఆతర్వాత 1991, ఆ తర్వాత 2009లోను ఈ మాంద్యం నెలకొన్న దేశాలను ఆర్థికపరంగా అతలాకుతలంచేసాయి. ఇపుడు ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్ర యూరోపియన్‌కూటమి దేశాల్లో ఆర్థిక మాంద్యం పరిస్థితులను తెచ్చిపెడుతోంది. 2007లోప్రారంభం అయి 2009 మధ్యస్తం వరకూ కొనసాగిన మాంద్యం పరిస్థితుల ఛాయలు ఇప్పటికీకొన్ని దేశాలను వీడలేదు.అత్యంత సుదీర్ఘకాలం ఈ మాంద్యం కొనసాగింది. ఇపుడు ఉక్రెయిన్‌పై యుద్ధం కారణంగా అతిపెద్ద ఖండం అయిన ఐరోపాలో అవేపరిస్థితులు కనిపిస్తున్నాయి. మొత్తం 44దేశాల కూటమిలో ఉక్రెయిన్ పుణ్యమా అని ఇంధన సరఫరాలు నిలిచిపోయాయి. కట్టుదిట్టమైన ప్రణాళికలు అమలుచేయలేకపోతే యూరో జోన్‌లో ఆర్థిక మాంద్యం తప్పదని యూరోపియన్ కమిషనర్ పాలో జెంటిలోని స్వయంగాచేసిన హెచ్చరికలు ఇందుకు అద్దంపడుతున్నాయి. ప్రత్యేకించి రష్యా యుద్ధం కారణంగా ఉక్రెయిన్‌లో నెలకొన్న పరిస్థితులు రష్యాదిగుమతులపై ఆంక్షలు ప్రకటించడంతో ఇంధన సరఫరా కొరత ఏర్పడింది. ఐరోపాఖండంలో ప్రతి దేశంలోనూ ఇంధన ధరలపరంగా చుక్కలనంటాయి. ఆర్థిక వ్యవస్థల్లో అనిశ్చితి చోటుచేసుకోవడం, ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నితాకేస్థాయికి పెరిగే ప్రమాదం ఉందని జెంటిలోని చేసిన హెచ్చరికలు ఇపుడు ఐరోపా ఖండంలోని ప్రజలను తీవ్రఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ ఆర్థికసంవత్సరం మొదటి త్రైమాసికంలోనే ఆర్థిక లావాదేవీలు మొత్తం అడుగంటిపోయాయి. ఆర్థిక వృద్ధి ప్రతికూలస్థితిలో పరుగులుపెడుతున్నట్లు అగ్రరాజ్యాల ఆర్థికవేత్తలు అంచనావేసారు. ఉక్రెయిన్‌యుద్ధం కారణంగా ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితిపరిస్థితులు ఇపుడు యూరోపియన్ కూటమి మొత్తం దేశాలను ఆవహించింది. దేశానికి తలమానికం అయిన స్థూల దేశీయోత్పత్తి మొదటి త్రైమాసికంలో 0.3శాతంకుచేరుకుంది. ఐరోపాకూటమిలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా భాసిల్లుతున్న జర్మనీలో కూడా ఆర్థిక వ్యవస్థ పతనం అంచుకుచేరింది. వచ్చే ఏడాదినాటికి 0.6శాతంమేర క్షీణిస్తుందని ఆర్థికవేత్తల అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొత్తం యూరోజోన్‌లో జిడిపివృద్ధి 3.2 శాతంగా మాత్రమే ఉందని తేలింది. అయితే ఇంధన ధరలపెరుగుదల, ద్రవ్యోల్బణం శరవేగంగా పెరుగుతుండటం వంటివి ఆర్థిక మాంద్యంవైపు వెళుతున్నామనడానికి సంకేతాలుగా ఉన్నాయి.రష్యా తన యుద్ధ కాండను ముగించేపరిస్థితులు సమీప భవిష్యత్తులో కనిపించనందున ఈ ధరలపెరుగుదలతో ఆర్థికవృద్ధి మరింత అడుగంటుతుందని యూరోకూటమి దేశాలు కలవరపడుతున్నాయి. 2002 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 8.5శాతంగా ఉంటే 2023 ఆర్థికసంవత్సరంలో 6.1 శాతంగా ఉంది. అంతకుముందు వేసిన అంచనాలకంటే రెండు పాయింట్లు ఎక్కువ నమోదయింది. మరింత గరిష్టస్థాయికి చేరుకునే ప్రమాదం ఉందని ఈ ఏడాది చివరి నాటికి ద్రవ్యోల్బణం పతాకస్థాయికి వెళుతుందని సాక్షాత్తూ యూరోపియన్ కమిషనరే ప్రకటించారు. తన గ్యాస్ గోదాములను నింపుకుని ఇంధన నిల్వలు పెంచుకోని పక్షంలో వచ్చే ఏడాదికూడా యూరోపియన్ కూటమిలో ద్రవ్యోల్బణం ఎంతమాత్రం తగ్గేపరిస్థితి ఉండదని ఆయన హెచ్చరించారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు ప్రమాణిక ద్రవ్యోల్బణం 2024నాటికి రెండుశాతంగా ఉంటుందని అంచనావేస్తే ఆర్థిక నిపుణులు మాత్రం 2.6శాతంగా ఉంటుందని చెపుతున్నారు. ద్రవ్యోల్బణం కట్టడికి యూరోపియన్ సెంట్రల్‌బ్యాంకు వడ్డీరేట్లనుపెంచినప్పటికీ ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధప్రభావం ఇప్పటికీ కనిపిస్తోంది. అందువల్లనే సెంట్రల్ బ్యాంకు అధ్యక్షురాలు క్రిస్టినా లాగార్డే మాట్లాడుతూ యూరోజోన్‌లో ఆర్థిక మాంద్యం నెలకొనే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని,ముందు ద్రవ్యోల్బణం కట్టడిచేయకుంటే మరింతగా ఈపరిస్థితులు ఎదుర్కోనాల్సి ఉంటుందనిహెచ్చరించారు. అంతకుమించి నిరుద్యోగం కూడా తగ్గాల్సి ఉంది. ఇక యూరోపియన్ దేశాల మొత్తం బడ్జెట్‌లోటు మరోసారి పెరిగే ప్రమాదం కూడా ఉంది. 2022లో 3.4శాతం ఉన్న ఈ లోటు 2023లో 3.6శాతానికి చేరుతుందని అంచనా. అందువల్లనే ఇపుడు ఆర్థిక క్రమశిక్షణపై యూరోపియన్ యూనియన్ సంస్కరణలు తీసుకురావాలని యోచిస్తోంది. ఉక్రెయిన్‌పైయుద్ధం విరమించాలని అమెరికాతోపాటు యూరోపియన్ యూనియన్, నాటో దేశాలు రష్యాపై విధించిన ఆంక్షల ఫలితంగా అక్కడి నుంచి వచ్చే గ్యాస్, ఇతర చమురు సరఫరా నిలిచిపోయింది. గ్యాస్‌గ్రిడ్ బేస్‌లైన్ నుంచి మొత్తం సరఫరాను నిలిపివేయడంతో ఇయు కూటమి దేశాల్లో నెలకొన్న ఇంధన సంక్షోభం రానురాను మరింత ముదురుతోంది. మాంద్యం పరిస్థితులు అధిగమించాలంటే ప్రత్యేకించి ఉపాధి పెరగాలి,నిరుద్యోగం తగ్గాలి. ప్రభుత్వ వ్యయాలు పెరగాలి. పన్నుల రాబడిని క్రమబద్ధీకరించుకోవాలి.పెట్టుబడులు, ఉత్పత్తి సేవల రంగాలను మరింత ప్రోత్సహించని పక్షంలో రానురాను ఆనాటి ఆర్థిక మాంద్యం చీకటిరోజులు మళ్లీ యూరోపియన్ దేశాలను చుట్టుముడతాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కానీ, మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.



విల్‌రోగర్స్

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించనివాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింటో

# వనరులు,అవకాశాలు అందరికి అందాలి!

**దశాబ్దాలుగా రిజర్వేషన్లు అమలవుతున్నప్పటికీ బడుగువర్గాల్లో అభివృద్ధి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో అసలు రిజర్వేషన్ల విధానంపైనే సమీక్ష జరగాలని బడుగువర్గాలు కోరుతున్నాయి. భారత దేశం అంటే కులాలతో కూడిన సమాజం. కులాలు అభివృద్ధి చెందితే దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. అందువల్ల ప్రభుత్వం జనాభా లెక్కలను కులాలవారీగా సేకరించి, ఏ కులం జనాభాఎంత మంది ఉన్నారో లెక్క తేల్చాలి. ఆయా కులాల జనాభాను బట్టి సమాజంలో ఉన్న రాజకీయ పదవులు, వనరులు, అవకాశాలు వారికి సమానంగా పంపిణీ చేయాలి. నిజంగా కేంద్రప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఒబిసి సంఘాలు కోరుతున్నట్లుగా రానున్న రోజులలో జనాభా లెక్కల సేకరణను కులాల వారీగా సేకరించి, దేశంలో వనరులు, అవకాశాలు అన్ని కులాలకు సమానంగా అందేలా చూడాలి.**



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

నిత్యం ఒబిసిల సంక్షేమం గురించి మాట్లాడే ప్రధాన రాజకీయ పార్టీలు సుప్రీంకోర్టు ధర్మాసనం పది శాతం ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్స్‌పై చెప్పిన తీర్పును అధికార, ప్రతిపక్షాలు స్వాగతించడం చూస్తుంటే నోటితో రమ్మని నొసటితో ఎక్కిరించినట్లుగా ఉంది. గత అనుభవాలను పరిగణనలోకి తీసుకొంటే కేంద్రంలో దీర్ఘకాలం పాలన చేసిన కాంగ్రెస్ పార్టీకి, తర్వాత నిత్యం హిందుత్వం గురించి మాట్లాడే బిజెపిలకు బిసిల సంక్షేమం విషయంలో ఏనాడు చిత్తశుద్ధిలేదు. ఈ తీర్పు నేపథ్యంలో రిజర్వేషన్లు రద్దు చేసి, దేశంలోని అన్ని కులాల ప్రజలకు వారి వారి సంఖ్యను వనరులు, అవకాశాలు సమానంగా పంచాలని కోరుకుంటున్నారు. స్వాతంత్య్రానికి ముందు బ్రిటిష ఇండియా హయాంలో 1931లో జరిగిన మొదటి రౌండ్ టేబుల్ సమావేశంలో స్వాతంత్య్రం అనంతరం జరిగిన రెండో రౌండ్ టేబుల్ సమావేశాలలో ఎస్సీ,ఎస్టీలతో పాటు బిసీలకు కూడా రిజర్వేషన్ కల్పించాలని కోరగా నాటి కాంగ్రెస్‌నేతలు తిరస్కరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏనాడూ బిసిల సంక్షేమం గురించి మాట్లాడలేదు. అంతేకాకుండా జనతా పార్టీ ప్రధాన మంత్రి మురార్జీదేశాయ్ నియమించిన బి.పి. మండల్ కమిషన్ ఒబిసిలకు కనీసం 27 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సూచిస్తూ సమర్పించిన నివేదికను మురార్జీ తర్వాత ప్రధానమంత్రులుగా చేసిన శ్రీమతి ఇందిరాగాంధీ కానీ, రాజీవ్ గాంధీకాని పట్టించుకోలేదు.ఇక భారతీయ జనతాపార్టీ విషయానికి వస్తే నేషనల్ ఫ్రంట్ ప్రధాన మంత్రిగా ఉన్న వి.పి. సింగ్ మండల్ కమిషన్ సూచనలను అమలు చేయాలని నిర్ణయించినప్పుడు బిజెపి స్వయంగా మండల వ్యతిరేక ఉద్యమం నిర్వహించింది. అగ్రకులాలు నిర్వహించిన ఆ వ్యతిరేకత ఉద్యమాన్ని పట్టించుకోకుండా బిసిల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మండల్ కమిషన్ నివేదికను వి.పి.సింగ్ అమలు చేయగా బిజెపి నేషనల్ ఫ్రంట్‌కు మద్దతు ఉపసంహరించి వి.పి.సింగ్ ప్రభుత్వం కూలిపోవడానికి కారణమైంది. నిత్యం హిందుత్వం గురించి జపం చేసే బిజెపి ఒబిసిలలో 99శాతం ప్రజలు హిందువులు అయినప్పటికీ అగ్రకుల అహకారంతో మండల కమిషన్ నివేదికను వ్యతిరేకించడం ద్వారా తన మనువాద ధోరణులను బహిర్గతం చేసుకొంది. అసలు రిజర్వేషన్లు రద్దు చేయాలనే లక్ష్యంతో ఉన్న బిజెపి నేతలు సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించడంలో ఆశ్చర్యం లేదు.ఈ సందర్భంగా ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌పై చెప్పిన తీర్పును కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత ఎంపి మాత్రమే వ్యక్తిగతంగానైనా నిరసన తెలుపడం అభినందనీయం. అనేక సందర్భాలలో సుప్రీం కోర్టు విధించిన 50శాతం బోర్డర్ లైన్‌ను దాటకూడదంటూ తీర్పు చెప్పిన సుప్రీం న్యాయమూర్తులు తమ లక్ష్మణరేఖను తామే అతిక్రమించినట్లయింది. అంతేకాకుండా ఆనాడు రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదనే అంశాన్ని తొమ్మిది మంది న్యాయమూర్తులు తీర్పు చెప్పారు. కాని నేడు ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన



బెంచ్ తొమ్మిది మంది న్యాయమూర్తుల తీర్పును పట్టించుకోలేదు. మండల్‌కమిషన్ ఒబిసిల రిజర్వేషన్‌కు సంబంధించి ఇచ్చిన నివేదికలో 'సమాజంలో ఒబిసి జనాభా 52 శాతం ఉందని, కానీ సుప్రీంకోర్టు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని తీర్పు చెప్పినందున ఆ తీర్పును గౌరవిస్తూ కేవలం 27శాతం రిజర్వేషన్ మాత్రమే సూచిస్తున్నట్లు పేర్కొంది. ఇదే సందర్భంగా ఇడబ్ల్యూఎస్ తీర్పు విషయంలో కులతత్వం గురించిన ఆరోపణలు కూడా వచ్చాయి. సహజంగా ప్రసవవేదన ఎంత బాధగా ఉంటుందో గర్భం దాల్చిన మహిళ మాత్రమే చెప్పగలదు.అదే విధంగా అంటరానివారిగా వందల సంవత్సరాలుగా వివక్షత గురైన వారికి మాత్రమే ఆ బాధ ఏమిటో అర్థం అవుతుంది. తీర్పు చెప్పిన ముగ్గురు న్యాయమూర్తులలో ఒక్కరు కూడా రిజర్వేషన్ సామాజిక వర్గాలకు చెందినవారు లేరు. రిజర్వేషన్ ఏర్పాటు మూలకారణమైన వివక్షత, సామాజిక వెనుకబాటు తనానికి సంబంధించిన బాధ ఎలా ఉంటుందో వారికి తెలియదు. అందువల్ల రిజర్వేషన్ వర్గాల బాధ ఏమిటో వారికి అర్థంకాదు. రాజ్యాంగంలో ఆర్థిక వెనుకబాటు ప్రాతిపదికన ఏర్పడలేదనే విషయం అందరికీతెలుసు. అయినా లేనిపోని లాజిక్‌లతో ఆర్థిక వెనుకబాటు రిజర్వేషన్‌లు కల్పించడం ఆశ్చర్యంగా ఉంది. అంతేకాకుండా ఆర్థిక వెనుకబాటు నేపథ్యంలో కల్పించిన 10 శాతం రిజర్వేషన్‌లను కేవలం అగ్ర వర్ణాలలో పేదలకే పరిమితం చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ సందర్భంగా కొంతమంది అగ్రకులాలకు చెందిన పార్లమెంటుసభ్యులు 'అసలు రిజర్వేషన్లను అంబేద్కర్ రెండు పర్యాలు మాత్రమే అమలు చేయాలని చెప్పారు కానీ రిజర్వేషన్లు అమలు అవుతూనే ఉన్నాయి.' అందువల్ల సుప్రీం తీర్పు సమంజసమేనని అంటున్నారు. అంబేద్కర్ రిజర్వేషన్లను రెండు లేక మూడు పర్యాయాలు మాత్రమే అనిచెప్పిన మాటనిజమే.కానీ ఆయన ఇదే సమయంలో ప్రధాన మంత్రి కొడుకు రిక్షా కార్మికుని కొడుకు, ప్రభుత్వ ఉద్యోగి కొడుకు, రోజువారి కూలీ కొడుకు ఒకే తరగతి గదిలో చదవాలి. అందరికీ సమానమైన విద్యా అవకాశాలు కల్పించాలి' అని కూడా చెప్పారు. కాని నేడు పెద్దవాళ్ల పిల్లలు ఎసి పాఠశాలల్లో, టెక్నో స్కూల్స్, పబ్లిక్‌స్కూల్స్‌లో ఉన్నత శ్రేణి సదుపాయాలు అనుభవిస్తుంటే బడుగు వర్గాల పిల్లలు మాత్రం మున్సిపల్ స్కూల్స్‌లో చదివిన విద్యార్థులు, బడాబాబులు పిల్లలతో పోటీ పడాల్సి వస్తోంది. నిజానికి రిజర్వేషన్లు అవసరం లేదనుకొంటే ప్రైవేట్ విద్యాసంస్థలన్నీ రద్దుచేసి, కేవలం ప్రభుత్వ విద్యాసంస్థలను మాత్రమే ఉంచాలి. ప్రధాన మంత్రి కొడుకు దగ్గర నుంచి రిక్షా కార్మికుని కొడుకు వరకు అందరూ ప్రభుత్వ సంస్థలలోనే చదివేలా చేయాలి. నిత్యం దేశభక్తి, హిందుత్వం, ఒకే దేశం, ఒకే చట్టం అని ప్రకటనలు చేసే నేతలకు చిత్తశుద్ధి ఉంటే దేశంలో ఉన్న వనరులు, అవకాశాలు ప్రజలందరికీ సమానంగా అందేలా చేయాలి. దశాబ్దాలుగా రిజర్వేషన్లు అమలవుతున్నప్పటికీ బడుగు వర్గాల్లో అభివృద్ధి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో అసలు రిజర్వేషన్ల విధానంపైనేసమీక్ష జరగాలని బడుగు వర్గాలు కోరుతున్నాయి. భారతదేశం అంటే కులాలతో కూడిన సమాజం. కులాలు అభివృద్ధి చెందితే దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. అందువల్ల ప్రభుత్వం జనాభా లెక్కలను కులాలవారీగా సేకరించి, ఏ కులం జనాభా ఎంత మంది ఉన్నారో లెక్క తేల్చాలి. ఆయా కులాల జనాభాను బట్టి సమాజంలో ఉన్న రాజకీయ పదవులు, వనరులు, అవకాశాలు వారికి సమానంగా పంపిణీ చేయాలి. నిజంగా కేంద్రప్రభుత్వానికి చిత్తశుద్ధివుంటే ఒబిసి సంఘాలు కోరుతున్నట్లుగా రానున్న రోజులలో జనాభా లెక్కల సేకరణను కులాల వారీగా సేకరించి, దేశంలో వనరులు, అవకాశాలు అన్ని కులాలకు సమానంగా అందేలా చూడాలి. ●

# సమాన వేతనంతోనే మహిళా సమానత్వం సాధ్యం

రావుశ్రీ

ప్రపంచ జనాభా త్వరలో 800కోట్లు మైలురాయి చేరుతుంది అని అంచనా వేస్తున్నారు. ప్రపంచజనాభాలో మహిళలు 49.58శాతం కాగా, నిష్పత్తి ప్రకారం 101.68:100 మంది ఉన్నట్లు గణాంకాలుచెబుతున్నాయి.ఇక భారత్‌లో48.04 శాతం మహిళలు ఉన్నట్లు, నిష్పత్తి ప్రకారం 1000:948గా ఉన్నట్లు తెలుస్తోంది. అనగా దాదాపు సగంమంది మహిళలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.అదేవిధంగా,అనేక రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు పనిచేస్తున్నా వేతనాలు మాత్రం నేటికీ అనేకదేశాల్లో సమానంగా లేకపోవడంగమనార్హం. ఒకే పని స్త్రీ, పురుషులు సమానంగా చేస్తున్నా ఒకే ప్రతిఫలం వస్తున్నా వేతనాల్లో తారతమ్యం భారీగా ఉంటుంది. మహిళల పట్ల వివక్షత కొనసాగుతూనే ఉంది. ఇటీవల భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు పురుషుల క్రికెట్ క్రీడాకారులతో సమానంగా మహిళా క్రికెట్ క్రీడాకారులకు సమాన వేతనం ప్రకటించడం ఆహ్వానించదగ్గ పరిణామం.1976 'సమాన వేతనచట్టం' అమలులోకి వచ్చినా నేటికీ అనేకరంగాల్లో అమలు కాకపోవడం దురదృష్టం. ప్రభుత్వాలు,కార్మికశాఖ పటిష్టమైన చర్యలు చేపట్టాలి. మహిళల హక్కుల కోసం, వేతనాలకోసం, సమానత్వం కోసం కృషి చేయాలి. ముఖ్యంగా వ్యవసాయరంగంలో, అసంఘటిత రంగాల్లో మరీఎక్కువగా ఈ అసామ్యతాలు ఉన్నాయి. మన భారతదేశంలో నేటికీ పితృస్వామిక కుటుంబ వ్యవస్థ అమలు అవుతున్న నేపథ్యంలో పురషాధిక్యత సమాజం నేటికీ కొనసాగుతోంది. చాలా కుటుంబాల్లో వేతనాలు పొందుతున్న మహిళలు ఎటియం కార్డులు, ఆర్థిక అంశాలు అన్నీ దాదాపుగా పురుషులు ఆధీనంలో ఉండుట గమనార్హం. నేటికీ అనేక కుటుంబాల్లో మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలకుచదువు,ఆస్తి విషయాల్లోసమాన అవకాశాలు కల్పించడం లేదు.బాల్యవివాహాలు జరుగుతున్నాయి. 2020 ఆగస్టులో సమాన ఆస్తి హక్కు కల్పిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు ఏమేరకు అమలు జరుగుతుందో పరిశీలనచేయాలి. వరల్డ్ ఇన్ ఈక్వాలిటీ రిపోర్టు 2022 ప్రకారం భారతదేశంలో 82 శాతంపురుషులు, ఒకరకమైన వేతనాలు పొందుతూ ఉంటే, అవే వేతనాలు కేవలం 10శాతం మహిళలు పొందుతున్నారు అని తెలిపింది.అనగా ఎంత భారీ వ్యత్యాసం ఉందో తెలుస్తుంది. చాలామంది శారీరక శ్రమ చేస్తున్న మహిళలు నిరక్షరాస్యు



లే. వీరిలో చాలా మందికి ఒకే పనికి పురుషులతో సమానంగా వేతనాలు లభించడం లేదు.పట్టణప్రాంతాల్లో కూడా ఇదేపరిస్థితి కనిపిస్తోంది. చాలా తక్కువ మంది మహిళలకే సరైన వేతనం అందుతుంది.ఏమైనా పోరాటాలు చేయాలని భావిస్తే, అంత కంటే తక్కువ వేతనానికి పనిచేయడానికిఅనేక మంది మహిళలు సిద్ధంగా ఉండుటచే, మహిళలకు సమాన వేతనం అందని ద్రాక్ష వలే ఉండటం గమనార్హం. ఇటీవల వరల్డ్ ఎకనామిక్ ఫోరం 146 దేశాల్లో లింగ సమానతవ్వంపై పరిశీలన చేయగా, మన భారతదేశం 135వ స్థానంలో ఉండుట అత్యంత బాధాకరమైన విషయం. దేశం అభివృద్ధి చెందుతుంది అని పాలకులు, ప్రభుత్వాలు ప్రచారం చేస్తున్న తరుణంలో ఈ వివక్షతపై వారిచ్చే సందేశం ఏమిటి? నేటికీ మహిళా బిల్లు ఆమోదం పొందకుండా, పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉండుట దేనికి నిదర్శనం? ఆలోచన చేయాలి.మహిళల హక్కులు,వేతనాల కోసం సమానత్వం కోసం ఇకనైనా చిత్తశుద్ధితో పనిచేయాలి. దేశంలోనూ ఆ మాటకు వస్తే ప్రపంచవ్యాప్తంగా మహిళలలను ద్వితీయశ్రేణి పౌరులుగా చూడడం జరుగుతుంది. వినోదరంగం, మెడిసిన్, లా, స్పోర్ట్స్ వంటి రంగాల్లో మహిళలు వేతనపరంగా మరింత వివక్షత ఎదుర్కొంటున్నారు. 2018లో ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన 100 మంది అత్యంత రెమ్యునరేషన్ తీసుకుంటున్న అథ్లెటిక్స్‌లో ఒక మహిళ లేకపోవడం గమనార్హం. ఇక ప్రస్తుతం కొన్నిలక్షల మంది ఉపాధి పొందుతున్న సాఫ్ట్‌వేర్ రంగంలోనూ, ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ,మెడికల్‌రంగంలోనూ పనిచేస్తున్న పురుషులు కంటే, మహిళలు తక్కువ వేతనం తీసుకుంటున్నట్లు సమాచారం. ప్రపంచ ఆర్థిక ఫోరం నివేదిక ప్రకారం డాక్టర్లలోనూ మహిళలు తక్కువ వేతనం తీసుకుంటున్నట్లు తెలిపారు. మనదేశంలో 15 శాతం మంది మహిళలు న్యాయవాదులుగా ఉన్నారు.పురుష న్యాయవాదులు ఎక్కువ ఫీజులు తీసుకుంటున్నారు అని తెలుస్తోంది. అహ్మదాబాద్ ఐ.ఐ.యస్ సంస్థ నివేదిక ప్రకారం పురుషులతో సమానంగా చదువుకుని ఒకే పనిచేస్తున్న మహి ళలు, వేతనాల విషయంలో వివక్షత ఎదుర్కొంటున్నారు అని తెలిపారు.కావున ఇటువంటిపరిస్థితుల్లో పురుషులతో సమానంగా మహిళలు వేతనాలు, హక్కులు సాధించాలి అంటే మహిళలు మరింత విద్యావంతులుగామారి,చట్టాలపై అవగాహన పెంచుకోవాలి. కుటుంబ స్థాయి నుంచి తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల సమానత్వం చూపించాలి.కార్మికశాఖ తనిఖీలు నిర్వహిం చాలి. మీడియా, స్వచ్ఛందసంస్థలు ముఖ్యంగా పురుషులు కూడా మహిళా సాధికారత కోసం సహకారం అందించాలి. అప్పుడు మాత్రమే ప్రపంచవ్యాప్తంగా మహిళలు మరెంతో అభివృద్ధి చెంది, స్వయం సమృద్ధి సాధించుటకు వీలు కలుగుతుంది. ●

# ప్రజావాక్కు



## కొరవడిన చిత్తశుద్ధి

**మానవాళి** మనుగడకు పెను సవాల్ విసురుతున్న వాతావరణ సమస్యలపై విస్తృతస్థాయిలో సమాలోచనలు జరపడమే లక్ష్యంగా ఈజిప్టులో ప్రారంభమైన కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (కాప్)-27 సదస్సు చిత్తశుద్ధిని పలువురు పర్యావరణ, సామాజికవేత్తలు తప్పుపడుతున్నారు. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈవాతావరణ సదస్సులో దాదాపు 200 దేశాల నుంచి 35 వేలమంది ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, పర్యావరణ వేత్తలు,వివిధదేశాల నేతలుపాల్గొంటున్నారు. సదస్సు స్పాన్సర్‌షిప్ కాలుష్యకారక కంపెనీ కోకోకోలాలకు రూ.3,500 కోట్లతో అప్పగించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అలాగే ఈ సదస్సులో పాల్గొనేందుకు పలువురు ప్రముఖులు వ్యక్తిగత విమానాల్లో రావడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిత్తశుద్ధిలేని భారీ సమావేశాలు నిష్ప్రయోజనంగా పలువురు అభిప్రాయపడుతున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఆహారపదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాల్లో ఆహార పదార్థాల కల్తీ విపరీతంగా పెరిగిపోతూ ఉన్నది.ముఖ్యంగా హోటల్స్,బేకరీలు, ఫ్రై సెంటర్లలో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తూ ఉన్నారు. ఆహార పదార్థాల్లో రుచి కోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటంవల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం,అల్సర్‌కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాత పడుతూ ఉన్నారు.సంబంధిత ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలులేకపోవడం వల్ల వారు ఇష్టానుసారం పదార్థాలు తయారుచేసి విక్రయిస్తూ ఉన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరిబారినపడి అనారోగ్యసమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చుపెడుతూ ఉన్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## నగర ప్రజలకు నరకం!

**ఇటీవలికాలంలో** రాష్ట్రంలో ప్రముఖుల పర్యటన అంటే ఆయా ప్రాంతాల ప్రజలు హడలెత్తిపోతున్నారు. పోలీసుల అత్యుత్సాహంతో రోజుల తరబడి నిర్బంధాలు, ఆంక్షలతో ప్రజలు అష్టకష్టాలు పడవలసి వస్తుంది. ఇక రెక్కాడితే కానీ డొక్కాడని పేదప్రజల బతుకు మరింత దుర్భరంగా మారింది. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవారూ తీవ్రంగా నష్టపోతున్నారు.ఎక్కడ పడితే అక్కడ సమావేశాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్‌జామ్, పాదచారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## పక్కదారిపడుతున్న పేదల బియ్యం

**పేదలు** కడుపు నిండా తినాలనే ఉద్దేశంతో రూపాయికే కిలో చొప్పున ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం రాష్ట్రంలో నిర్విఘ్నంగా పక్కదారి పడుతున్నది. పేదవాడి ముంగిట చేరి వారి ఆకలి తీర్చాల్సిన పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. ప్రతినెలారేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని స్థానిక కిరాణా షాపుల వారు, ఇతర చిరు వర్తకులు లబ్ధిదారుల నుంచి చౌకగాకొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు విక్రయిస్తున్నారు. కొందరు రేషన్‌డీలర్లే లబ్ధిదారుల నుంచి బియ్యం తీసుకొని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకుఅధికారులు అప్పుడప్పుడు తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తున్నప్పటికీ ఈ ప్రక్రియను పూర్తిగా అరికట్టలేకపోతున్నారు. పేద ప్రజలకు చెందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతూనేఉంది. పోలీసులు అడపాదడపా దాడులు నిర్వహించి పట్టుకుంటున్నప్పటికీఫలితం లేకుండాపోతోంది. అక్రమ రేషన్ దందాలో పట్టుబడి అరెస్టు కావడం, ఆపై బయటకొచ్చి మళ్లీతమదారితమదేఅన్నట్లు అక్రమార్కులు వ్యవహరిస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్,శ్రీకాకుళం

## కాలుష్యానికి కారణాలు వెతకాలి

**దేశంలో** జరుగుతున్న వాయు,ధ్వని, జల కాలుష్యానికి కారణాలు వెతకాలి. అందుకు ప్రభుత్వం నివారణా చర్యలు తీసుకోవాలి. దేశరాజధాని ఢిల్లీలో వాయు, శబ్దకాలుష్యాలు అధికంగా నమోదు అవుతుండడం విచారకరం. ఢిల్లీతోపాటు దేశంలో అతిపెద్ద నగరాల్లో కూడా వాయు, శబ్ద, జల కాలుష్యాలు జరుగుతున్నాయి. కాలుష్యం ముఖ్యంగా మోటారు వాహనాల ద్వారా, పరిశ్రమలద్వారా, వంట చెరుకు కాల్చడం వల్ల జరుగుతుంది. కావున ప్రభుత్వం కాలుష్యానికి కారణాలు తెలుసుకొని కాలుష్యాన్ని నివారించాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

## రాయితీని పునరుద్ధరించాలి

**జాతీయ,** రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రైల్వేశాఖ ప్రయాణాలలో రాయితీని కల్పించేది. ఈ రాయితీ స్లీపర్ తరగతిలో75శాతం వరకు ఉండేది. కరోనా నేపథ్యంలో ఈరాయితీని నిలిపివేశారు. అప్పట్లో క్రీడా పోటీలు జరగకపోవడంతో క్రీడాకారులు ఇబ్బందిపడలేదు.ఇప్పుడు అన్ని చోట్ల క్రీడాపోటీలు జరుగుతున్నా ప్రయాణంలో రాయితీ లేకపోవడంతోక్రీడాకారులకు ప్రయాణం భారంగా మారింది.

-ఎన్.అంజనేయులు, నెల్లూరు జిల్లా

# అర్థవంతమైన జీవితాలకు అర్ధాంతర ముగింపు ఎందుకు?

ఎస్.సత్తిరాజు

నిరాశానిస్పృహలు నింగినంటిన తరుణంలో, ఉచ్ఛ్వాస నిశ్వాసాలు కూడా బరువైన వేళ, బలవంతంగా అంతిమ శ్వాసవదిలే అత్యంత మానసిక దుర్బలమైన స్థితి దాపురించి, ఊపిరి వదిలేయడానికి సాహించడం వంటి అనేక సంఘటనలు నేటి సమాజంలో చూస్తున్నాం. ఎన్నో కారణాలు ఎంతో మంది జీవితాలను బలితీసుకుంటున్నాయి.సునాయాసంగా ఊపిరి తీసుకునే సంఘటనలు ఏర్పడుతున్నాయి. ఆర్థిక బాధలతో కొందరు, ఆకలి బాధలతో కొందరు, అవమాన భారంతో మరికొందరు, ఆత్మాభిమానంతో ఇంకొందరు, వయోభారంతో, అనారోగ్య కారణాలతో మరికొందరు ఆత్మహత్యలవైపు మళ్లింపబడుతున్నారు. ఎవరెన్ని ఉపన్యాసాలిచ్చినా,కృత్రిమ కన్నీళ్లు కార్చినా, ఆత్మహత్యల పరంపర అప్రతిహతంగా కొనసాగుతూనే ఉంది. భరింపశక్యం కాని మనోక్లేశాలు సంభవించడం వలనో, జీవించడానికున్న అన్నిమార్గాలు మూతబడి, ఎలాంటి సహాయం అందని అత్యంత దయనీయమైన పరిస్థితులు ఏర్పడడం వలనో, క్షణికావేశం వలనో అర్థాంరతంగా తుది శ్వాస విడిచే తీవ్రమైన మానసిక రుగ్మతను క్లుప్తంగా 'ఆత్మహత్య' అని నిర్వచించవచ్చు. ప్రతి మనిషి జీవితంలో ఎన్నో సంఘటనలు జరుగుతుంటాయి.ఆనందం, విషాదం అన్నీ మన శరీరంలో ప్రాణమున్నంత వరకే. మనసున్నంత వరకే ఈ ఆవేదనలు, ఆక్రందనలు. ప్రాణంపోయిన తర్వాత ఏం జరుగుతుందో ఎవరికీ అంతుబట్టని వింత రహస్యం. మన శరీర అవయవాలన్నీ సక్రమంగా పనిచేసినంతవరకే మన వీరత్వం. ఒక్కసారి మన ఆరోగ్యం దెబ్బతిని, మంచానికి పరిమితమైన నాడు అప్పటి వరకు మనం అనుభవించిన భోగభాగ్యాలు కల మాదిరిగా కనుమరుగుకాక తప్పవు. బతికున్నంత కాలం ఈర్ష్యాద్వేషాలతో, ధనమదంతో, అహంకారంతో అధికృతా భావజాలంతో విర్రవీగిన గొంతులన్నీ మూగబోక తప్పవు. చేసిన మోసాలకు ఘోరాలకు, తప్పిదాలకు ప్రాయశ్చిత్తం చెల్లించక తప్పదు. ఆకాశహర్మ్యాల్లో విహరించినా, పట్టు పరుపులపై పవళించినా, పూరిగుడిసెలో, కటిక నేలపై పరుండినా, పంచభక్ష్య పరమాన్నాలు భుజించినా, నోట్ల కట్టల మధ్య బంగారు ఆభరణాలమధ్య ఆడంబరంగా దర్పంగా జీవించినా చివరకు మిగిలేది శూన్యం. ఎలా పుట్టామో అలాగే కన్ను మూయక తప్పదు. బతికున్నంత వరకు మన సంపదను చూసి, కాకుల్లా మూగిన వారంతా శవం పక్కన క్షణమైనా నిలవజాలరు. అందుకే మన జీవితాన్ని గురించి అంత రంగ మధనం సాగాలి. ఎందుకు జన్మించామో ఆ జన్మకు సార్థకత ఎలా సమకూరుతుందో ఒక్కసారి ఆలోచించుకోవాలి. విజ్ఞానం పెరిగింది. సౌకర్యాలు పెరిగాయి.విలాసవంతమైన జీవితం మానవ జీవితాలను మలుపుతిప్పింది. వైద్యసదుపాయాలు పెరిగాయి. సగటు మానవ ఆయుఃప్రమాణం పెరిగిందని భ్రమిస్తున్నాం. విలాసవంతమైన జీవితం గడుపుతున్నాం అనే భ్రమలో మనమున్నాం. కాని విలాసాలతో పాటుగా వికటించిన ఆరోగ్యం గురించి మరచిపోతున్నాం. భోగాలు రోగాలను తెచ్చిపెడుతున్నాయి. రోగాలతో సగటు జీవుల జీవితాలు తలకిందులైపోతున్నాయి. విలాసవంతమైన జీవితం గడుపుతూ, కరెన్సీ పాన్పుల మీద శయనిస్తూ, అదే జీవితమని భ్రమించడం తాత్కాలికం.పలు రోగాలతో ప్రతి నిత్యం చస్తూ బతుకుతూ,బతుకు జీవుడా అనుకుంటూ జీవశ్చవల్లా, బతుకీడ్చడం కంటే నరకం మరొకటుండదు. ప్రతినిత్యం బతుకు కోసం పోరాటమే! ఏదో సాధించాలని ఆరాటమే! తినడానికి తిండిలేక ఆకలితో అలమటించే జనం కొందరు. అన్నీఉన్నా తినలేని అసహాయ పరిస్థితుల్లో మరికొందరు. ఎన్ని పోరాటాలు చేసినా, తలకిందులుగా తపస్సు చేసినా 50 ఏళ్లకంటే ఎక్కువగా ఆరోగ్యంగా జీవించలేని దుస్థితి ఏర్పడింది. అంతకంటే పైబడి జీవించినా, అనారోగ్య పీడితులుగా కాలం వెళ్లబుచ్చాలి. ఆరోగ్యం కోసం ఎంత తపించినా కాలుష్య కారకాల మధ్య జీవించడం కల్తీ పదార్థాలు భుజించడం వంటి పలు కారణాల వలన మానవ ఆయుః ప్రమాణం హారతి కర్పూరంలా హరించుకుపోతున్నది. ఈ మాత్రం జీవితానికి ఇతరులను వేధించుకుతినడం ఎందుకు? పీడించుకుతిని, జీవించడమెందుకు? గాలిలో దీపాల్లా ఎప్పుడూ ఆరిపోతామో తెలియని భద్రత లేని బతుకుల కోసం ఇంతటి స్వార్థం ఎందుకు?డబ్బు సంపాదన పేరుతో ఇతరుల పొట్టకొట్టడం దేనికి? అహంకారంతో విర్రవీగి, అసూయతో చెలరేగి ఇతరుల జీవితాలను శాసించి, వారి స్వేచ్ఛను హరించి మనో వేదనకు గురిచేసి,ఆత్మహత్యలవైపు పురిగొల్పడం దేనికిసంకేతం? మనిషిలో మానవత్వం నశించిపోవడం వలన మంచి చెడుల మధ్యవిచక్షణ గుర్తించకపోవడం వలనఎన్నో జీవితాలు బలైపోతున్నాయి. సమాజంలో చోటు చేసుకుంటున్న పలుకారణాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక, ఆరోగ్యసమస్యలు, ఇతరులు పెట్టే క్షోభ ఆత్మహత్యలకు దోహదం చేస్తున్నాయి. ఏ హృదయంలో ఎలాంటి బడబాగ్ని జ్వాలలు పెల్లుబికుతున్నాయో, ఎవరి స్వార్థం కన్నీళ్లు పెట్టిస్తున్నదో, ఎవరి హింస వేదనగా మారి మనసును అల్లకల్లోలం చేస్తున్నదో ఎవరికి తెలుసు? ధనవంతులు కావచ్చు పేదవారు కావచ్చు. జీవితంలో మనశ్శాంతికరువై తీవ్ర మనోవేదనకు గురై అర్థాంతర మరణాలకు చోటివ్వడం చూస్తున్నాం.కొంతమంది ప్రేమల పేరుతో తీవ్రంగా వంచించబడి,మనో వ్యాకులతకు గురవుతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్నవారికి ధనిక, పేద అనే తారతమ్యం లేదు. పలు కారణాలతో బలవంతంగా దీర్ఘశ్వాస వదలి శాశ్వత నిద్రలోకి జారుకుంటున్న వారి జీవితాల్లో చోటు చేసుకుంటున్న సంకట పరిస్థితులను రేఖా మాత్రంగానైనా స్పృశించాలి. వ్యసనాలకు బానిసలై, విలాసాలకు అలవాటుపడి, డబ్బు చేతికందక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిని మనం చూస్తున్నాం. నచ్చిన వారితో పెళ్లి జరగలేదని కొంతమంది తల్లిదండ్రులు తమ విలాసాలకు డబ్బు ఇవ్వలేదని,తమ కోరికలు తీర్చడం లేదని మరికొంత మంది సునాయాసంగా ప్రాణాలు తీసుకోవడం అజ్ఞానం. ఇలాంటి అసమంజసమైన కారణాలతో మరణించే వారిని మార్చడం చాలా తేలిక.కాని అలాంటి ప్రయత్నాలు చాలాతక్కువ జరుగుతున్నాయి. ఆర్థిక ఇబ్బందులతో, అప్పుల బాధలు భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా కొంతవరకైనా ఆత్మహత్యలను కట్టడి చేయవచ్చు. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాష్ట్రానికి రోశయ్య అందించిన సేవలు ఎంతో విలువైనవి

## విగ్రహావిష్కరణలో పలువురు నేతలు, ఆర్యవైశ్య ప్రముఖులు

నరసరావుపేట, నవంబర్ 13 ప్రభాతవార్త : పట్టణంలోని శివునిబొమ్మ వద్ద మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మద్దాళి గిరిధర్, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కపలవాయి విజయ్‌కుమార్, కపలవాయి రమేష్‌చంద్రదత్, మిట్టపల్లి రమేష్, గుబ్బా చంద్రశేఖర్, విఎస్‌పి సాంబశివరావు, ప్రవల్లిక సత్యం తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి, ఎం.పి, ఎమ్మెల్యేలు మాట్లాడారు. వివిధశాఖల మంత్రిగా, ఎం.పి.గా, ఆర్థికమంత్రిగా, ముఖ్యమంత్రిగా అందించిన సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ 17 సార్లు ఏ మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టలేదని, ఆ ఘనత రోశయ్యకే దక్కిందన్నారు. ఆయన హయాంలో ఏ రోజు ఓవర్ డ్రాఫ్ట్‌కు వెళ్ళలేదన్నారు. అసెంబ్లీలో సమయ స్ఫూర్తితో సమస్యలను పరిష్కరించేవారని తెలిపారు. రాజకీయాలలో చెప్పులు చూపించే స్థాయికి నాయకుడు దిగజారిన పరిస్థితులలో చమత్కారంతో సమాధానం ఇచ్చేవారు రోశయ్య వంటి నాయకుడు అందరికీ ఆదర్శమన్నారు. తెలుగు ప్రజల కీర్తిని దేశ నలుమూలల వ్యాపింపజేసిన ఘనత రోశయ్యకే దక్కుతుందని మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఎం.పి.శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి, మద్దాళి గిరిధర్, అన్నా రాంబాబులు అన్నారు.

# విజయవాడ వార్త



ఆచార్యనాగార్జున వర్సిటీలో ఆదివారం సాయంత్రం రెవెన్యూ క్రీడల ముగింపు సభలో మంత్రి ధర్మాన ప్రసాదరావుకు జ్ఞాపిక అందజేస్తున్న గుంటూరుజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

# సమగ్రాభివృద్ధికే విప్లవాత్మక మార్పులు

## రెవెన్యూ క్రీడల ముగింపు సభలో మంత్రి 'ధర్మాన'

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు13, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సమగ్ర సర్వే విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతుందని రెవిన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా మూడురోజులుగా జరుగుతున్న 6వ రాష్ట్ర స్థాయి రెవిన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి ధర్మాన మాట్లాడుతూ 100ఏళ్ళ క్రితం జరిగిన భూ సర్వేను ఇప్పటికీ అనుసరిస్తున్నామని దానిలో మార్పు రావల్సిన ఆవశ్యకత





ఉందన్నారు. అందులో భాగంగా ప్రభుత్వం ఇప్పుడు సమగ్ర భూ సర్వే పథకం తీసుకొస్తుందని గుర్తుచేశారు. ఇటువంటి పథకంతో గ్రామాల్లో అశాంతి పోతుందని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్ళి సమాజాభివృద్ధిలో భాగస్వాములుగా నిలిపేదే రెవిన్యూ విభాగం అని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న సంచలన నిర్ణయాలతో రాష్ట్రంలో ఇళ్ళులేని వారు ఉండబోరని వ్యాఖ్యానించారు. సీఎం స్వార్థం లేని కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. సమాజంలో తారతమ్యాలు లేకుండా చూడలనే లక్ష్యంతో ఆయన పనిచేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్ళు నిర్మించేందుకు 12వేలకోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఒక్క ఎకరం కూడా పేదలకోసం పంచలేదని, ప్రస్తుతం చేస్తున్న కార్యక్రమాలను దుష్ప్రచారం చేయడం దానికి కొందరు వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు. నిస్వార్థ సేవలో ప్రభుత్వం కార్యక్రమాలను చేపడుతుందని దానికి రెవిన్యూ ఉద్యోగులు చేస్తున్న సహకారం మరువలేనిదన్నారు. రెవిన్యూ ఉద్యోగులు విశాల దృక్పదంతో విధులు నిర్వహిస్తున్నారని వారి సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ విభాగం ప్రభుత్వానికి నాడీ వ్యవస్థ లాంటిదన్నారు. అధికారులు, ఉద్యోగులు కలిస్తేనే ప్రభుత్వం అవుతుందన్నారు. ప్రపంచ బ్యాడ్మింటన్ స్టార్, డిప్యూటీ కలెక్టర్ కిడాంబి శ్రీకాంత్ మాట్లాడుతూ ఉద్యోగులు ఏదోఒక పనిచేసే సమయంలో కొంత ఒత్తిడికి గురౌతారని ఒత్తిడిని అధిగమించేందుకు ఇటువంటి క్రీడలు దోహదపడతాయన్నారు. రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మూడు జిల్లాల కలెక్టర్లు వేణుగోపాల్ రెడ్డి, శివశంకర్, విజయకృష్ణణ్ ప్రభుత్వ చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జంగా కృష్ణమూర్తి, పొన్నూరు ఎంఎల్‌ఏ కిలారి వెంకటరోశయ్య, ఏపిఆర్‌ఎస్‌అ ప్రధా కార్యదర్శి చేబ్రోలు కృష్ణమూర్తి, ఏఎన్‌యు రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అందరూ కలసి రండి.. దారితప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెడదాం: నారా లోకేష్

మంగళగిరి, నవంబర్ 13, ప్రభాతవార్త : ప్రజలందరూ కలసి రండి దారితప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెడదాం అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ సీఎం జగన్ మోడీ సమక్షంలో ప్రత్యేకహోదా, రైల్వే జోన్, విశాఖ ఉక్కు, కడప స్టీల్ ప్లాంట్ గురించి ఒక్కమాట మాట్లాడలేదు ఎందుకో చెప్పాలని డిమాండ్





చేశారు. జగన్ ఎన్నికల ముందు ఊరంతా తిరిగి ముద్దులు పెట్టాడు. ఇప్పుడు ప్రజల్ని బాదుడే బాదుడు నిలువునా ముంచేస్తున్నారని ఆరోపించారు. సీఎం ఇంటి పక్కన మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. గంజాయి మత్తులో సీఎం ఇంటికి కూతవేటు దూరంలో మృగాళ్ళు అత్యాచారాలు చేస్తున్న దుస్థితిలో రాష్ట్రంలో వైసీపీ పాలన సాగుతుందని ఎద్దేవ చేశారు. లోకేష్ సమక్షంలో పార్టీలోచేరిన తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నేత గొర్ల వేణుగోపాల్‌రెడ్డి, పలువురు వైసీపీ కార్యకర్తలకు పసుపు కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. వేణుగోపాల్‌రెడ్డి ఆయన అనుచరుల్ని మనసూ ర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నానన్నారు. వేణుగోపాల రెడ్డి జగన్మోహనరెడ్డి బాధితుడని, మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కేకి కూడా బాధితుడని 2019ఎన్నికల్లో వైసీపీని గెలిపించడానికి ఎంతోమంది వేణుగోపాల్‌రెడ్డి త్యాగాలు చేశారన్నారు. చివరికి బాగుపడింది కేవలం నలుగురు రెడ్లు మాత్రమే... సజ్జల రామకృష్ణారెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైవి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి ,నష్టపోయింది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కొన్నివేల మంది వేణుగోపాల్ రెడ్లు అని చెప్పుకొచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం మీరంతా తెలుగుదేశం పార్టీ మద్దతివ్వండి అందిర్ని మనస్ఫూర్తిగా పార్టీలోనికి ఆహ్వాని స్తున్నా అని పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆర్కే విధ్వంసం సృష్టిస్తున్నాడన్నారు. పేదల ఇళ్ళు కూల్చడం ఆర్కేకి ఫ్యాషన్‌గా మారిందని ఇప్పటంలో ఆర్కే విమానాశ్రయం ఏమైనా కడుతున్నాడా;? అని ఎద్దేవ చేశారు. ఊరికి వెళ్ళడానికి 20అడుగుల రోడ్డుంటే పేదల ఇళ్ళు కూల్చి ఊరిలో 120అడుగుల రోడ్డు ఎందుకు అని ప్రశ్నించారు. నేను చేసినా ఏ ఆరోపణకు ఆర్కే సమాధానం చెప్పలేదు. ఆయన మౌనం అంగీకారమే కదా అన్నారు.





రాష్ట్రస్థాయి 6వ రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు -2022 ఓవరాల్ చాంపియన్‌షిప్ సంయుక్తంగా సాధించిన విశాఖపట్నం, విజయనగరం జిల్లాల జట్లకు ట్రోఫీని ఆదివారం రాత్రి ఆచార్య నాగార్జునవర్సిటీలో అందించిన రాష్ట్రరెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్, మరియు జిల్లా ఇన్‌చారి మంత్రి ధర్మాన ప్రసారావు.. చిత్రంలో గుంటూరుజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు , డిప్యూటీ కలెక్టర్ కిడాంబి శ్రీకాంత్, ఎపి ఆర్‌ఎస్‌ఎ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య తదితరులు (ఆచార్య నాగార్జున వర్సిటీ-ప్రభాతవార్త)

# జోన్-2 ప్రెసిడెంట్‌గా బెజవాడ టౌన్‌ప్లానింగ్ అధికారి వసీమ్‌బేగ్




విజయవాడ కార్పొరేషన్, నవంబరు 13, ప్రభాతవార్త : బెజవాడలో జరిగిన రాష్ట్ర టౌన్‌ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్‌లో బెజవాడలో టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న వసీమ్ బేగ్ జోన్-2 ప్రెసిడెంట్‌గా ఎన్నిక య్యారు. విజయ వాడలో ఆదివారం ఈ ఎన్నికకు రాంబాబు అధికారిగా, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ నాయుడు, కిషోర్‌లు పర్యవేక్షకులుగా నిర్వహించిన రాష్ట్ర టౌన్‌ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్ జనరల్ బాడీ మీటింగ్‌లో ఏకగ్రీవంగా సభ్యులందరి సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా కె.వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా పి.మోహనబాబు, ఉపాధ్యక్షులుగా బి.మురళిగౌడ్, శ్రీనివాస్, అబ్దుల్ సత్తార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ట్రెజరర్‌గా వి.వెంకటకృష్ణ, ఈసి మెంబర్లుగా జి.వెంకటేశ్వరరావు, వి.శేషగిరి, ఎన్.గిరి, జి.కృష్ణ, వి.జగదీష్'లు, జోన్-1 ప్రెసిడెంట్‌గా జగదీష్, జోన్-2 ప్రెసిడెంట్‌గా వసీమ్ బేగ్, జోన్-3 ప్రెసిడెంట్‌గా కృష్ణసింగ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్ సభ్యులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, రావాల్సిన వాటిని సాదించుకుంటామని, అందుకు ప్రతి ఒక్కరు దీనికి సహకరించాలన్నారు. ముఖ్య అతిథులుగా గంధం ప్రసాద్, రఘునందనరావు, రంగప్రసాద్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహనులు రాజకీయంగా ఎదగాలి

## రాష్ట్ర సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య,

### ఘనంగా శాలివాహన కార్తీక వనసమారాధన

గుంటూరు, నవంబర్13, ప్రభాతవార్త: ఉమ్మడి గుంటూరు జిల్లా శాలివాహన సంఘం ఆధ్వర్యంలో పేరేచర్ల వద్ద గల మామిడి తోటలో ఆదివారం కార్తీక వన సమారాధన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షులు ఇందుర్తి శివన్నారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర శాలివాహన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య, రాష్ట్ర శాలివాహన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం భాస్కర్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాలివాహనులందరూ ఐక్యంగా ఉండి రాజకీయంగా ఎదగాలని అన్నారు. సంఘీయులకు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు తామెప్పుడు సంసిద్ధులై ఉంటామని తెలిపారు. సంఘం అభివృద్ధికి, సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో రాణించేలా శాలివాహనులు చైతన్యవంతులై ముందుకు కొనసాగాలన్నారు. అనంతరం జిల్లా నూతన డైరీని అధ్యక్షులు



రాష్ట్ర అధ్యక్షుడు ఐలాపురం వెంకయ్యను సన్మానిస్తున్న ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యవర్గం . మాట్లాడుతున్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ శ్రీనివాస్ (ఎడమ)



ఐలాపురం వెంకయ్య ఆవిష్కరించారు. వన భోజన కార్య క్రమాలు, సాంస్కృతిక కార్యక్రమా లతో ప్రతి శాలివాహన కుటుంబీకులు ఆహ్లాదంగా గడిపారు. క్రీడా పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజే శారు. కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన సంఘ కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర శాలివాహన సంఘం కోశాధికారి పోతులయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజవరపు ఏడుకొండలు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మెగిలిచర్ల సుబ్బారావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు పారెళ్ళ రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పుసులూరి శ్రీనివాసరావు, మామిళ్ళపల్లి సుబ్బారావు, అంకమ్మరావు, మద్దికుంట ఆదినారాయణ, పారెళ్ళ లక్ష్మయ్య, కొండయ్య, బొంకూరు రోశయ్య, కొరెంపల్లి రాజు, మన్నేపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# షోల్డర్ సర్ఫింగ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బాపట్లరూరల్, నవంబర్13, ప్రభాతవార్త:** షోల్డర్ సర్ఫింగ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో అదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి మీ వెనుక నిలబడి మీరు ఎటిఎంలో నగదు డ్రా చేయడానికి పిన్‌ను(పాస్‌వర్డ్)ను టైపు చేస్తున్నప్పుడు పాస్వర్డును దొంగలించే ఒక మార్గమన్నారు. ఎటిఎంలో నగదును విత్‌డ్రా చేసేసమయంలో ఇతరులకు కనిపించకుండా జాగ్రత్త వహించాలన్నారు. ప్రస్తుత కాలంలో బ్యాకింగ్ రంగంలో ఏటిఎం, క్రెడిట్ ,డెబిట్ కార్డుల వాడకం గణనీయంగా పెరిగిందన్నారు. ఇదే విధంగా మోసాలు కూడా పెరిగాయన్నారు. సైబర్‌నేరగాళ్లు అనేక మార్గాల్లో ఏటిఎం కార్డుల వివరాలతో అకౌంట్లలోని నగదును మాయం చేస్తున్నారన్నారు. దీనిలో బాగంగా ఫోల్డర్‌సర్ఫింగ్ వంటి మోసాలు జరుగుతున్నాయన్నారు. ఎటిఎంలో నగదు విత్‌డ్రా చేయడ కోసం వెళ్ళినప్పుడు నేరగాళ్లు మన వెనుక నిలబడి పిన్‌ను. పాస్వర్డును టైప్ చేస్తున్నప్పుడు పాస్వర్డును దొంగలించడానికి ప్రయత్నిస్తారన్నారు. మిషన్‌లో ఉండే కీ బోర్డుపై మరోక నకిలీ పాడ్‌ను ఉంచడం ద్వారా పిన్ ఇన్‌పుట్ ను రికార్డు చేసి అకౌంట్‌లోని నగదు మాయం చేయడానికి ప్రయత్నిస్తారన్నారు. వీటి బారిన పడకుండా ఉండాలంటే ఎటిఎం పిన్ ఎంటర్ చేసేసమయంలో చేయి అడ్డు పెట్టుకుని ఎంటర్ చేయాలన్నారు. వీలైతే మాన్యువల్ కి బోర్డుని కాకుండా పర్చువల్ కీ బోర్డు నే వాడటం మంచిదన్నారు. ప్రతి ఒక్కరూ మీ వెనుక ఉండే వ్యక్తికి గమనిస్తూ ఈ షోల్డర్ సర్ఫింగ్ మోసాల పట్ల అవగాహన కల్గి జాగ్రత్త వహించాలన్నారు. ఎవరైనా ఫోల్డర్ సర్ఫింగ్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

# జాతీయ మెగాలోక్ అధాలత్‌లో 3219 కేసులు పరిష్కారం

## -కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేసిన పోలీసు అధికారులను అభినందించిన ఎస్పీ

**బాపట్ల, నవంబర్13, ప్రభాతవార్త:** కేసుల సత్వర పరిషా ్కరానికి లోక్ అధాలత్ ఎంతగానో దోహదపడుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లాపోలీసుకార్యాలయంలో అదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదిన నిర్వహించిన జాతీయ మెగాలోక్ అధాలత్‌లో వివిధ పోలీసుస్టేషన్ల పరిదిలో 1520 క్రిమినల్ కేసులు, 1699 పెట్టీ కేసులు, మొత్తం 3219 కేసులు పరిష్కరించటం జరిగిందన్నారు. జాతీయ మెగాలోక్ అధాలత్‌లో రాజీ మార్గంద్వారా కేసులు పరిష్కరించడతాయన్నారు. సంవత్సరాల పాటు కోర్టుల చుట్టూ తిరగకుండా కేసుల సత్వర పరిష్కారానికిలోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విచారణ దశలో ఉన్న కేసులు మరియు కోర్టులో ట్రయిల్ పెండి ంగ్ ఉన్న కేసులలో కక్షిదారులు మద్యరాజీ కుదర్చి, కోన్ని కేసులల్లో ముద్దాయిలకు అపరాద రుసుము విధించి 1520 క్రిమినల్ కేసులు, 1699 పెట్టీ కేసులు మొత్తం 3219 కేసులను జాతీయ మెగాలోక అధాలత్‌లో జిల్లా పోలీసు అదికారులు పరిష్కారం చేయడం జరిగిందన్నారు. నిరంతరం పోలీసుస్టేషన్ పరిదిలో క్రిమినల్ కేసులు, కుటుంబ కలహాల, భార్యభర్తల గొడవలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ కేసులు, ఇతర కేసులు నమోదు అవుతూ ఉంటాయని ఈ కేసులు పరిష్కరించడానికి ఎక్కువ కాల పరిమితి పడుతుందన్నారు. అటువంటి కేసులు లోక్‌అదాలత్‌లో పరిష్కారం చేయడంతో బాధితులకు సకాలంలో సత్వర న్యాయం అందించగలుతున్నామన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి చక్కని వేధిక జాతీయ మెగాలోక్ అధాలత్ అని అయన అన్నారు.



# పెద్దపులుగువారిపాలెం తీరంలో పోటెత్తిన భక్తులు

**కర్లపాలెం, నవంబర్13, ప్రభాతవార్త:** కర్లపాలెం మండలంలో సముద్రతీర గ్రామమైన పెదపులుగువారిపాలెం బీచ్‌కు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. సముద్రం తీరం వరకు వాహనాలు వెళ్ళడం అత్యంత పరిశుభ్రంగా బీచ్ ఉండటం రవాణా సౌకర్యాలు కూడా మెరుగ్గా ఉండటంతో పర్యాటకులు ,భక్తులు ఈ బీచ్‌కి రావడానికి అధిక సంఖ్యలో అసక్తి కనపరుస్తున్నారు. అదివారం కార్తీక స్నానాలు అచరించడానికి భక్తులు అధిక సంఖ్యలో పలు వాహనాల పై తరలివచ్చారు. నిజాంపట్నం లైట్ హాస్, పోర్టుకు అనుకుని ఉన్నఈ బీచ్ పర్యాటకులను కనువిందు చేస్తుంది. అంతేకాకుండా అహ్లాదకర ంగా ఉన్న ఈ బీచ్ లోకి వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. అధివారం దాదాపు గా 200 మంది పర్యాటకులు విచ్చేసినట్లు స్థానికులు తెలిపారు. ఇంకా మెరుగైన వసతులు కల్పిస్తే ఈ బీచ్ త్వరలోనే ప్రముఖ పర్యాటక కేంద్రం అవుతుందని విచ్చేసిన పర్యాటకులు తెలిపారు.



# హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ గుంటూరు

## -ముగిసిన 51వ రాష్ట్రస్థాయి మహిళా హ్యాండ్‌బాల్ పోటీలు

**బాపట్ల, నవంబర్13, ప్రభాతవార్త:** నూతనంగా ఎర్పడిన బాపట్ల జిల్లాలో తొలిసారిగా 51వ రాష్ట్రస్థాయి మహిళా హ్యాండ్‌బాల్ పోటీలునిర్వహించటంఅభినందనీయమని జిల్లా పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మూర్తి అన్నారు. స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాల్లో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న 51వ రాష్ట్రస్థాయి మహిళా హ్యాండ్ బాల్ పోటీలు అధివారంతో ముగిసాయి, ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మూర్తి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములనుసమానంగా తీసుకోవాలన్నారు. బాపట్ల జరిగిన మహిళా హ్యాండ్‌బాల్ పోటీల్లో గుంటూరు జిల్లా చాంపియన్‌షిప్, పచ్చిమగోదావరి జిల్లా జట్టు రన్నర్ స్థానం సాధించిందన్నారు. అదే విధంగా అనంతపురం జిల్లా జట్టు మూడో స్థానం సాధించిందన్నారు.. మరో ముఖ్య అతిది నీటిపారుదల శాఖ డీఈ ప్రసాదరావు మాట్లాడుతూ 14 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొనటం చాల సంతోదాయకమన్నారు. అనంతరం గెలుపుపోందిన క్రీడాటీమ్‌లకు కప్పులతో పాటు పదకాలు ప్రతిభ పత్రాలను అందజేసి అభినందించారు, ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీ సుబ్బారావు, హ్యాండ్‌బాల్‌సంఘం క్రీడా ప్రతినిదులు రాజారావు, చంద్రశేఖర్, కత్తి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న ఇళ్లు పేదల కన్నీళ్ళు

**బాపట్ల, నవంబర్13, ప్రభాతవార్త:**

జగనన్న కాలనీలో కనీస వసతులు లేవని కాని గృహాలు నిర్మించపోతే వెనక్కి తీసుకుంటామనటం బాధాకరం అని ఉమ్మడి గుంటూరు జనసేన పార్టీ జిల్లా సహాయకార్యదర్శి నామన వెంకట శివన్నారాయణ అన్నారు. జగనన్న ఇళ్లు పేదల కన్నీళ్లు అనే కార్యక్రమంలో బాగంగా అదివారం పట్టనంలోని ప్యాడిసన్ పేటలో గల జగనన్న కాలనీని జనసేనపార్టీ నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలో మోకాళ్ళలోతు నీళ్ళలో రోడ్డు, వాహనంలో రావడానికి తీవ్ర ఇబ్బంది కల్గుతుందన్నారు. 1888 ప్లాట్లు ఇక్కడ ఉంటే కనీసం 1000 ఇళ్లు మాత్రంకంప్లీట్ అయ్యాయ న్నారు. మిగిలినవి ఇవ్వలేదన్నారు. కంప్లీట్ అయినవారికి అవస్థలు వర్షం వస్తే వారి పిల్లలు స్కూల్‌కి వెళ్ళాలంటే బస్సులు రాని పరిస్థితి ఒకరోజు వెళ్తే ఒకరోజు వెళ్ళలేని పరిస్థితి నేలకొందన్నారు.

మంచినీటి సౌకర్యం లేదు, ఇంట్లో నుంచి బయటకు అడుగుపెట్టి అవకాశం లేదు అని అక్కడి బాదితులు వారికి వివరించారు. జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసీకుమారి మాట్లాడుతూ లే అవుట్‌ను పరిశీలించి అక్కడ కనీస మౌళిక వసతులు లేవు, రోడ్డు మంచినీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బ ంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీ కృష్ణ, మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్రబాబు, అంజనేష్, అరుమళ్ళ సుజిత్, గొగిణ అదిశేషు, ఇమ్మడిశెట్టి మురళీ, బడే అంకమ్మరావు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త

● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# ఘనంగా ప్రపంచ స్థాయి అఖండ భజన

**తెనాలి, నవంబర్ 13, ప్రభాత వార్త :** స్థానిక నాజరుపేట శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రపంచ స్థాయి అఖండ భజనలో భాగంగా శనివారం సాయంత్రం నుండి ఆదివారం సాయంత్రం వరకు 24గంటలు అఖండ భజనను నాజరుపేట బృందావనం మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ దంపతులు అఖండ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాజరుపేట సమితి కన్వీనర్ తిలక్ సుబ్బారావు, ప్రసాద్, గోపాలకృష్ణ, అంకేశ్వరరావు, ఝాన్సీ, పద్మ, అన్నపూర్ణ, కనకదుర్గ, కృష్ణప్రియ, చెంచులక్ష్మి, యూత్ సభ్యులు వైష్ణవ్, సాయి శంకర్, సత్యనారాయణ, మోహన్‌కుమార్, ఫణీంద్ర, తదితరులు సహాయ సహకారాలు అందించి తీర్థప్రసాదాల వితరణ చేశారు.



# సూర్యలంక తీరంలో పోటెత్తిన పర్యాటకులు,భక్తులు

**బావట్ల, నవంబర్13, ప్రభాతవార్త:** బాపట్ల సూర్యలంక సముద్రతీరం పర్యాటకులు, భక్తులతో జనసంద్రంగా మారింది. అదివారం సెలవు దినం కావడంతో సముద్రతీరం పర్యాటక జనంతో పోటెత్తింది, సుమారు లక్షల మందికి పైగా పర్యాటకులు, భక్తులు సూర్యలంక సముద్రతీరానికి చేరుకుని

-జనసంద్రంగా మారిన సూర్యలంక సముద్రతీరం
-పౌర్ణమికి నామమాత్రం అధివారం జనసంద్రం
-లక్షకు పైగా విచ్చేసిన భక్తజనులు,పర్యాటకులు
- కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు

తమ మొక్కులను తీర్చుకుని. సముద్రస్నానాలు అచరించారు. పర్యాటకులు అధిక సంఖ్యలో రావడం వలన రెండు కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రజలు తీరానికి వస్తూనే ఉన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలనుంచి పర్యాటకులు ఈ సముద్రతీరానికి విచ్చేశారు. పర్యాటకులతో సముద్రతీరం సందడిగా మారింది. ఈ నెల 8వ తేదిన పవిత్ర కార్తీక పౌర్ణమీ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వస్తారని అధికారులు అంచనా వేశారు. అయితే చంద్రగ్రహణం కారణంగా పౌర్ణమికి నామమాత్రంగా నే భక్తులు వచ్చారు. తెల్లవారు జామున నాల్గు గంటల నుంచే తీరంలో భక్తులు దీపారాధన చేసి సముద్రుడికి పూజలు నిర్వహించారు. ప్రతి అధివారం ఒక మోస్తరుగా ఉండే పర్యాటకులు ఈ అదివారం మాత్రం కిక్కిరిసిపోయారు. పవిత్రకార్తీక మాసం కావడంతో పాటు మరో వైపు భక్తులు కూడా పెద్ద ఎత్తున తీరానికి తరలి వచ్చారు. సముద్రతీరం వద్ద వాహనాలకు అనుమతి ఇవ్వకుండా రెండు కిలోమీటర్ల దూరంలోనే వాహనాలను నిలుపుదల చేశారు. కార్తీక మాసంలో రానున్న రెండు అదివారాలు కూడా భక్తులు, పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది, తీరంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా డిఎస్పీ అతిన శ్రీనివాసరావు



అద్వర్యంలో పట్టణ, రూరల్‌సిఐలు పి.కృష్ణయ్య, వేణుగోపాల్‌రెడ్డి, ఎసైలు వెంకట ప్రసాద్, శివయ్య, రాజశేఖర్, మెరైన్‌సిఐ సుబ్బారావు, తదితరులు పటిష్టమైన భద్రతా

# అంగరంగ వైభవంగా 'మన గోవాడ' వన సమారాధన

**తెనాలి, నవంబర్ 13, ప్రభాత వార్త :** తెనాలి డివిజన్ ప్రాంతాలలో నివశించే బంధు భక్త కోటి కార్తీక మాసంలో అందరూ ఒక చోట చేరి పుణ్య స్థలమైన దేవాదాయ ప్రాంగణాల్లో భగవంతునికి విశేష పూజలు నిర్వహించి, భక్తి పారవశ్యంలో అన్న ప్రసాద వితరణలు ఘనంగా జరుపుతున్నారని, ఆయా కార్యక్రమాలను కనులారా పరిశీలించిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త వెంపటి సత్యనారాయణ అన్నారు. స్థానిక మారీసుపేట చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థాన కళ్యాణ మంటపంలో తెనాలిలో మన గోవాడ వన సమారాధన ఎంతో ఘనంగా నిర్వహించారని, పావులూరి ట్రస్టు వ్యవస్థాపకులు పావులూరి శ్రీనివాసరావు, ఉప్పాల సాంబశివరావు, ఆలపాటి వీరకుమార్ తదితరులు పాల్గొని తమ భక్తి ప్రపత్తులను చాటుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇలాగే ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తే లోక కళ్యాణం జరుగుతుందని ఆయన అన్నారు.



# సేవారంగంలో బ్రాహ్మణ పరిషత్: ఎమ్మెల్యే 'అన్నాబత్తుని'

**తెనాలి, నవంబర్ 13, ప్రభాత వార్త :** తెనాలి పట్టణంలో బ్రాహ్మణ పరిషత్ పేద విద్యార్థులకు అందిస్తున్న సహాయ సహకారాలు అభినందించ విషయమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్తీక సమారాధన, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. విద్యార్థులకు మూడు లక్షల రూపాయలు స్కాలర్‌షిప్‌లు, పుస్తకాలు, అవసరమైన మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ స్వంత భవనం నిర్మించుకునేందుకు 15 రోజుల్లో బ్రాహ్మణ పరిషత్‌కు ధ్థలం కేటాయిస్తామన్నారు. పరిషత్ నేతలు ఎమ్మెల్యే శివకుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 5వేల మంది భక్తులు సమారాధనలో పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు వడ్లమూడి కోటయ్య చౌదరి చారిటీస్ ఆర్థిక సహాయం

**తెనాలి, నవంబర్ 13, ప్రభాత వార్త :** ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి వారికి ఇతోధికంగా సహాయపడుతున్నామని, ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ వడ్లమూడి గోవర్ధన్‌రావు అన్నారు. ఆదివారం తెనాలి ఎన్జీవోలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. గత 26సంవత్సరాల నుండి తమ సంస్థ పేద విద్యార్థులకు ఆర్థిక సమాయం అందిస్తూ వారిని ప్రోత్సహిస్తుందని, ప్రతిభ కలిగిన విద్యార్థులకు అందించే ఈ సహాయం వల్ల తమ విలువైన భవిష్యత్తుకు వారు బంగారు బాట వేసుకోవాలన్నారు. కార్యదర్శి పట్టణంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి భాను ప్రసాద్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడే విద్యార్థులకు ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రముఖ న్యాయవాది వడ్లమూడి కోటయ్య రాణించారని ఆయన స్థాపించిన ట్రస్టు ద్వారా పేద విద్యార్థులకు అండగా నిలవడం తెనాలికే గర్వకారణమన్నారు. 80మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు 13లక్షల50వేల రూపాయలు ఉపకార వేతనం అందించనున్నారు. అలాగే 365మంది విద్యార్థులకు 1007విద్యార్థులకు ఉపకార వేతనాల ద్వారా కోటి 48లక్షల రూపాయలు ఉపకార వేతనాలు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల భాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యం పరిరక్షింపబడుతుంది

## ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అద్యక్షుడు రామకృష్ణారెడ్డి

**కొల్లిపర, నవంబరు 13 ప్రభాతవార్త:**

ప్రజల యొక్క భాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యం పరిరక్షింపబడుతుందని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అద్యక్షుడు రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అత్తోటలో జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా మహాసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. కొండమడుగుల రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబాలు రానురాను తక్కువవుతున్నాయన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే సమిష్టిగా కృషి చేయాలన్నారు. యువత పెద్దల యొక్క అనుభవాన్ని ఉపయోగించుకుని సమాజానికి ఉపమోగపడాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం నాగార్జున ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక యొక్క ప్రయోజనం గురించి తెలియజేసారు. అనంతరం ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అద్యక్షుడుగా రావూరు శివకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా శీర్లలాల్‌చంద్, కోశాధికారిగా దివ్వెల పద్మావతి, జిల్లా ఉపాద్యక్షుడుగా భీమవరపు బ్రహ్మానందరెడ్డిని ఎన్నుకున్నారు.




# వైభవంగా శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం

**తెనాలి, నవంబర్ 13, ప్రభాతవార్త :** స్థానిక షరాప్ బజారులోని శ్రీ రమా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం సామూహిక శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి సంకీర్తన బృందం, సంకీర్తన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్రతంలో116మంది దంపతులు పాల్గొని భక్తి శ్రద్దలతో వ్రతాన్ని ఆచరించారు. ఆలయ వంశపారం పర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి, కిరణ్, సురేష్‌లు యాఙ్ఞికులు, ఎన్జీఎల్ రాఘురాం, అద్దేపల్లి హరికృష్ణలు వైదిక క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. తెలుగు పండితులు ములుకుట్ల విశ్వనాధశర్మ వ్రత విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో అవుతూ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో సామూహిక శ్రీ సత్యదేవ వ్రతాలను నిర్వహించడం జరిగిందన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ఎస్‌బి శివ, సంకీర్తన బృందం అధ్యక్షురాలు మూర్తి, అనురాధ, సేవా సమితి సభ్యులు మూర్తి, వెంకటేశ్వరరావు, గుడివాడ బాలకృష్ణ, మాజేటి వెంకటేష్, మాడపల్లి చంద్రశేఖర్, కె.రాజశేఖర్, పల్లపోతు మురళి, బచ్చు లీలా ప్రసాద్, ఏ.రమేష్, కె.రమణ, ఎం.సత్యప్రసాద్, ఎన్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆక్రమణలపై 'తెనాలి ఎమ్మెల్యే ఫోన్ ఇన్'లో ప్రజాఫిర్యాదుల వెల్లువ

**తెనాలి, నవంబర్ 13, ప్రభాత వార్త :** తెనాలి పట్టణంలో విపరీతంగా పెరిగిపోయిన ఆక్రమణల వల్ల ట్రాఫిక్ వెతలతో నరకాన్ని చవి చూస్తున్నామని, పట్టణ పౌరులు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆదివారం ప్రజా ఫిర్యాదులపై నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. తెనాలి పట్టణంలో ఆక్రమణలతో ఇరుకుగా మారిన రోడ్లపై పాదచారులు నడవాలన్నా, వాహనాలు నడిపించాలన్నా, ఎపుడు ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి కనపడుతుందని ప్రజలు ఫోన్లో ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. ఆక్రమణలు తొలగించటానికి కొంత సమయం కావాలని శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. తన తండ్రి అన్నాబత్తుని సత్యనారాయణ హయాంలో ఆక్రమణలను తొలగించడంతో నేటిదాకా ట్రాఫిక్ వెసులుబాటు లభించిందని, తాను ఇరుకు వీధుల్లో ఆక్రమణలు తొలగించాలంటే కోవిడ్ ఉధృతి వల్ల బ్రేక్ పడిందన్నారు. అసలే కరోనా వల్ల పౌరులపై మరింత భారం మోపగూడదనే ఉద్దేశ్యంతో తలపెట్టిన కార్యక్రమం వాయిదా వేయాల్సివచ్చిందన్నారు. చెంచుపేట ఉమేష్ చంద్రచౌక్ వద్ద స్కూల్ టైంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడవలసిందిగా ట్రాఫిక్ ఎస్సైని లైవ్‌లో ఫిర్యాదు దారునితో మాట్లాడించారు. అనంతరం పాండురంగపేటకు చెందిన ఓ పదేళ్ళ పాప తన సమస్యలపై మాట్లాడారు. తాను ప్రజా సమస్యలతో నిత్యం ఏ విధంగా నిబద్ధతతో జవాబుదారితనంతో మమేకమౌతున్నానో గమనించాలన్నారు. ఇంకా పలువురు అడిగిన ఇండ్ల స్థలాలు, పెన్షన్లు, తదితర సమస్యలపై పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.




# ఎన్టీఆర్ వ్యక్తిత్వం, రాజకీయ జీవితంపై చర్చ

**తెనాలి, నవంబర్ 13, ప్రభాత వార్త :** మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలిలో జరుగుతున్న ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రతి శని, ఆదివారాల్లో ఎన్టీఆర్ వ్యక్తిత్వంపై నటించిన సినిమాలపై ఆయన రాజకీయ జీవితంపై జరిగే చర్చా కార్యక్రమంలో ఆదివారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో ఘనంగా నిర్వహించి, అనంతరం ప్రముఖ కీ బోర్డు ప్లేయర్, స్థానిక కళాకారుడు సైదులును సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వక్త మైనేని రత్నప్రసాద్, ఎన్‌టిఆర్ అభ్యర్థి ఎంపిక, గెలిపించిన తీరు పాటించిన నయమాలు అనే అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో అయినాల మల్లేశ్వరరావు, కొర్రపాటి శ్రీనివాస్, మాదల కోటేశ్వరరావు, ఎన్టీఆర్ జగన్, రాఘవరావు, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, వెనిగళ్ళ శివప్రసాద్, డి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



# రాజధానిపై స్పష్టమైన నిర్ణయం ఇవ్వాలి

**తెనాలి, నవంబర్ 13, ప్రభాత వార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిపై స్పష్టత ఇవ్వాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విశాఖ సభలో రాష్ట్రానికి ఒదగపెట్టింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ తెనాలి ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు అన్నారు. ఆదివారం స్థానిక మారీసుపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలో మినహా కొత్తగా మోదీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. ఏదో రైల్వేజోన్‌కు అవి ఇచ్చాము, ఇవి ఇచ్చాము, ఇంకేదో రైలు వస్తుంది అని చెప్పి రాష్ట్ర ప్రయోజనాలను తుంగలో తొక్కారని అన్నారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ అమరావతి రాజధాని అని చెప్పారని, విశాఖను ప్రైవేటైజేషన్ చేయకుండా అడ్డుకుంటామని స్పష్టత ఇచ్చారని, కానీ బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి చెప్పే కల్లబొల్లి మాటలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి పూర్తి స్థాయిలో ప్రయోజనం చేకూరుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పొన్నూరు నాగసూర్యశశిధరరావు, మాదాల పూర్ణచంద్రరావు, పి.శివకుమార్, ఎస్.రామకృష్ణ, పి.స్టీవెన్‌బాబు, కె.వీరాస్వామి, బి.శ్రీను, ఎస్.సుబ్బారావు, ఎన్.మల్లిఖార్జునరావు తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా భట్రుపాలెంలో కార్తీక వనసమారాధన

**దాచేపల్లి,నవంబర్ 13, ప్రభాతవార్త:** మండలంలోని భట్రుపాలెం గ్రామంలోని అంబటి వారి ఇలవెల్పు అయిన శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి సన్నిధిలో అంటిటివారి కుటుంబసభ్యులు వారి ఆడపడుచులకు కార్తీక మాస వనసమారాధన కార్యాక్రమం ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. అంబటి ఇంటిపేరు వున్న వారందరిని సుదూర ప్రాంతాలవారికి తెలియ జేసి వారందరూ కలయికతో ఆనందమయంగా మారింది. ఈ



సందర్భంగా అంబటి వారి కుటుంబసభ్యులలో విద్యలోనూ రాజకీయంగా వైద్యపరంగా సేవలందించిన వారందరిని సన్మానించడం జరిగింది. అదేవిధంగా అందరికి తమ శక్తి కొలది సేవా కార్యాక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యాక్రమంలో అంబటి వారి మాజీ ఎంపిపిలు,సర్పంచ్‌లు,వార్డు కౌన్సిలర్లు తదితరులు అంబటివారి ఆడపడుచుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత గుండె జబ్బుల వైద్య శిబిరంకు విశేష స్పందన

**దాచేపల్లి,నవంబర్ 13, ప్రభాతవార్త:** నారాయణపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు గురజాల వారి సహకారంతో డివిసి హాస్పటల్ అండ్ రీసెర్చ్ వారిచే ఆదివారం ఉచిత గుండె జబ్బుల వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. ఈ ఉచిత గుండె జబ్బుల వైద్య శిబిరంలో ఉదయం 9గంటల నుండి ఈ శిబిరం



నిర్వహించారు. ఈ సందర్భంగా డా.చల్లగుండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ దాదాపు 300 మందికి గుండెకు సంబంధించిన అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరిగిందని,మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. రోగి స్తితిని బట్టి డివిసి హాస్పటల్‌కు ప్రిఫర్ చేసి అక్కడ కూడా అన్ని పరీక్షలు ఉచితంగా వైద్యసేవలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**దాచేపల్లి,నవంబర్ 13, ప్రభాతవార్త:** నవబర్ 14 నుండి జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు నిర్వహించనున్నట్లు స్దానిక గ్రంథాలయాధికారిణి కె.శివపార్వతి ఆదివారం తెలిపారు. ఈ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు సోమవారం నుండి ఆదివారం వరకు నిర్వహించనున్నట్లు ఈ ఏడు రోజులు పలు కార్యాక్రమాలు నిర్వహించనున్నట్లు సోమవారం బాలల దినోత్స వం వేడుకలు జరుపనున్నట్లు ఆమె తెలిపారు.

# ఆర్‌ఎంపీలకు అవగాహన సదస్సు

**అమరావతి, నవంబర్ 13 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్ నందు వైష్ణవి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వారిచే పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని ఆర్‌ఎంపిలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తిరుమల నరేష్ మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో అందరికీ అందుబాటులో విశేష అనుభవం కలిగిన వైద్య బృందంచే కార్పోరేట్ స్ధాయి వైద్యసేవలు వైష్ణవి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో లభించునని గుండె సంబంధించిన వైద్యసేవలు, జనరల్ మెడిసిన్ వైద్య సేవలు 24 గంటల ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్ డయాగ్నస్టిక్ ఫార్మసీ సౌకర్యం కలదని ఈ అవకాశాన్ని అవసరమైన ప్రజలు



వినియోగించుకునేందుకు ఆర్‌ఎంపీల సాయం ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు నిమ్మా విజయసాగర్‌బాబు, ఆర్‌ఎంపీల సంఘం అధ్యక్షులు పులుసు సత్యనారాయణ, సాంబశివరావు, నియోజకవర్గ పరిధిలోని ఆర్‌ఎంపీలు పాల్గొన్నారు.

# నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

**అచ్చంపేట, నవంబర్ 13 ప్రభాతవార్త :** 55వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్స వాలు జరుగుతాయని ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి బి.నాగరాజు ఆదివారం తెలిపారు. ప్రతి రోజు విద్యార్థులకు అనేక అంశాలపై పోటీలు నిర్వహిస్తామన్నారు. అందరూ పాల్గొని బహుమతులు గెలుచుకోవాలన్నారు. పోటీలు నిర్వహించే గంట ముందు విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. వివరాలకు : 9912544709 ను సంప్రదించాలన్నారు.

# అంతర్జాతీయ సదస్సుకు హాజరైన ప్రిన్సిపాల్ ప్రసాదరావు

**నరసరావుపేట, నవంబర్ 13 ప్రభాతవార్త :** ది ఫెడరేషన్ ఆఫ్ ఏషియన్ ఫార్మాసూటికల్ అసోసియేషన్ నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుకు ఎంఏఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు హాజరయ్యారు. మలేషియాలో జరుగుతున్న 28వ సదస్సులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సదస్సును విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి వస్తున్నట్లు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు తెలిపారు. ఫార్మసిస్టలు మెరుగైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను నిర్మించడంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్.శేషగిరిరావు ఈ సందర్భంగా తెలియజేశారు.

# ప్రముఖ న్యాయవాది సి.హెచ్.ఎల్.కాంతారావు మృతి

**నరసరావుపేట, నవంబర్ 13 ప్రభాతవార్త :** ప్రముఖ న్యాయవాది, కమ్యూనిస్ట్ నాయకులు సి.హెచ్.ఎల్.కాంతారావు కన్నుమూశారు. ఆయన గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడలో చికిత్స పొందుతున్నారు. 1931లో ఖమ్మం జిల్లాలో ఆయన జన్మించారు. హైదరాబాద్‌లో పాఠశాల విద్యను, మద్రాస్‌లో న్యాయ విద్యను అభ్యసించారు. అనంతరం నరసరావుపేటలో ఆయన స్థిరపడ్డారు. బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా, ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. ప్రముఖ కమ్యూనిస్ట్ నేత పుచ్చలపల్లి సుందరయ్య, చండ్ర రాజేశ్వరరావుల స్ఫూర్తితో కమ్యూనిస్టల ఉద్యమంలో కొనసాగారు. మంచి క్రిమినల్ న్యాయవాదిగా పేరు పొందారు. ఆయన కుమారుడు ప్రతాప్ న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. కోడలు గౌతమి వైద్యునిగా సేవలందిస్తున్నారు. ఆయన మృతిపట్ల తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీ, సిపిఐ, సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు సంతాపం తెలియజేశారు.



సి.హెచ్.ఎల్.కాంతా రావు (ఫైల్ ఫోటో)

# కోటప్పకొండ ఆలయ అన్న ప్రసాదానికి రూ.లక్షా 50 వేలు విరాళం

**నరసరావుపేట, నవంబర్ 13 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయానికి దాతలు రూ.1.50లక్షల 118లను విరాళంగా అందించినట్లు ఆలయ ఈఓ వేమూరి గోపి ఆదివారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల కొరకు నిర్వహిస్తున్న అన్నదానానికి ఏలూరు జిల్లాకు చెందిన పి.నాగేశ్వరరావు కుటుంబసభ్యులు రూ.లక్షా 116లను, కందుకూరుకు చెందిన గోసు శివయ్య - వరలక్ష్మి, తనుశ్రీలు రూ.25వేలను, శివయ్య - వరలక్ష్మి, కృష్ణచైతన్యలు రూ.25వేలను విరాళంగా అందించారు.




స్వామివారి అన్నప్రసాదానికి విరాళం ఇచ్చిన దాతలకు స్వామివారి చిత్రపటాలు, ప్రసాదాలను ఆలయ ఈఓ వేమూరి గోపి అందజేశారు. అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ నాగిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ఘనంగా కార్తీక వన సమారాధన కార్యక్రమాలు

**నరసరావుపేట, నవంబర్ 13 ప్రభాతవార్త :**
**పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ...**

పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎస్ఎస్ఎన్ కళాశాల మైదానంలో కార్తీక వనసమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణభగవానునికి, వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కపలవాయి విజయ్‌కుమార్ , మిట్టపల్లి రమేష్, ప్రవల్లిక సత్యం, పలువురు ప్రముఖులు పాల్గొని విజయవంతం



చేశారు. ఆర్యవైశ్యుల సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. వారికి ఎల్లప్పుడు అండగా ఉంటామని పేర్కొన్నారు.

**బొందిలి సేవా సంఘం ఆధ్వర్యంలో...**బొందిలి సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక సరస్వతీ శిశుమందిర్‌లో కార్తీక వనసమారాధన ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గోపిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొందిలి సంఘీయుల సేవలను సమాజం ఎప్పుడు గుర్తు పెట్టుకుంటుందన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పోరేషన్ ఛైర్మన్ కిషోర్‌సింగ్, రాష్ట్ర అధ్యక్షులు నెల్లూరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి మోహన్‌సింగ్, బాలాజీ, శ్రీనివాససింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహాన్ని అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి

**నకరికల్లు, నవంబర్ 13 ప్రభాతవార్త :** ఎన్టీఆర్ విగ్రహాన్ని అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలనిపల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపిపి నాగోతు శౌరయ్య అన్నారు. ఆదివారం ఆయనతన కార్యాలయంలో మాట్లాడారు. పెదకాకాని మండలం ఉప్పలపాడు గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి చెప్పులు ఉంచటం దారుణమని తెలిపారు. ఎన్టీఆర్ రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీని స్దాపించి, ఆరు నెలల కాలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసారని గుర్తు చేసారు. తెలుగు సినీ రంగంలో ఆయన స్దానం ఉన్నతమైందన్నారు. ముఖ్యమంత్రిగా పాలనలో ఎన్నో విప్లవాత్మక కార్యక్రమాలు ప్రజల కోసం చేసారని ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ అసమర్ధత వలనే ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నట్లు విమర్శించారు. తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహానీయులకు భవిష్యత్‌లో ఇటువంటి అవమానం చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతుశౌరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# స్విమ్మింగ్ ఫూల్‌ను ప్రారంభించిన కలెక్టర్

**నరసరావుపేట, నవంబర్ 13 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ ఫూల్‌ను ఆదివారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, కమిటీ సభ్యులు బత్తుల మురళి, వక్కలగడ్డ కోటేశ్వరరావు, భవన్నారాయణ, అప్పారావు, ఎన్‌సిసి కెప్టెన్ రాజు, ప్రిన్సిపాల్ మల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ సుధీర్ పాల్గొన్నారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి కోచ్ సురేష్ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ ఫూల్ నిర్వహించడం సంతోషమన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి స్విమ్మింగ్ ఫూల్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# జనసేన ఆధ్వర్యంలో పమిడిపాడు గ్రామంలో కాలనీ సందర్శన

**నరసరావుపేట, నవంబర్ 13 ప్రభాతవార్త :** మండలంలోని పమిడిపాడు గ్రామంలో ఆదివారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ నాయకత్వంలో జగనన్న కాలనీని పరిశీలించారు.



ఈ సందర్భంగా సయ్యద్ జిలానీతో పాటు పార్టీ నాయకులు జి.వి.ఎస్.ప్రసాద్, గుప్తా శ్రీకాంత్, అద్దేపల్లి ఆనంద్, షేక్.అష్రూఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిలానీ మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఎటువంటి సౌకర్యాలు లేవన్నారు. ములకలూరు గ్రామానికి సంబంధం లేకుండా రోడ్డు మార్గం లేనిచోట ఇళ్ళ స్థలాలు ఇచ్చారన్నారు. గ్రామానికి ఎంతో దూరంలో కాలనీ ఏర్పాటు చేయడం లబ్ధిదారులకు సౌకర్యంగా లేదన్నారు. ప్రభుత్వ స్థలాల కొనుగోళ్ళలో వేల కోట్లు భూ కుంభకోణం జరిగిందని ఈ సందర్భంగా జిలానీ విమర్శించారు.

# విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలి

## విద్యార్థికి రూ. 10వేలు స్కాలర్‌షిప్ అందజేత

**బొల్లాపల్లి,నవంబర్13,ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ఉన్నత విద్యను అభ్యసించి సమాజ సేవలో భాగస్తులు కావాలని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. నీట్‌లో 458 మార్కులు సాధించిన గుంటూరు మెడికల్ కాలేజిలో సీటు సాధించిన మండలంలోని రాజానాయక్ తండా గ్రామానికి చెందిన విద్యార్థి జరపల్ అశ్వనిని అభినందించారు. శివశక్తి లీలా



అంజన్ ఫౌండేషన్ తరుపున రూ. 10వేలు స్కాలర్‌షిప్‌ను అందజేసి విద్యలో మరింత రాణించాలని ప్రోత్స హించారు. కార్యక్రమంలో మండల నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, పెసల వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేదలు,యాచకులకు రగ్గులు పంపిణీ

**వినుకొండ,నవంబర్13,ప్రభాతవార్త:** పేదలు, నిరుపేదలకు సహాయం చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని ప్రతి ఒక్కరు దాతృహృదయంతో తోటి వారికి సహాయపడాలని సేవా తత్పరులు పుర ప్రముఖులు ఎల్ఐసి కోటేశ్వరరావు వ్యాఖ్యానించారు. స్థానిక ఆర్టిసి బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న జీవాలయం చర్చి ఆవరణలో



పేదలు, యాచకులకు ఉచితంగా రగ్గులు, దుస్తులు పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చర్చి ఫాదర్ ప్రసాద్ పాల్గొన్నారు. ఎల్ఐసి కోటేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలన్న ఆకాంక్షతో తన తల్లి సన్నేగంటి హనుమాయమ్మ పేరు మీదుగా తన సంపాదన నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు అందులో భాగంగా రగ్గులు, దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు కుటుంబసభ్యులు, చర్చి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ సేవలు అభినందనీయం

**సత్తెనపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త :** పేదల ఆరోగ్యం పట్ల రోటరీక్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంపిటిసి సభ్యురాలు నిత్య ప్రియదర్శినిధర్మరాజు అన్నారు. రోటరీక్లబ్ సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్ కంజ్యూమర్ రైస్ ప్రొటెక్షన్ ఫోరం పల్నాడు జిల్లాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా హాస్పటల్ సత్తెనపల్లి వారి సహకారంతో పట్టణంలోని వావిలాలనగర్ పాఠశాలలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రియదర్శినిధర్మరాజు మాట్లాడుతూ రోటరీక్లబ్ ద్వారా పేదలకు ఉచితంగా ఆరోగ్యసేవలు అందించి మందులను కూడా ఉచితంగా అందజేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మనీషావర్మ రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ జిల్లా సమన్వయకర్త బెల్లంకొండ నాగసాయిప్రసాద్, అధ్యక్షులు పాయసం మహేష్‌బాబు, కార్యదర్శి షేక్.మహబూబ్‌సుభాని, కోశాధికారి స్వామినాధన్ బాలసుబ్రహ్మణ్యం, ఏపి కంజ్యూమర్ రైస్ సభ్యులు వెంకటేష్, కమలాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# జన సేవాసమితి ఆధ్వర్యంలో వన సమారాధన

**సత్తెనపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త :** కార్తీక మాసాన్ని పురస్కరించుకొని రెడ్డి జన సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధనను అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా ప్రత్యేకంగా జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం



లో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని వన సమారాధనను విజయవంతం చేశారు.

# జగనన్న కాలనీ గృహ నిర్మాణానికి శంకుస్థాపన

**పెదకూరపాడు, నవంబర్ 13 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ముస్లిం మైనార్టీలకు సంబంధించిన లేఔట్‌లో జగనన్న కాలనీ గృహ నిర్మాణానికి మొట్టమొదటి నిర్మాణం చేపట్టిన లబ్దిదారుని శంఖుస్థాపనకు పెదకూరపాడు ఎంపిటిసి -2 పఠాన్ గౌస్య బాజీలు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో పార్టీలకతీతంగా ఇళ్ళ స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. ముస్లిం మైనార్టీలో మొట్టమొదటి నిర్మాణం చేపడుతున్న లబ్దిదారు తెదేపా పార్టీకి చెందిన బాబు సాహెబ్ అని అన్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సూచనలతో స్దానిక నాయకులు పార్టీలకు అతీతంగా పని చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాలకు తోడుగా నిలుస్తున్నారనేది నగ్న సత్యం అని గౌస్యబాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నల్లపాటి యోహాను, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మస్తాన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికలు జాగరుకతతో మెలగాలి

**సత్తెనపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త :** మైనర్ బాలికలు నూతన వ్యక్తుల పరిచయాల పట్ల జాగరుకతతో మెలగాలని సత్తెనపల్లి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి డి.నాగ వెంకట లక్ష్మి అన్నారు. పట్టణంలోని కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయంలో ఆదివారం మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. సదస్సులో పాల్గొన్న న్యాయమూర్తి వెంకటలక్ష్మి మాట్లాడుతూ బాలికలు అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, బాల్య వివాహాలు చట్ట వ్యతిరేకమైనవని అన్నారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలోని వసతులను, సౌకర్యాల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. కార్య క్రమంలో ఏజిపి షేక్.బాజీ, న్యాయవాదులు లక్ష్మి కోటేశ్వరరావు, అమర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాక్షస పాలన అంతానికి ప్రజలు నాంది పలకాలి

**వినుకొండ,నవంబర్13,ప్రభాతవార్త:** వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ముఖ్యంగా పేదలు, నిరుపేదలపై ఎక్కడా లేని విధంగా పన్ను భారం మోపి అడ్డగోలుగా దోచుకుంటున్నారని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 2వ వార్డు సీతయ్యనగర్ పరిధిలో బాదుడే-బాదుడు కార్యక్రమం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జీ.వీ ఆంజనేయులుకు ఆ వార్డు ప్రజలు, పుర ప్రజలు పూలమాలలు, శాలువాలతో గొప్ప స్వాగతం పలికారు. వార్డులోని ప్రతి వీధికి,ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరినీ పలకరించిన జీ.వీ వారి కష్టాలు, బాధలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందడం లేదని, పింఛన్లు పంపిణీ చేయడం లేదని, నిత్యవసర ధరల పెంపుతో బ్రతకలేక పోతున్నామని ఇలా వార్డులోని కొందరు జీ.వీకి తమ గోడు చెప్పుకున్నారు. ఫ్యాన్‌కు ఓటు వేసిన పాపానికి కరెంటు బిల్లులు షాక్ కొట్టే విధంగా వస్తున్నాయన్నారు. జీ.వీ మాట్లాడుతూ ప్రజల బాధలు, ఇబ్బందులు ఈ ప్రభుత్వానికి అస్సలు పట్టడం లేదన్నారు. విచ్చల విడిగా మద్యం అక్రమ రవాణా, ఇసుక, రేషన్ బియ్యం, భూ దందాలతో రాక్షస పాలన చేస్తున్నారని విమర్శించారు. పట్టణంలోని వార్డులో అనేక సమస్యలు ఉన్నా మున్సిపల్ అధికారులకు, పాలకవర్గానికి పట్టడం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా తన స్వార్థం కోసం మునిసిపల్ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు ఇస్తున్నామని చెప్పడం తప్ప వాస్తవ పరిస్థితులు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయన్నారు. ఫ్యాన్‌కు ఓటు వేస్తానంటేనే పథకాలు ఇస్తున్నారని లేదంటే ఇవ్వడం లేదని చెప్పారు. వైకాపా పాలనలో రాష్ట్రం పూర్తిగా దివాళా తీసిందన్నారు. పేదలకు ఇల్లు ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. నియోజకవర్గంలో మూడేన్నరేళ్ళుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. టీడీపీ హయాంలో వచ్చిన నిధులతోనే పనులు చేస్తున్నారని చెప్పారు. రాక్షస పాలన అంతానికి ప్రజలు నాంది పలకాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పి.వి సురేష్‌బాబు, పత్తి పూర్ణ, షమీమ్, ఆయుబ్‌ఖాన్, దాసయ్య, కరిముల్లా, సుంకర శ్రీనివాసరావు, కౌన్సిలర్ లింగమూర్తి, ఆదిరాములు, కర్నాటి వెంకటరెడ్డి, గట్టుపల్లి శ్రీనివాసరావు, పువ్వాడ కృష్ణ, రాంబాబు, దస్తగిరి, వీరగంధం ప్రసాద్, వెంకటసాయి, కనికరపు శ్రీనివాసరావు, మురళీకృష్ణ, నాగార్జున, బొట్లగుంట లక్ష్మి, మంగమూరి రాధ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**అన్ని వర్గాలకు తీవ్ర అన్యాయం చేశారు**
**ఎమ్మెల్యే బొల్లాకు ప్రజల బాధలు పట్టవు**
**వైకాపాకు ఓటు వేస్తానంటేనే పథకాలు**
**మున్సిపల్ నిధులు దుర్వినియోగం**
**పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ పిలుపు**



# పార్టీకి సిద్ధంగా ఉండండి..

మెగాస్టార్ చిరంజీవి మెగామాస్ కమర్సియల్ ఎంటర్‌టైనర్ , వాల్తేరు వీరయ్యయ. బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతోంది. ఈచిత్రంలో పవర్‌ఫుల్ పాత్రలోమాస్ మహారాజా రవితేజ కన్పించబోతున్నారు.. ఇద్దరు స్టార్ట్‌ను కలిసి తెరపై చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వాల్తేరు వీరయ్య నుంచి అప్‌డేట్ వచ్చింది. ఈచిత్రం ఫస్ట్‌సింగిల్ ఈ వారంలోనే విడుదల కాబోతోంది.. రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ ఫస్ట్‌సింగిల్ గురించి ట్వీట్ చేశారు.




ఇపుడే వాల్తేరు వీరయ్య ఫసస్ట సాంగ్‌ను చూశాను. మెగాస్టార్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మైండ్ బ్లోయింగ్ . ఫస్ట్‌సింగిల్ ఈ వారమే విడుదల అవుతుంది.. పార్టీకి సిద్ధంగా ఉండండి.. ఎందుకంటే ఇది బాస్ పార్టీ అని ట్వీట్ చేశారు. వాల్తేరు వీరయ్యలో మెగాస్టార్ చిరంజీవి, గ్లామరస్ క్వీన్ ఊర్వశి రౌతేలా పై ఓ భారీ సెట్‌లో స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించారు. స్టార్‌కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ ఈ పాట కు కొరియోగ్రఫీ చేశారు. ఇదే పాటనుఈ వారం విడుదల చేస్తున్నారు మేకర్స్.. ఈచిత్రంలో చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ పై నవీన్ యెర్నేని , వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మించగా, జికె మోహన్ సహనిర్మాత.2023 సంక్రాంతికి ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# మారేడుమిలిల్లో టీజర్ విడుదల

వెర్సటైల్ హీరో అల్లరి నరేష్ నటించిన తాజా చిత్రం 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' . ఈనెల 25న థియేటర్లలో విడుదల కానుంది.. ఏఆర్ మోహన్ దర్శకత్వం వహిస్తు న్నారు. ఈచిత్రాన్ని జీస్టూడియోస్‌తో కలసి హాస్యమూవీస్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌న గిరిజన ప్రాంతమైన మారేడుమిల్లిలో విడుదల చేశారు. రెండు నిమిషాల నిడివి గల ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. యూనిక్ కంటెంట్‌తోపాటు మారేడుమిల్లి యాక్షన్ ఎపిసోడ్స్ విజువల్ ట్రీట్‌గా ఉన్నాయి. ఈచిత్రంలో అల్లరి నరేష్ గిరిజన



ప్రాంతమైన మారేడుమిల్లిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ అధికారిగా ఇంటెన్స్ పాత్రలో నటించారు. ఇంకో నాలుగు రోజుల్లో ఎలక్షన్ మీ ఊర్లో జరగబోతున్నాయి. అని ఎన్నికల అధికారిగా నరేష్ చెప్పిన డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభ మవుతుంది.. తర్వాత మారేడుమిల్లి ప్రజానీకం.. అక్కడి పాత్రలు ఒక్కొక్కటిగా పరిచయం ఆసక్తికరంగా ఉంది. ఇందులో అల్లరి నరేష్ తనపాత్రలో స్ట్రాంగ్ ఇంపాక్ట్‌ను క్రియేట్ చేశారు. టేకింగ్ అద్భుతంగా ఉంది.. శ్రీచరణ్ పాకాల నేపథ్య సంగీతం బ్రిలియంట్‌గా ఉంది. ట్రైలర్‌సినిమాపై ఆసక్తి మరింతగా పెంచింది.

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ



యంగ్ హీరో నిఖిల్ నటించిన కార్తికేయ2 (హిందీ వెర్షన్) వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గురించి వెల్లడించటం జరిగింది.. ఈచిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రం తెలుగు వెర్షన్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ అయ్యింది.. తాజా సమాచారం ప్రకారం,, వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఈనెల 20న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగు ఛానల్‌లో ప్రసారం కానుం ది.. హిందీ వెర్షన్ ఈనెల 27న జీ సినిమాలో ప్రీమియర్‌ను ప్రదర్శించ నుంది.. అనుపమ్ ఖేర్, హర్ష చెముడు, ఆదిత్య మీనన్, శ్రీనివాసరెడ్డి కీలక పాత్రల్లో నటించారు. ఈచిత్రాన్ని పీపుల్ మీడి యా ఫ్యాక్టరీఅభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్‌పై సంయు క్తంగా నిర్మించారు. చందు మెండేటి దర్శకత్వం వహించిన ఈచిత్రానికి కాలభైరవ సంగీతం సమ కూర్చారు.



# రెండు చోట్లా వరుస ఆఫర్లు

బాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే ఇటీవల సోషల్ మీడియా లో చేస్తున్న సందడి అంతా ఇంతా కాదు.. సినిమాలతో ఎంత బిజీగాఉన్నప్పటికీ తన ఫొటోషూట్స్‌తో అభి మానులను అలరిస్తోంది. ఇదిలా ఉండగా తన కాలికి గాయం కారణంగా కొన్నాళ్లుగా సోషల్ మీడియాకు దూరంగా ఉన్న ఈ భామ షూటింగ్స్ ను క్యాన్సిల్ చేసి ఎంచక్కా ఇంట్లో ఉంటోంది.. తన హెల్త్‌గురించి అప్‌డేట్స్ ఇస్తూ ఫ్యాన్స్‌కు టచ్‌లో ఉంటోంది.. ఇపుడు అపుడపుడ్పుడు మేకప్‌లెస్ స్టిల్స్‌ను పోస్ట్‌చేస్తోంది.. అయితే కాలి నొప్పి తగ్గింది కాబోలు.. అందుకే లేటెస్ట్‌గా ఓ ఫొటోషూట్‌చేసింది అమ్మడు. గ్లామర్‌షో కంటే తన ఓ కళ్లతో కొన్ని కోట్ల హృదయాలను గుచ్చేసిందీ భామ.. స్కిన్‌షోతో మెప్పిస్తూ సోషల్ మీడియా లో ఆ డోస్‌ను మరించి పెంచేసింది.. పూజా పోస్ట్‌చేసిన తాజా ఫొటోలతో ఫాలోవర్స్ ఫెస్టివల్ చేసుకుంటున్నారనేచెప్పాలి.. లేటెస్ట్‌గా మరో క్రేజీ ఫొటోషూట్‌ను పోస్ట్‌చేసింది.. లైట్ క్రీం కలర్ డ్రెస్‌లో వీపు భాగం చూపిస్తూ ఓరగా చూస్తూ కన్పించింది.. కెరీర్ విషయాని కొస్తే.. సూపర్‌స్టార్ మహేష్‌బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌మూవీలో హీరో యిన్‌గా అవకాశం అందు కుంది.. అంతేకాకుండా పవన్‌కల్యాణ్, హరీష్‌శంకర్ కాంబో మూవీని కూడ చేయ నున్నారు.. మహేష్ మూవీతో ఈ నెలాఖరులో పూజా కూడ జాయిన్ అవ్వనుందని తెలి సింది.. బాలీ వుడ్‌లో కిస్‌కా బాయ్ కిసికి జాన్ సినిమాలో నటిస్తోంది. ఈసినిమాలో సల్మాన్‌కు జోడీగా అమ్మడు డాన్స్ అందుకుంది. తెలుగులో వరుస ఆఫర్లు అందుకుంటున్న ఈ భామ హిందీలో కూడ క్రేజీ ఆఫర్స్‌ను చేజిక్కించుకుంటోంది.

# 'హిడింబ' చిత్రీకరణ పూర్తి

యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో అశ్విన్, వైవిధ్యమైన సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్నారు. ప్రస్తుతం అశ్విన్ హీరోగా తెరకెక్కుతున్న డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్ 'హిడింబ'.. అనీల్ కన్నెగంటి దర్శకత్వంలో శ్రీ విఘ్నేశ్ కార్తీక్ సినిమాస్ బ్యానర్‌పై శ్రీధర్ గంగపట్నం ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. నందితా శ్వేత హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రం తాజాగా షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ఫస్ట్‌లుక్, టీజర్‌కు



మంచి స్పందన వచ్చింది.. హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్సులు ఆడియెన్స్‌ను థ్రిల్ చేశాయి.. ఒకషాకింగ్ పాయింట్‌తో బ్రాండ్ న్యూ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం కోసం అశ్విన్ సరికొత్తగా మేకోవర్ అయ్యారు.. మకరంద్ దేశ్ పాండే, సిజ్జు, రాజీవ్ కనకాల, శ్రీనివాసరెడ్డి, శుభలేఖ సుధాకర్, రఘు కుంచె, ఇతర కీలకపాత్రలు పోషిస్తుననఆనరు. ఈచిత్రానికి వికాస్ బడిపా సంగీతం అందిస్తున్నారు.



# బెస్ట్ కపుల్.. రెడీ..

వన్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై పార్దురెడ్డి నిర్మాతగా జయంత్ వదాలి. శగ్న శ్రీ చలాకీ చంటి, ఇమ్మాన్యుయేల్ తదితరులు తెరకెక్కిన చిత్రం బెస్ట్‌కపుల్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ మూవీ నవంబర్ 18న థియేటర్లలో విడుదల కానుంది.. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించనుంది.. చిత్రయూనిట్ చెబుతున్నారు.. కంటెంట్ కొత్తగా ఉంటే ప్రేక్షకులు తప్పకుండా సినిమాను ఆదరిస్తున్నారు.. అదే కోవలో మా బెస్ట్‌కపుల్ సినిమా విజయం సాధిస్తుందని నిర్మాత పార్థు రెడ్డి తెలిపారు.. భార్య,భర్తల మధ్య జరిగే సంభా షణలు గొడవలు, ప్రేమాభిమానాలు ఇలా అన్నీ ఈసినిమాలో పొందుపరచటం జరిగిందన్నారు. అందరికీ కనెక్ట్ అయ్యే ఎలిమెంట్స్ బెస్ట్‌కపుల్ మూవీలో ఉన్నాయని డైరెక్టర్ గణేష్ దోరాల అన్నారు.

# ఆర్‌సి 15 అప్‌డేట్‌తో ఫ్యాన్స్‌కు ఊరట..

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ ఇపుడు తన తదుపరి చిత్రం ఆర్‌సి 15 కొత్త షెడ్యూల్‌ను స్టార్ట్‌చేయటానికి రెడీ అవుతున్నారు. ఈ షెడ్యూల్ మొత్తం న్యూజిలాండ్‌లోప్లాన్‌చేశారు. ఈనేపథ్యం లో చరణ్ సోమవారంన్యూజిలాండ్‌కు బయలుదేరుతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయన ఢిల్లీలో జరిగిన కార్య క్రమంలో పేర్కొన్నారు. అంతే కాకుండా సినిమా అప్‌డేట్స్ విషయంలో తనను ఎవరూ ఇబ్బంది పెట్టొద్దని ఆ భార మంతా దర్శకుడు శంకర్‌పై ఉంచారు. సినిమాకు సంబంధించి అన్ని విషయా లను శంకర్ చూసుకుంటు న్నారని, ఏదైనా ఆయన్నే అడగాలని అన్నారు. ఈ నేపథ్యంలో తాజా అప్‌డేట్ అభిమానుల కు కొంత వరకు ఊరట నిచ్చింది.. కాగా కొన్ని రోజులుగా ఈసినిమా గురించి ఎలాంటి అప్‌డేట్స్ లేకపోవటంతో అభిమానులు ఒకింత నిరాశతో ఉన్నారు. కాగా తాజాగా ఆయన ఇచ్చిన అప్‌డేట్ ఒకింత ఊరట కల్గించింది..



# తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ప్రకటన

తెలుగు చలనచిత్రాల పెరిగిన నిర్మాణ వ్యయం దృష్టిలోపెట్టుకుని, నిర్మాత శ్రేయస్సు కోరి తెలుగు సినిమాను కాపాడుకుందామనే లక్ష్యంతో తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి ఇటీవల అత్యవసర సమావేశం నిర్వహించారు. సంక్రాంతి, దసరా పండుగలకు స్ట్రెయిట్ తెలుగు సినిమా లకు మాత్రమే థియేటర్లు ఇవ్వాలని నిర్ణయించారు.. ఈ విషయమై ప్రముఖ నిర్మాత , ఛాంబర్ ప్రస్తుత వైస్ ప్రెసిడెంట్ దిల్‌రాజు 2019లో మీడియా ద్వారా స్ట్రెయిట్ చిత్రాలు ఉండగా డబ్బింగ్ సినిమాలకు థియేటర్లు ఎలా ఇస్తాం.. అని ఘాటుగా వ్యాఖ్యలు చేసి ఆ ప్రకారమే స్ట్రెయిట్ చిత్రాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ మిగిలిన వాటిని డబ్బింగ్ సినిమాలకు కేటాయించాలని తెలియజేయటం జరిగిందని ప్రకటన వెలువరించారు.. కాబట్టి ఈ నిర్ణయాన్ని విధిగా అమలు పరచాలని తెలుగు చిత్ర పరిశ్రమను కాపాడుకుంటూ స్ట్రెయిట్‌గా తీసిన తెలుగు చిత్రాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ మిగిలిన వాటిని మాత్రమే డబ్బింగ్ సినిమాలకు సంక్రాంతి, పండుగల్లో కేటాయించాలని తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి సినిమా ఎగ్జిబిటర్స్( ప్రదర్శకులు)ను కోరుతున్నామని గౌరవ కార్యదర్శులు టి.ప్రసన్నకుమార్, మోహన్ వడ్లపట్ల ఒక ప్రకటన చేశారు.

# దుల్కర్ మూవీలో ఐటమ్ సాంగ్



విభిన్న చిత్రాలతో హీరోగా తనకుంటూ ప్రత్యే కతను చాటుకుంటున్న హీరోల్లో దుల్కర్ సల్మాన్ కూడ ఉన్నారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో వరుస విజయా లను ఆయన అందుకున్న సంగతి తెలి సిందే. తెలుగులో సీతారామమ్ మూవీతో బ్లాక్‌బస్టర్ అందుకున్నారు.. తదుపరి మూవీలో సైకో పాత్రలో నటించిన సం చలనం సృష్టించారాయన. చుప్: రివేంజ్ ఆఫ్ ది ఆర్టిస్ట్ .. బాలీవుడ్ ప్రామిసింగ్ డైరెక్టర్ ఆర్.బాల్కి ఈచిత్రాన్ని తెరకెక్కిం చారు. ఈమూవీ అక్కడ కూడ మంచి విజయం అందుకుంది. వరుస సక్సెస్‌ల తర్వాత టాలెంటెడ్ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తున్న మలయాళ మూవీ 'కింగ్ ఆఫ్ కోతా'.. మలయాళ చిత్ర పరిశ్రమలో సీనియర్ డైరెక్టర్‌గా మంచి పేరొందిన జోషీ తనయుడు దుల్కర్ స్నేహితుడు అభిలాష్ జోషీ ఈ మూవీ ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. జీస్టూడియోస్‌తో కలిసి హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తూ ఈ మూవీని స్వీయ నిర్మాణ సంస్థ వే ఫేరర్ ఫిలింస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. ఇందులో హీరోయిన్‌గా ఐశ్వర్యలక్ష్మి నటిస్తోంది.. తాజాగా ఈచిత్రానికి సంబంధించి మేకర్స్ చేసిన పోస్ట్ సినిమాపై అంచనాలను పెంచేసింది.. ఈ మూవీ కోసం రితికా సింగ్ తొలిసారి ఐటమ్ సాంగ్‌లో కన్పించనుంది..

# 'సీతారామపురంలో ఒక ప్రేమజంట'

శ్రీ ధనలక్ష్మీ మూవీస్ పతాకంపై బీసు చందర్‌గౌడ్‌నిర్మిస్తున్న ప్రేమకథా చిత్రం సీతారామ పురంలో ఒక ప్రేమ జంట.. ప్రపంచ వ్యాప్తంగా ఈనెల 18న అత్యధిక థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది.. ఎం. వినయ్‌బాబు దర్శకత్వంలో రణధీర్, నందినీ హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ భారీ బడ్జెట్ చిత్రం అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుని ఈనెల 18న విడుదల కానుంది. ఈసందర్భంగా ఆదివారం ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహిం చారు. మాజీ ఎమ్మెల్యేమోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ, ఏవిధమైన సినిమా నేపథ్యం లేకుండా ఈచిత్ర నిర్మాత తన కుమారుడిని హీరోగా పరిచయంచేస్తూ ఈచిత్రాన్ని నిర్మించే ధైర్యం చేయటం గొప్పవిషయం అన్నారు. హీరో రణధీర్‌కు మంచి హీరోగా ఎదగటానికి



అన్ని క్వాలిటీస్ ఉన్నాయ న్నారు. పాటలు, ట్రైలర్స్ టైటిల్ ఆకట్టుకునేలా ఉన్నాయన్నారు. ఈసినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. తెలుగు ఫిలిం ఛాంబర్ సెక్రటరీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, రైతు కుటుం బం నుంచి వస్తున్న రణధీర్ కూడ హీరోగా తెలుగు ఇండస్ట్రీలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకుం టున్నానని అన్నారు. ఈ చిత్రం చాలా బాగా వచ్చిం దని, ముఖ్యంగా క్లైమాక్స్ సినిమాకు ప్రాణం అన్నారు. దర్శక, నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా ఈసినిమాను అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు. దర్శకుడు ఎం. వినయ్ బాబు, నిర్మాత బీసు చందర్ గౌడ్, హీరో రణధీప్, హీరోయిన్ నందిని, తుమ్మల పల్లి రామసత్య నారాయణ, ప్రముఖ దర్శకుడు వివిఎస్ ఆదిత్య, దర్శకుడు చంద్ర మహేష్, నటుడు, దర్శకుల సంఘం అధ్యక్షుడు వై. కాశీవిశ్వనాథ్, నటుడు అమిత్ క్రిష్, జయంత్ గౌడ్ పాల్గొన్నారు.

# ఒక్కరోజులోనే రూ.32కోట్ల బంగారం సీజ్



## ముంబయి ఎయిర్‌పోర్టులో 61 కిలోల బంగారం స్వాధీనం

**ముంబయి, నవంబరు 13:** ముంబయి ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు సుమారు 61 కిలోల బంగారాన్ని ఒక్కరోజులోనే స్వాధీనంచేసుకున్నారు. ఈ మొత్తం విలువ 32 కోట్లరూపాయలవరకూ ఉంటుందని అంచనా. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో విదేశాలనుంచి వస్తున్న ప్రయాణీకులనుంచి ఈ మొత్తం స్వాధీనంచేసుకున్నారు. ఒక్కరోజులో ఇంతభారీ మొత్తంలో బంగారం పట్టుబడటం ఇదే మొదటిసారి. ఏడుగురుప్రయాణీకుల నుంచి ఈ బంగారం స్వాధీనంచేసుకున్నారు. ఈఏడుగురు పురుషులు, ఇద్దరు మహిళలను ఇందుకు సంబంధించి అరెస్టుచేసినట్లు కస్టమ్స్ అధికారులు తెలిపారు. నలుగురు భారతీయులు టాంజానియానుంచి తిరిగి వస్తూ కిలో బరువైన బంగారం కడ్డీలను మోసుకొస్తున్నట్లు గుర్తించారు. ప్రత్యేకించి రూపొందించిన బెల్ట్‌లను, దుస్తుల్లో లెక్కకుమించిన జేబుల్లోను ఉంచి వీటిని తీసుకువచ్చారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో తయారయిన బంగారం కడ్డీలు 53 కిలోల తూకం ఉన్నవాటిని వీరినుంచి స్వాధీనంచేసుకున్నారు. వీటి విలువ 28.17 కోట్లు ఉంటుంది. వారికి నడుముచుట్టూ ఉన్న బెల్ట్‌లోనే ఈ కడ్డీలను తీసుకువచ్చారు. సూడానీకు దేశస్తుడు ఒకడు దోహాలోని అంతర్జాతీయ ఎయిర్ పోర్టులో వీరికి అందించాడు. ఈ నలుగురిని అరెస్టుచేసి 14 రోజులపాటు జ్యుడిషియల్‌కస్టడీకి పంపించారని కస్టమ్స్ అధికారులు తెలిపారు. అలాగే దుబాయినుంచి వస్తున్న మరో ముగ్గురు వ్యక్తులనుంచి ఎనిమిది కిలోల బంగారాన్ని స్వాధీనంచేసుకున్నారు. వీటివిలువ 3.88 కోట్లుగా ఉంటుంది. ఈ ముగ్గురిలో ఇద్దరు మహిళలు మైనం ముద్ద రూపంలో ఉన్న బంగారాన్ని వీరు తరలిస్తున్నట్లు తేలింది. ప్రయాణీకులు ధరించిన జీన్స్‌లోని నడుం కిందిభాగంలో వీటిని దాచి మరీ ప్రయాణిస్తున్నట్లు తేలింది. వీరిలో ఒక మహిళ 60 ఏళ్లవయసులో వీల్‌చైర్‌లో కూడా వస్తోంది. ఈ ముగ్గురినీ కూడా అరెస్టుచేసి జ్యుడిషియల్ కస్టడీకి పంపించినట్లు కస్టమ్స్ అధికారులు తెలిపారు.

# అమిత్‌షా కేసులో హాజరయ్యా..!



## అయితే లీడ్‌కౌన్సిల్ రామ్‌జెత్మలానీ

## కొలీజియం వ్యవస్థలో ఖచ్చితత్వం నూరుశాతం

## మాజీ చీఫ్ జస్టిస్ యుయు లలిత్

**న్యూఢిల్లీ, నవంబరు 13:** న్యాయవ్యవస్థలు అత్యున్నతస్థాయి నియామకాలకు సంబంధించి ఏర్పాటయిన కొలీజియం వ్యవస్థ సరైనదేనని, ఒక క్రమబద్ధంగా ఏర్పడి న్యాయమూర్తుల నియామకాలలో అనేక అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని ఎంపికచేసిన పేర్లను ప్రభుత్వానికి పంపిస్తుందని మాజీ ప్రధాన న్యాయమూర్తి యుయులలిత్ పేర్కొన్నారు. 74 ఏళ్ల పదవీకాలంలో ఆయన పదివేలకుపైగా కేసులను పరిష్కరించి తీర్పులు వెలువరించిన ఘనతను సాధించిన లలిత్ రెండు, మూడు, ఐదుగురుసభ్యులున్న ధర్మాసనాలను పర్యవేక్షించిన లలిత్ కేసులపరిష్కారంలో టి20 టోర్నీ తరహాలో ఆయన స్వల్ప వ్యవధి కాలంలోనే పరిష్కరించగలిగారు. ఈసందర్భంగా ఒక ఆంగ్లచానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సుప్రీంన్యాయమూర్తులు, వివిధ హైకోర్టుల్లో న్యాయమూర్తుల నియామకాల్లో కొలీజియం వ్యవస్థ ఖచ్చితంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. కొలీజియం వ్యవస్థపై న్యాయశాఖమంత్రి కిరెన్ రిజిజు చేసిన వ్యాఖ్యలను ఆయన ధీటుగా స్పందించారు. మంత్రి వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని తన వరకూ తాను కొలీజియం ఖచ్చితత్వం వ్యవస్థగా చెప్పగలనని మాజీ సిజెఐ తెలిపారు. ఎంతో సమన్వయంతో అనేక కోణాలనుంచి పరిశీలించి కాని ఎంపిక చేసిన న్యాయమూర్తుల జాబితాను ప్రభుత్వానికి పంపించబోమని ఆయన అన్నారు. అంతకుముందే కేంద్ర మంత్రి కొల్లీజియం వ్యవస్థపై భారత ప్రజలు సంతృప్తిగా లేరని, రాజ్యాంగంలోని పొందుపరిచిన అధికరణాల ప్రకారం న్యాయమూర్తుల నియామకాలు, బదలీలు ప్రభుత్వమే చేయాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత కొలీజియం వ్యవస్థకు చీఫ్‌జస్టిస్ చైర్మన్‌గాను, సుప్రీంలోని సీనియర్ న్యాయమూర్తులు సభ్యులుగాను ఉండి న్యాయమూర్తులను ఎంపికచేసి ప్రభుత్వానికి సిఫారసుచేస్తారు. అయితే సుప్రీంకోర్టులో 34 మంది న్యాయమూర్తులు అవసరం కాగా ఇప్పటివరకూ 27 మంది మాత్రమే ఉన్నారు. మరికొందరి పేర్లను పంపించినప్పటికీ ప్రభుత్వం వద్దనే పెండింగ్‌లో ఉండటాన్ని జటిల్‌ తన పదవీకాలంలో లలిత్ అసంతృప్తి వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. అలాగే సుప్రీం చీఫ్‌జస్టిస్‌లుగా రిటైర్ అయిన తర్వాత గవర్నర్లుగాను, లేదా రాజ్యసభ సభ్యులుగా వెళ్లడం మంచి సాంప్రదాయం కానేకాదని ఆయన అన్నారు. అమిత్‌షాకు న్యాయవాదిగా గతంలో పనిచేసానన్నది అసందర్భమని తాను లీడ్‌కౌన్సెల్ కాదని ఆయన అన్నారు. అమిత్‌షాకు సంబంధించి నమోదయిన సోహ్రాబుద్దీన్ షేక్ ఎన్‌కౌంటర్ కేసులో వాదించానని, అయితే తాను ఎప్పుడూ లీడ్‌కౌన్సెల్‌గా పనిచేయలేదన్నారు. ఆనాడు లీడ్ కౌన్సెల్ రామ్‌జెత్మలానీ వ్యవహరించారన్నారు. 2014లో ప్రభుత్వం మారిందని, తనను మొదటిసారి జడ్జిగా ఏప్రిల్‌లో సూచించారని, అప్పటికే యుపిఎ ప్రభుత్వం అధికారంలోనే ఉందన్నారు. అయితే నియామకాలప్రక్రియ మాత్రం ప్రభుత్వం మారినతర్వాత ప్రారంభం అయిందన్నారు. అమిత్‌షాతోపాటు ఉన్న సహనిందితుడి తరఫున హాజరయ్యానని, అందులోను ప్రధాన కేసు కాదని, సెకండరీ కేసులో తాను వాదించినట్లు లలిత్ వెల్లడించారు. 2014లో జడ్జిగా రాకముందు లలిత్ అనేక కీలక ఉన్నతస్థాయి ప్రముఖుల వివాదాస్పద కేసులను న్యాయవాదిగా వాదించారు. సోహ్రాబుద్దీన్‌షేక్ తుల్సీరామ్ ప్రజాపతి, షేక్ భార్య కౌసర్‌బీ ఎన్‌కౌంటర్ కేసులను ఆయన వాదించారు. ఈ కేసులో యుయులలిత్ ఆనాడు గుజరాత్ హోం మంత్రిగా ఉన్న అమిత్‌షా న్యాయవాదిగా ఉన్నారు. ముఖ్యమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వంలో అమిత్‌షా హోంమంత్రిగా ఉన్నారు. ఈ ముగ్గురు భూటకపు ఎన్‌కౌంటర్‌కేసుల్లో అమిత్‌షా రెండోనిందితునిగా ఉన్నారు. ఆకేసును వాదించిన లలిత్ ఆ తర్వాత బిజెపి ప్రభుత్వం రాగానే జడ్జిగా ఆయన నియామకాన్ని పరిశీలనకు తెచ్చారు. ఆనాడు సొలిసిటర్‌జనరల్ గోపాల్ సుబ్రహ్మణియన్‌ను సుప్రీం న్యాయమూర్తిగా చేసిన సిఫారసులను బిజెపి ప్రభుత్వం తిప్పి పంపించి యుయులలిత్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నిర్ధయించారు. సోహ్రాబుద్దీన్‌కేసులో తనను స్వతంత్రంగాను, నిష్పక్షికంగా వ్యవహరించిందనుదవల్లనే తనను టార్గెట్‌చేసారని సుబ్రహ్మణియన్ అప్పట్లో వ్యాఖ్యలు కూడాచేసారు. బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా సుబ్రహ్మణ్యన్ ఫైలును తొక్కిపెట్టిందని, చీఫ్‌జస్టిస్‌గా తనకుకూడా తెలియనీకుండా, తన అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించిందని ఆనాటి చీఫ్‌జస్టిస్ రామ్‌లోధా వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. జస్టిస్ ఆర్‌ఎఫ్ నారిమన్ తర్వాత జస్టిస్ లలిత్ రెండో సీనియర్ వ్యక్తిగా ఉన్నారు. అంతేకాకుండా న్యాయవాదుల బార్‌నుంచి నేరుగా సుప్రీం న్యాయమూర్తిగా నియమితులయిన వ్యక్తి.

## జంకంభాలియా నుంచే ఆప్ సిఎం అభ్యర్థి పోటీ



### ఊహాగానాలకు తెరదించిన ఢిల్లీసిఎం కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, నవంబరు 13:** గుజరాత్‌లో ఆప్ సిఎం అభ్యర్థి ఎక్కడినుంచి పోటీ చేస్తారన్న ఊహాగానాలకు ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ తెరదించారు. ఆమ్ ఆద్మీ పార్టీ సిఎం అభ్యర్థి ఇసుదాన్ గాధ్వి జంకంభాలియా నియోజకవర్గంనుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. రైతులకోసం ఏళ్లతరబడి పనిచేసిన గాధ్వి నిరుద్యోగ యువత, మహిళలు, వ్యాపారవేత్తల కోసం కూడా విశేష కృషిచేసారు. గుజరాత్‌లోని జంకంభాలియా స్థానంనుంచి సిఎం అభ్యర్థిపోటీచేస్తారని ఆయన ప్రకటించారు. కృష్ణభగవానుడి పవిత్ర స్థలం నుంచి గుజరాత్‌కు కొత్తముఖ్యమంత్రి రాబోతున్నారని కేజ్రీవాల్ ట్వీట్‌చేసారు. గుజ రాత్ ఎన్నికలకోసం మరో ముగ్గురు అభ్యర్థులను ఖరారుచేసినా ఇసుదాన్ గాధ్వినియోజకవర్గం మాత్రం ప్రకటించలేదు. 15వ జాబితాతో ఆప్ మొత్తం 176మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. 182మంది సభ్యులున్న గుజరాత్ అసెంబ్లీలో ఆప్ 176 స్థానాలకు పోటీచేస్తోంది. నవంబరు నాల్గవ తేదీనే 40 ఏళ్ల మాజీ జర్నలిస్టు గాధ్విని తన ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది. గుజరాత్‌లోని మోర్బిలో కూలిన కేబుల్ వంతెనకు సంబంధించి కఠిన చర్యలు తీసుకుంటామని, కేవలంసెక్యూరిటీ గార్డులపై కాదని, అసలు మూల వ్యక్తులపై చర్యలు తీసుకుంటానని సిఎం అభ్యర్థిహామీ ఇచ్చారు. తాను ఆసుపత్రికి వెళ్లాలనని, 12ఏళ్ల బాలిక మృతదేహాన్ని చూసి చలించిపోయానని అన్నారు. రెండేళ్లక్రితం ఒకకోచింగ్ సంస్థలో జరిగిన అగ్నిప్రమాదానికి సంబంధించి కూడా కఠినచర్యలు తీసుకుంటానన్నారు. ఈ ప్రమాదంలో 70మందికిపైగా చనిపోయిన సంగతి తెలిసిందే. రెండుదశల్లో గుజరాత్ ఎన్నికలకు వస్తోంది. డిసెంబరు ఒకటి, ఐదు తేదీల్లో పోలింగ్ జరుగుతుందని ఎన్నికల సంఘం ప్రకటించింది.

## రాజస్థాన్‌పై అధిష్ఠానం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుంది

### కాంగ్రెస్ సీనియర్ నేత ఆచార్య ప్రమోద్‌క్రిష్ణమ్



**జైపూర్:** రాజస్థాన్ విషయంలో పార్టీ అధిష్ఠానం త్వరలోనే నిర్ణయం తీసు కుంటుందని కాంగ్రెస్ సీనియర్ నేత ఆచార్య ప్రమోద్‌క్రిష్ణమ్ తెలిపారు. మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్‌తో ప్రమోద్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌ను ఇటీవల ప్రధాని మోడీ ప్రశంసించిన నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం ఆచితూచి స్పందిస్తోంది. రాజస్థాన్ స్పీకర్ సిపి జోషితో సమావేశం అనంతరం ప్రమోద్‌క్రిష్ణమ్ మీడియాతో మాట్లాడారు. రాజస్థాన్ రాజకీయాలు త్వరలోనే ఓ కొలిక్కి రానున్నాయి. పార్టీ హైకమాండ్ దృష్టి సారించింది. త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటుందని ప్రమోద్‌క్రిష్ణమ్ అన్నారు. హైకమాండ్ నిర్ణయానికి పార్టీ ఎమ్మెల్యేలంతా కట్టుబడి ఉంటారన్నారు. పైలట్‌కు మద్దతుదారుగా పేరున్న ప్రమోద్ వ్యాఖ్యలు ప్రాధాన్యత కలిగి ఉన్నాయి.

రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్, మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ మధ్య కొన్ని నెలలుగా కోల్డ్‌వార్ జరుగుతోంది. 2020 జులైలో గెహ్లాట్ నాయకత్వాన్ని సవాల్ చేస్తూ సచిన్ పైలట్‌తోపాటు మరో 18మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేశారు. ఆ తర్వాత అధిష్ఠానం జోక్యంతో తాత్కాలిక సర్దుబాటు జరిగింది. ఇటీవల కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచే యోచన గెహ్లాట్ చేయగా(అధిష్ఠానం పరోక్ష మద్దతుతో), ముఖ్యమంత్రి పదవి వదులుకోవాలన్న షరతు పట్ల ఆయన వర్గం ఎమ్మెల్యేలు అంగీకరించలేదు. గెహ్లాట్ స్థానంలో పైలట్‌ను ముఖ్యమంత్రిగా చేసే యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు భావించిన గెహ్లాట్ వర్గానికి చెందిన 92మంది ఎమ్మెల్యేలు మూకుమ్మడి రాజీనామా చేస్తామని బెదిరించారు. దాంతో, రాజస్థాన్ కాంగ్రెస్‌లో మరోసారి సంక్షోభ పరిస్థితి నెలకొన్నది. ఈ పరిస్థితికి గెహ్లాట్ వర్గానికి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలే కారణమని కాంగ్రెస్ కేంద్ర పరిశీలకుల బృందం తేల్చింది. ఈ పరిణామం పట్ల గెహ్లాట్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పార్టీ అధిష్ఠానంతో గెహ్లాట్‌కు దూరం పెరిగినట్లు రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకునే నిర్ణయం రాజస్థాన్ రాజకీయాల్లో ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని పరిశీలకులు గమనిస్తున్నారు.

## ఎయిర్‌షోలో విమానాలు ఢీకొని ఆరుగురి మృతి

**టెక్సాస్ :** అమెరికాలోని డల్లాస్‌లో నిర్వహించిన ఎయిర్‌షోలో విషాదం చోటు చేసుకుంది. షోలో పాల్గొన్న రెండో ప్రపంచ యుద్ధకాలంనాటి రెండు విమానాలు గాలిలో ఢీకొని ఆరుగురు మృతి చెందారు. ఈ విమానాలు భూమి నుంచి తక్కువ ఎత్తులో ఎగురుతున్న సమయంలోనే ఈ దుర్ఘటన జరగడం గమనార్హం. ఎయిర్‌షోలో బోయింగ్ 17 బాంబర్ విమానం, బెల్ పి 63 కింగ్ కోబ్రావిమానం ఒకదానికొకటి సమీపంలోకి రావడంతో ఈ ప్రమాదం జరిగింది. సహాయక బృందాలు వెంటనే అక్కడికి చేరుకున్నాయి. మృతుల సంఖ్య విషయంలో అధికారులు ఇంకా వెల్లడించలేదు. మూడురోజులపాటు నిర్వహించే ఈ ఎయిర్‌షోను వీక్షించేందుకు దాదాపు ఆరువేలమంది అక్కడికి చేరుకున్నారు. అయితే, షోను వీక్షించేవారిలో ఎవరూ ఈ దుర్ఘటనలో గాయపడలేదని అధికారులు తెలిపారు. రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీపై విజయంలో బి 17 బాంబర్లు కీలక పాత్రపోషించాయి. అమెరికాకు చెందిన బెల్ ఎయిర్‌క్రాఫ్ట్ రూపొందించిన కింగ్‌కోబ్రా విమానాలను ఆ యుద్ధంలో సోవియట్ (రష్యా) సేనలు వాడాయి. రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీకి వ్యతిరేకంగా పోరాడిన కూటమిలో అమెరికా, రష్యా ఉండటం గమనార్హం.



# గుజరాత్‌లో బిజెపికి తప్పని రెబెల్స్‌పోరు

## టికెట్లు దక్కని 40స్థానాల్లో సిట్టింగ్‌ల ఆగ్రహం



**అహ్మదాబాద్, నవంబరు 13:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ తేదీలు సమీపిస్తున్న కొద్దీ ఎంపికచేసిన అభ్యర్థులకు రెబెల్స్ బెడద పెరిగింది. డజనుకుపైగా స్థానాల్లో బిజెపి అభ్యర్థులను మార్చడంతో సిట్టింగ్‌లు మొత్తం రెబెల్స్‌గా మారనున్నారు. దీనితో బిజెపి హైకమాండ్ వీరందరినీ బుజ్జగించే కార్యక్రమం చేపట్టింది. ఎమ్మెల్యే మధు శ్రీవాస్తవ్ వదోదరలోని వాఘోడియా స్థానంనుంచి గెలుపొందారు. ఆయనకు సీటు రాకపోవడంతో ఆయన పార్టీకి రాజీనామాచేసారు. ఈస్థానంనుంచి ఆయన ఆరుపర్యాయాలు గెలిచారు. ఇపుడు ఆయన స్వతంత్రునిగాపోటీ చేస్తున్నారు. సహాయ హోంమంత్రి హర్ష్‌సంఘ్విని కలిసేందుకు కూడా ఆయన విముఖంగా ఉన్నారు. శ్రీవాస్తవ్‌తోపాటు మరో ఇద్దరు రెబెల్స్‌ను బుజ్జగించే బాధ్యత కేంద్ర మంత్రికి అప్పగించారు. ఇప్పటివరకూ బిజెపి 166 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలోనే 40 మందికిపైగా సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు దక్కలేదు. వీరిలో మంత్రులు కూడా ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను కట్టడిచేసేందుకు కొత్తముఖాలను తీసుకువచ్చే లక్ష్యంతోనే వీరికి సీట్లు ఇవ్వలేదని తెలుస్తోంది. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీనుంచి బిజెపిలోకి వచ్చినవారికి ఎక్కువ టికెట్లు ఇవ్వడంపై బిజెపిలోనే తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ఆయా నియోజకవర్గాల్లో స్థానికులు కేడర్ తీవ్రస్థాయి నిరసనలు కూడా తెలిపారు. కొన్ని ప్రాంతాల నాయకులు అయితే పార్టీ కేంద్ర కార్యాలయం గాంధీనగర్‌కు తరలివచ్చి పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరిచేసారు. పార్టీ నాయకత్వంపై బహిరంగంగానే విమర్శలుచేసారు. ఈజాబితాలోనే గిరిజన ప్రాంతంలో పట్టున్న బిజెప ఇఎమ్మెల్యే హర్షద్ వాసావా ఇప్పటికే స్వతంత్రునిగా తన నామినేషన్ దాఖలుచేసారు. నాందోడ్ ఎస్‌టిస్థానం నుంచి ఆయన పోటీలో ఉన్నారు. గుజరాత్ బిజెపి ఎస్‌టి విభాగం ఛైర్మన్‌గా కూడా వాసావా పని చేస్తున్నారు. పాత రాజ్‌పిప్లా స్థానంనుంచి 2002, 2007, 2012వరకూ కూడా ఆయనే ఎమ్మెల్యేగా ఉన్నారు. పార్టీనుంచే ఆయన రాజీనామాచేసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి దిగారు. పార్టీకి విధేయులుగా ఉన్నవారిని పక్కనపెట్టి పక్కపార్టీలనుంచి దిగుమతి అయినవారికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన విమర్శలుకూడాచేసారు. నాందోడ్‌స్థానం ప్రస్తుతం కాంగ్రెస్ పరిధిలో ఉంది. బిజెపి ఇక్కడినుంచి డా.ధర్శన దేశ్‌ముఖ్‌ను పోటీకి దించింది. ఆమె ప్రముఖ పార్లమెంటేరియన్ చందుదేశ్‌ముఖ్ కుమార్తె. వదోదర జిల్లాలోని పాద్రా స్థానంలోకూడా బిజెపి ఎమ్మెల్యే దినేష్ పటేల్‌సీటురాక స్వతంత్రునిగా బరిలో దిగుతానని చెప్పారు. బిజెపి ఇక్కడ చైతన్యసింగ్ ఝూలాకు టికెట్ ఇచ్చింది. ఇక్కడ కూడా కాంగ్రెస్ అధీనంలోనే ఉంది. ఎమ్మెల్యే దినేష్ వదోదర డైయిరీకి ఛైర్మన్‌గాకూడా ఉన్నారు. కర్జాన్‌లోని బిజెపి ఎమ్మెల్యే సతీష్‌పటేల్‌కూడా ఇదే ఆగ్రహంతో ఉన్నారు. దినేష్, అక్షయ్‌పటేల్ ఇద్దరూ కూడా కేంద్ర మంత్రిని కలిసేందుకు నిరాకరించి వారు స్వతంత్రులిగానే పోటీచేస్తామని ప్రకటించారు. సౌరాష్ట్ర ప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే అరవింద్ లాదాని కూడా పార్టీకి రాజీనామాచేసి కోషోడ్‌స్థానంలోపోటీకి దిగారు. సర్వకుండ్లా స్థానంలో బిజెపి మహేష్ కాస్వాలాను దించింది. ఇక్కడిస్థానంలో ప్రస్తుతం ఉన్న ప్రతాప్ దుధత్ కాంగ్రెస్‌నుంచి మొదటిసారి ఎన్నికయ్యారు. విపక్ష కాంగ్రెస్ అమ్రేలి జిల్లాలోని అన్నిస్థానాలను గెలిచింది. వీటితోపాటే ఇతర 35కిపైగా స్థానాల్లో బిజెపి ఇపుడు రెబెల్స్‌తో సతమతం అవుతోంది. వీరంతా స్వంత్రులుగాపోటీకి సమాయత్తం అవుతున్నారు.

## భారత శాస్త్రవేత్త వెంకీరామకృష్ణన్‌కు యుకె 'ఆర్డర్ ఆఫ్ మెరిట్' అవార్డు



**లండన్:** నోబెల్ బహుమతి గ్రహీత, భారత సంతతికి చెందిన యుకె శాస్త్రవేత్త వెంకీరామ కృష్ణన్‌ను ఆ దేశ విశిష్ట సేవా పురస్కారం ఆర్డర్ ఆఫ్ మెరిట్ఠ్‌కు ఎంపిక చేశారు. బ్రిటన్ రాజు చార్లెస్ 3 చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు అందుకోనున్నారు. సాయుధ బలగాలు, సైన్స్, ఆర్ట్, లిటరేచర్‌లాంటి ఆరు రంగాల్లో విశిష్ట సేవలు అందించినవారిని ఈ అవార్డుకు ఎంపిక చేస్తారు. దివంగత బ్రిటన్ రాణి ఎలిజబెత్ మరణానికి ముందే ఆరుగురి పేర్లు ఖరారు అయ్యాయి. చార్లెస్ 3 చేతుల మీదుగా పతకాలను అందించేందుకు బకింగ్ హామ్ ప్యాలెస్ ఏర్పాట్లు చేస్తోంది. ఆర్డర్ ఆఫ్ మెరిట్ అనేది బ్రిటన్ రాజు అందించే ప్రత్యేక గౌరవ పురస్కారం. వెంకీ రామకృష్ణన్ తమిళనాడులోని చిదంబరంలో జన్మించారు. అమెరికాలో జీవశాస్త్రం అభ్యసించారు. ఆ తర్వాత బ్రిటన్‌కు వెళ్లి కేంబ్రిడ్జి యూనివర్సిటీలో అణుజీవశాస్త్రంపై పరిశోధనలు చేసే బృందానికి నేతృత్వంవహించారు. రైబో సోముల నిర్మాణంపై జరిపిన పరిశోధనకు 2009లో రసాయనశాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. 2015 నుంచి 2020 వరకు రాయల్ సొసైటీ అధ్యక్షుడిగా పని చేశారు. మరోవైపు ఆయన ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీలో విదేశీ సభ్యుడిగా ఉన్నారు.

## రోడ్డుప్రమాదంలో మరాఠి టివి నటి మృతి



**కొల్హాపూర్, నవంబరు 13:** కాంక్రీట్ మిక్సర్ ట్రాక్టరు ఢీకొనడంతో బైక్‌పై వెళు తున్న 32 ఏళ్ల మరాఠి టివి నటి మృతిచెందింది. కొల్హాపూర్‌జిల్లాలో ఈసం ఘటన జరిగింది. కళ్యాణి కురాలే జాదవ్ టివిసీరియల్ తుజ్యాత్ జీవ్ రంగాలా లో ప్రముఖంగా నటిస్తోంది. శనివారం సాయంత్రం తన విదులను ముగించుకుని ఇంటికి వెలుతుండగా సంగ్లి కోల్హాపూర్ హైవేపై హాలోండి ఇంటర్‌సెక్షన్‌వద్ద ప్రమాదం సంభవించింది. ఢీకొన్న వెంటనే ఆమెను సమీప ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె చనిపోయిందని ఆసుపత్రి వైద్యులు ధృవీకరించారు. ఇందుకు సంబంధించి కాంక్రీట్ మిక్సర్‌డ్రైవర్‌పై కేసు నమోదు చేసామని, ఐపిసి, మోటారు వాహనాల చట్టం కింద వివిధ సెక్షన్లు నమోదు చేసినట్లు కొల్హాపూర్ పోలీసులు తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 733, మృతులు 2

### దేశంలో మొత్తం బాధితులు 4,46,66,377

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 733 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,66,377కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,23,539 మంది కోలుకోగా 12,307మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,531కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,34,296కి చేరగా,79,84,829మంది వరకు కోలుకున్నారు.1,48,400మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,24,239కి చేరింది. అందులో 67,50,376మంది కోలుకున్నారు.71,431మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,70,333కి చేరింది.అందులో 40,28,150మంది కోలుకున్నారు.40,302మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,93,371కి చేరింది.అందులో 35,54,573మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.

## 64.02 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

### 66.15 లక్షలకు చేరిన వైరస్ మృతులు

**జెనీవా, నవంబరు 13:** ప్రపంచదేశాలను కరోనా కొత్తకేసులు పట్టిపీడిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి మొత్తం 64.02 కోట్లమందికి కరోనాసోకి 66.15 లక్షలమంది చనిపోయారు. మరో 35,776 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.97 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.59 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.51 లక్షలమంది చనిపోయారు. మరో 7642 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.05 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.83 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయితే వారిలో 15.57 లక్షలమందిచనిపోయారు. మరో 7814 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.63 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో 19.59 కోట్లమందికి వైరస్ సోకి 14.92 లక్షలమంది చనిపోయారు. మరో 9242మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 18.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 59.02 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరు సలుపుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 64.61 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.34 లక్షలమంది చనిపోయారు. మరో 10,120 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.29కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,50 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో కరోనా బాధితులు 1.27 కోట్లవరకూ ఉన్నారు. వారిలో 2,57,967 మందిచనిపోయారు.రికవరీలు 1.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,19,913 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 21,832 మందిచని పోయారు. రికవరీలు 1.25 కోట్లకుపైగా నమోదుకాగామరో 2,07,633 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతూ వైరస్‌తో సతమతం అవుతున్నారు.


# మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లదే మెజార్టీ

## యుఎస్ సెనేట్‌పై పట్టుసాధించిన బైడెన్ పార్టీ



**వాషింగ్టన్, నవంబరు 13:** అమెరికా ఉభయసభలకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో జోబైడెన్ ఆధ్వర్యంలోని డెమొక్రాట్లు కీలకమైన సెనేట్‌లో పట్టు సాధించారు. రెండుసభల్లోను ఈసారి మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లు పట్టుసాధిస్తారన్న అంచనాలను తల్లకిందులు చేస్తూ బైడెన్ ఆధ్వర్యంలోని డెమొక్రాట్లే ఆధిపత్యంలో కొనసాగారు. మధ్యంతర ఎన్నికలు సహజంగానే అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా ఫలితాలు చూపిస్తాయి. ద్రవ్యోల్బణం పెరుగుదల, బైడెన్ ప్రతిష్ట మసకబారడం వంటి వాటితోను, చైనా, తైవాన్ సమస్యలపైనా బైడెన్‌పై చేసిన ప్రతికూల ప్రచారం ప్రభావం ఎక్కడా కనిపించలేదు. అమెరికా నెట్‌వర్క్స్ సంస్థ కీలకమైన నెవాడా సీట్‌లో డెమొక్రాట్ అభ్యర్థి కేథరైన్ కోర్టెజ్ మాస్టో గెలుచుకున్నారు. దీనితో సెనేట్‌లో మొత్తం 50సీట్లు డెమొక్రాట్లపరం అయ్యాయి. ఒకవేళ 50 సీట్లుచొప్పున సమానస్థానాలు వస్తే ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ తన టైబ్రేకింగ్ ఓటును వినియోగించి డెమొక్రాట్లకు మేలుచేసే అవకాశం ఉంది. వచ్చే రెండేళ్లపాటు మరింత ప్రజామోదయోగ్యమైన పాలనతో ముందుకువెళతానని బైడెన్ చెప్పారు. ఆదివారం నాంఫెన్‌లో ఆగ్నేయాసియా దేశాల అధినేతలతో మాట్లాడిన ఆయన సెనేట్‌లో డెమొక్రాట్ల పట్టుపై హర్షం ప్రకటించారు. సెనేట్‌లో జార్జియా స్థానానికి వచ్చేనెల ఆరవ తేదీ ఎన్నిక జరుగుతుంది. ఈస్థానం కూడా పట్టుసాధిస్తామని డెమొక్రాట్లు చెపు తున్నారు. ఇక ప్రతినిధుల సభలో మాత్రం తేడా ఉంది. రిపబ్లికన్లకే స్వల్ప ఆధిక్యం కనిపిస్తోంది. మంగళవారం నాటి ఎన్నికలతో ఈ మెజార్టీకూడా స్వల్ప స్థాయిలో డెమొక్రాట్లకే మేలుచేస్తుందని చెపుతున్నారు. సెనేట్ మెజారిటీ నేత చక్ షమర్ తమ పార్టీ విజయాన్ని ముందుగానే ప్రకటించేసుకుని డెమొక్రాట్ల లక్ష్యాలను విశ్వసించలేదని ట్వీట్‌చేసారు. సెనేట్‌లో పట్టు సాధించడంతో బైడెన్ డెమొక్రాట్లు తమ కీలక చట్టపరమైన చర్చల్లో విజయం సాధిస్తారు. దేశీయంగాను, విదేశీ వ్యయవిధానంలో బిల్లుల ఆమోదంపై డెమొక్రాట్లదే పైచేయి అవుతుంది.

# ఉక్రెయిన్ వివాదంపై భారత్, అమెరికా విదేశాంగమంత్రుల భేటీ



**నాంఫెన్(కాంబోడియా), నవంబరు 13:** ఆగ్నేయాసియా దేశాల సదస్సుకు సంబంధించి విదేశాంగ మంత్రులందరితోను జరుగుతున్న సదస్సుకు హాజరయిన భారత విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ అమెరికా విదేశాం గమంత్రి ఆంటోని బ్లింకెన్‌తో భేటీ అయ్యారు. ఉక్రెయిన్ వివాదంపైనే వీరిద్దరిమధ్య లోతైన చర్చలు జరిగాయి. ఇండోపసిఫిక్‌ప్రాంతంలోని వివాదాలు, పరిస్థితులు, ద్వైపాక్షిక సంబంధాలు వంటి వాటిపై వీరిద్దరి మధ్య చర్చలు జరిగాయి. కాంబోడియా రాజధాని నాంఫెన్‌లో ఆగ్నేయాసియా దేశాల సదస్సు జరుగుతున్ననేపథ్యంలో వీరిద్దరూ కలుసుకుని చర్చలుజరిపారు. ఏసియాన్ ఇండియా సదస్సుదేశ రాజధాని నాంపెన్‌లో జరుగుతున్న సంగతి తెలిసిందే. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధంకర్‌తో కలిసి జైశంకర్ కాంబోడియా పర్యటనకు వచ్చారు. ధంకర్ భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. ఆసియాన్ ఇండియా సద స్సుతోపాటు 17వ తూర్పు ఆసియా సదస్సుకూడా ఇక్కడే జరుగుతోంది. అంతేకాకుండా జైశంకర్ తన పర్యటనలోఐక్యరాజ్యసమితి సెక్రటరీజనరల్ ఆంటోని యోగ్యుటరెస్‌ను కూడా కలుసుకున్నారు. థాయిలాండ్ విదేశాంగమంత్రి డాన్ ప్రముద్వినా యీనను కూడా కలిసి ద్వైపాక్షిక చర్చలుజరిపారు.అలాగే కెనడా వాణి జ్యమంత్రి మెలానీ జోయ్‌నుకూడా ఆసియన్ దేశాల సదస్సు చివరిరోజు ఇచ్చిన విందులో కలుసుకున్నారు.కెనడా,ఇండోనేసియా, సింగపూర్ దేశాల విదేశాంగమంత్రులతో అనేకకీలక అంశాలపై భారత విదేశాంగమంత్రి భేటీ అయ్యారు.

# వాస్తవాధీనరేఖ వద్ద పరిస్థితి నిలకడగా ఉంది

## ఏం జరుగుతుందో మాత్రం అంచనా వేయలేం: ఆర్మీచీఫ్ మనోజ్‌పాండే

**న్యూఢిల్లీ:** వాస్తవాధీన రేఖ(ఎల్‌ఎసి) వద్ద పరిస్థితి నిలకడగా ఉన్నా, ఎప్పుడు ఏం జరుగుతుందనేది అంచనావేసి చెప్పలేమని ఆర్మీచీఫ్ జనరల్ మనోజ్‌పాండే అన్నారు. చైనాతో వివాదమున్న తూర్పు లడఖ్‌లోని ఏడు ప్రదేశాల్లో ఐదు చోట్ల సమస్య పరిష్కారమైందని, మిగతా రెండింటిపై దృష్టి పెట్టామని ఆయన తెలిపారు. అయితే, ఎల్‌ఎసి వద్ద చైనా బలగాల ఉపసంహరణ జరగడంలేదని ఆయన తెలిపారు. ప్రస్తుతం రెండు దేశాల మధ్య దౌత్య, రాజకీయ, సైనికస్థాయిల్లో చర్చలు జరుగుతున్నాయి. ఇలాంటి చర్చల ద్వారానే ఐదు చోట్ల పరిష్కారాలు కనుగొన్నామన్నారు. ఎల్‌ఎసి వద్ద 30 నెలలుగా ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో తాజా పరిస్థితిని పాండే వివరించారు. ఇండో..చైనా సరిహద్దు వ్యవహారాలపై ఏర్పాటైన డబ్ల్యుఎంసిసి కింద అక్టోబర్ 15న జరిగిన 25వ విడత సమావేశాల వివరాలను పాండే వెల్లడించారు. ఈ సందర్భంగా కోర్ కమాండర్‌స్థాయిలో 17వ విడత సమావేశాల నిర్వహణపై చర్చించినట్లు తెలిపారు. ఇరు దేశాల మధ్య సమస్యలకు చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందన్నారు. ఎల్‌ఎసి వద్ద బలగాల సంఖ్యలో పెద్దగా తగ్గుదల ఏమీ లేదు. కేవలం శిక్షణ కోసం వచ్చిన కొన్ని బ్రిగేడ్లు మాత్రమే వెనక్కివెళ్లాయని పాండే తెలిపారు. భారత్ వైపున మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా జరుగుతున్నాయన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు రిజర్వ్ బలగాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. బలగాల తరలింపునకు అవసరమైన రహదారులు,హెలిపాడ్‌లు, ఎయిర్‌ఫీల్డ్స్ అందుబాటులోకి వచ్చాయని పాండే తెలిపారు.



# శబరిమలైకి మరో ట్రై వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే, నవంబరు 13 ప్రభాతవార్త:** కేరళలోని శబరిమలైలోని శ్రీ అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్-కొల్లాం-హైదరాబాద్‌ల మధ్య మరో ట్రైవీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపారు.

**హైదరాబాద్-కొల్లాం ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు :** హైదరాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07126 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌రైలు ఈ నెల 15,22,29 తేదీల్లో ప్రతి మంగళవారం మధ్యాహ్నం 2:00 గంటలకు బయల్దేరి, బుధవారంసాయంత్రం 6:00 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07128 ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈనెల 16, 23, 30తేదీల్లో ప్రతి బుధవారం కొల్లాం నుంచి రాత్రి 8:45 గంటలకు బయల్దేరి హైదరాబాద్‌కు శుక్రవారం తెల్లవారు జామున 1:30 గంటలకు చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ రైళ్లు సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట (మెల్పక్కం), కాట్పాడి, జోలారుపేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, త్రిశూర్, అలువ, ఎర్నాకులం కొట్టాయం, చింగనసెరి, తిరువళ్ల, చెంగనూరు, మవెలికెర, కన్యాకులం, సంస్థాన్ కోట, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.



వసీమ్‌బేగ్‌ను అభినందిస్తున్న దృశ్యం

## జోన్-2 ప్రెసిడెంట్‌గా బెజవాడ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వసీమ్‌బేగ్

**విజయవాడ కార్పొరేషన్, నవంబరు 13, ప్రభాతవార్త :** బెజవాడలో జరిగిన రాష్ట్ర టౌన్‌ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్‌లో బెజవాడలో టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న వసీమ్ బేగ్ జోన్-2 ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. విజయవాడలో ఆదివారం ఈ ఎన్నికకు రాంబాబు అధికారిగా, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ నాయుడు, కిషోర్‌లు పర్యవేక్షకులుగా నిర్వహించిన రాష్ట్ర టౌన్‌ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్ జనరల్ బాడీ మీటింగ్‌లో ఏకగ్రీవంగా సభ్యులందరి సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా కె.వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శిగా పి.మోహనబాబు, ఉపాధ్యక్షులుగా బి.మురళిగౌడ్, శ్రీనివాస్, అబ్దుల్ సత్తార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ట్రెజరర్‌గా వి.వెంకటకృష్ణ, ఈసి మెంబర్లుగా జి.వెంకటేశ్వర రావు, వి.శేషగిరి, ఎన్.గిరి, జి.కృష్ణ, వి.జగదీష్'లు, జోన్-1 ప్రెసిడెంట్‌గా జగదీష్, జోన్-2 ప్రెసిడెంట్‌గా వసీమ్ బేగ్, జోన్-3 ప్రెసిడెంట్‌గా కృష్ణసింగ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్ సభ్యులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, రావాల్సిన వాటిని సాదించుకుంటామని, అందుకు ప్రతి ఒక్కరు దీనికి సహకరించాలన్నారు. ముఖ్య అతిధులుగా గంధం ప్రసాద్, రఘునందనరావు, రంగప్రసాద్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ ఏదో కుట్రకు తుప్పునాయుడు స్కెచ్
## ట్విట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త :** ప్రధాని మోదీ, సీఎం జగన్ విశాఖ బహిరంగసభకు హాజరైన జన సముద్రాన్ని చూసి తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు ఫిట్స్ వచ్చి కొట్టుకుంటున్నాడని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధానకార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. ఆదివారం ట్వీట్టర్ వేదికగా ఆయన పలు అంశాలను వివరించారు. తెలుగుదొంగల పార్టీ తుప్పునాయుడు మళ్లీ ఏదోకొత్త కుట్రకు స్కెచ్ వేశాడని మండిపడ్డారు. బాబు రాజకీయ జీవితం అంతా ఇంతేనని తాను పరుగెత్తలేడు ముందు ఉరికే వారికి కాళ్లడడం పెట్టి పడేయాలని చూస్తాడని ఎద్దేవా చేశారు.

**2024లో వైఎస్సార్‌సీపీ అఖండ విజయానికి లోకేష్ కారణంకానున్నారు:** టీడీపీ నేత నారా లోకేష్ పాదయాత్ర ద్వారా ఏపీ ప్రజలకు బట్టబయలవుతాడని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అతను రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా వైఎస్సార్‌సీపీకి మెజారిటీ పెరుగుతుందన్నారు. 2024 ఏపీలో వైఎస్సార్‌సీపీ అఖండ విజయానికి లోకేష్ పాదయాత్ర కారణం కానుందని ఆయన చెప్పారు.

**వైఎస్సార్‌సీపీకి రాష్ట్ర ప్రయోజనాలు తప్ప మరొక అజెండా లేదు:** వైఎస్సార్‌సీపీకి రాష్ట్ర ప్రయోజనాలు తప్ప మరొక అజెండా లేదని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి స్వార్ధ ప్రయోజనాలే వుంటాయని ప్రతి ఎన్నికకు పొత్తుల అజెండా మారుతుందని చెప్పారు. విశాఖలో జరిగిన ప్రధాని సభలో సీఎం జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, విభజన హామీలను సహృదయంతో పరిష్కరించాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తిచేశారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వంతో తమ అనుబంధం రాజకీయాలకు అతీతమని, తమకు రాష్ట్ర ప్రయోజనాలు తప్ప మరో అజెండా లేదు.. ఉండబోదని ఆయన స్పష్టంచేశారని తెలిపారు.



# అంతర్జాతీయ ఈతల పోటీలకు
## స్విమ్మింగ్‌పూల్‌లో డ్రీమర్స్ స్విమ్మర్ల సాధన

**జగ్గయ్యపేట, నవంబర్ 13, ప్రభాతవార్త :** నేపాల్‌లోని పొఖ్రాలో ఈనెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరుగనున్న 7వ ఎస్‌బికెఎఫ్ ఇంటర్నేషనల్ పోటీల్లో పాల్గొని జగ్గయ్యపేటకు మంచిపేరు తేవాలని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు విశేష పరిశ్రమ, సాధన కొనసాగిస్తున్నారు. శిక్షణకు అనుకూలమైన స్విమ్మింగ్‌పూల్ లేకపోవటం స్విమ్మర్లకు వెలితిగా మారింది. ఇటీవల ప్రారంభించిన స్విమ్మింగ్‌పూల్‌ను నిర్వహించేందుకు శాప్ అధికారులు కాలయాపనచేస్తుండటంతో కలుషితమైన నీటిలోనే స్విమ్మర్లు తమ సాధన కొనసాగిస్తున్నారు. సాధ్యమైనంత త్వరలో పూర్తిస్థాయిలో స్విమ్మింగ్‌పూల్‌ను వినియోగంలోకి తేవాలని స్విమ్మర్లు, పట్టణవాసులు కోరుతున్నారు. డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి, అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్ ఆధ్వర్యంలో నలుగురు మహిళలు, ఏడుగురు పురుషుల ఫ్రీస్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్‌స్ట్రోక్, బటర్‌ఫ్లై, ఐఎం విభాగాలను వయో కేటగిరుల్లో పోటీపడేందుకు ఈనెల 14వ తేదీన నేపాల్ బయలుదేరుతున్నారు. కోచ్ దంపతులు పాండురంగారావు-లక్ష్మి, స్విమ్మర్స్ కో-ఆర్డినేటర్, సీనియర్ జర్నలిస్ట్ యలదండి శ్రీనివాసరావు, పరిణం రమాదేవి, ఏనుగుల సీతరావమ్మ, రాయపూడి నీహారిక, తుమ్మడపు తిరుపతిరావు, చిట్యాల మోహనరావు, యంగ్రాతి రామారావు, కె రామకేశవరావు, ఎన్ శ్రీనివాస్ పోటీలకు సన్నద్ధమయ్యారు. ఈటోర్నమెంట్స్‌కు టీమ్ కో-ఆర్డినేటర్‌గా అన్నంనేడి కళ్యాణ్ వ్యవహరిస్తున్నారు.

## ఏపి పద్మశాలి బిసి సాధికారిక సమితి డైరెక్టర్‌గా మేకా

**జగ్గయ్యపేట, నవంబర్ 13, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లును ఏపి పద్మశాలి బిసి సాధికారిక సమితి డైరెక్టర్‌గా నియమిస్తూ నియామక ఉత్తర్వును ఆదివారం టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ అందజేశారు. ఈపదవి అవకాశం కల్పించిన మాజీమంత్రి నెట్టెం రఘురామ్, మాజీ ఎంఎల్ఏ శ్రీరాంరాజగోపాల్ (తాతయ్య)లకు మేకా కృతజ్ఞతలు తెలిపారు.



**మేకా వెంకటేశ్వర్లుకు ఏపి పద్మశాలి బిసి సాధికారిక సమితి డైరెక్టర్‌గా పార్టీ నియామక పత్రాన్ని అందజేస్తున్ననారా లోకేష్.**

# అందరూ కలసి రండి, దారితప్పిన రాష్ట్రాన్ని గాడిన పెడదాం
## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**మంగళగిరి, నవంబరు 13, ప్రభాతవార్త :** ప్రజలందరూ కలసి రండి దారితప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెడదాం అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. సీఎం జగన్ మోడీ సమక్షంలో ప్రత్యేకహోదా,రైల్వే జోన్,విశాఖ ఉక్కు, కడప స్టీల్ ప్లాంట్ గురించి ఒక్కమాట మాట్లాడలేదు ఎందుకో చెప్పాలని లోకేష్ డిమాండ్ చేశారు. జగన్ ఎన్నికల ముందు ఊరంతా తిరిగి ముద్దులు పెట్టాడు.ఇప్పుడు ప్రజల్ని బాదుడే బాదుడు నిలువునా ముంచేస్తున్నారని ఆరోపించారు. సీఎం ఇంటి పక్కన మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు.గంజాయి మత్తులో సీఎం ఇంటికి కూతవేటు దూరంలో మృగాళ్ళు అత్యాచారాలు చేస్తున్న దుస్థితిలో రాష్ట్రంలో వైసీపీ పాలన సాగుతుందని ఎద్దేవ చేశారు.లోకేష్ సమక్షంలో పార్టీలోచేరిన తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నేత గొర్ల వేణుగోపాల్‌రెడ్డి,పలువురు వైసీపీ కార్యకర్తలకు పసుపు కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు.వేణుగోపాల్‌రెడ్డి ఆయన అనుచరుల్ని మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నా నన్నారు.వేణుగోపాల్‌రెడ్డి జగన్మోహనరెడ్డి బాధితుడని,మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కేకి కూడా బాధితుడని 2019ఎన్నికల్లో వైసీపీని గెలిపించడానికి ఎంతోమంది వేణుగోపాల్‌రెడ్డి త్యాగాలు చేశారన్నారు. చివరికి బాగుపడింది కేవలం నలుగురు రెడ్లు మాత్రమే సజ్జల రామకృష్ణారెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,వైవి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి ,నష్టపోయింది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కొన్నివేల మంది వేణుగోపాల్ రెడ్లు అని చెప్పుకొచ్చారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం మీరంతా తెలుగుదేశం పార్టీ మద్దతివ్వండి అందిర్ని మనస్ఫూర్తిగా పార్టీలోనికి ఆహ్వానిస్తున్నా అని పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆర్కే విధ్వంసం సృష్టిస్తున్నాడన్నారు.పేదల ఇళ్లు కూల్చడం ఆర్కేకి ఫ్యాషన్‌గా మారిందని ఇప్పటంలో ఆర్కే విమానాశ్రయం ఏమైనా కడుతున్నాడా;? అని ఎద్దేవా చేశారు.ఊరికి వెళ్లడానికి 20అడుగుల రోడ్డుంటే పేదల ఇళ్ళు కూల్చి ఊరిలో 120అడుగుల రోడ్డు ఎందుకు అని ప్రశ్నించారు.నేను చేసినా ఏ ఆరోపణకు ఆర్కే సమాధానం చెప్పలేదు.ఆయన మౌనం అంగీకారమే కదా అన్నారు.



టిడిపిలో చేరినవారిని కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న లోకేష్

# పాదయాత్రను అడ్డుకుంటే వెనక్కు తగ్గేదేలే!
## కేసులు పెట్టినా, జైలుకు పంపినా రైతుల కోసం వస్తాం: ప్రభుత్వం, వైసీపీ నేతలపై మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం

**అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** భారీ వర్షాల వలన ఎంత మంది రైతులు నష్టపోయారో తెలుసుకోలేని అసమర్ధస్థితిలో ప్రభుత్వం ఉందని మాజీ మంత్రిపరిటాల సునీత అన్నారు. రైతుల కోసం తెలుగు దేశం కార్యాలయంలో భాగంగా రాప్తాడు నియోజకవర్గంలో మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టిన పాదయాత్ర 2వ వారం రామగిరి మంలంలో కొనసాగింది. ఆదివారం జరిగిన పాదయాత్రకు రైతుల నుంచి అనూహ్య స్పందన కనిపించింది. ఉదయం గరిమేకలపల్లి నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఎం.సి.పల్లి, తిమ్మాపురం, పెద్దకొండాపురం, చిన్న కొండాపురం, మక్కినవారిపల్లి, పెదయ్యగారి కొట్టాల, పేరూరు డ్యాం కాలనీ నుంచిపేరూరు వరకు సాగింది. సుమారు 18 కిలోమీటర్ల మేర పాదయాత్ర జరిగింది. ప్రతి గ్రామంలో రైతులను కలుపుకుని వారికి జరిగిన పంట నష్టంను, ప్రస్తుతం పంటల పరిస్థితి అలాగే ప్రభుత్వం నుంచి అందుతున్న సాయం గురించి ఆరాతీశారు. చాలామంది రైతులు వాణిజ్య పంటల సాగుకు డ్రిప్ పరికరాలు సప్లై చేయలేదనే ఆవేదనతో పాటు ఈ ఏడాది ఇన్సురెన్స్ విషయంలో చాలా అన్యాయం జరిగిందన్న విషయాన్ని సునీత దృష్టికి తీసుకెళ్లారు. పంట నష్టం అంచనా వేయడానికి వ్యవసాయశాఖ సిబ్బంది వచ్చారా అన్నది ఆరాతీశారు. పాదయాత్ర అనంతరం సాయంత్రం పేరూరులోని డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి రైతుల సమస్యల మీద వినతిపత్రం అందజేశారు.



మాజీ మంత్రి పరిటాల సునీతను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

**రైతుల కోసం జైలుకు వెళ్లడానికైనా సిద్ధం.. మాజీ మంత్రి పరిటాల సునీత:** రైతుల సమస్యల్లో ఉన్నప్పుడు వారి కష్టాలు తెలుసుకునేందుకు నేను పాదయాత్ర చేస్తుంటే.. ఎమ్మెల్యే అనుమతులు ఇవ్వొద్దని పోలీసులకు చెబుతున్నారని పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. తానేమైనా యుద్దాలు చేయడానికి వెళ్తున్నానా.. లేక గొడవలు చేయడానికి వెళ్తున్నానా అంటూ సునీత ప్రశ్నించారు. రైతుల సమస్యలు తెలుసుకోవడం వారికి అండగా నిలబడటం ప్రతిపక్షాలుగా మాకు బాధ్యత ఉందని, పాదయాత్రను ఆపాలని చూస్తే మేము వెనక్కు తగ్గమని హెచ్చరించారు. పోలీసులు కేసులు పెట్టినా,జైలుకు పంపినా మేము పాదయాత్ర చేసి తీరుతామని యాత్ర ప్రారంభ సమయంలో సునీత స్పష్టం చేశారు. పోలీసులంటే మాకు కూడా గౌరవమని, వారు పరిధి దాటి వ్యవహరించినప్పుడే విమర్శలు ఉంటాయన్నారు. భారీ వర్షాలతో రైతులు నష్టపోతే ప్రజా ప్రతినిధులు ఒక్కరైనాపట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి పంటలను చూస్తే ఎంతనష్టపోయారన్నది తెలిసేదని సునీత అన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో పంట నష్టం వివరాలు కూడా లేకపోతే వాటి ద్వారారైతులకు ఏం భరోసా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ బటన్ ముఖ్యమంత్రిగా మారారని, కనీసం రైతుల కష్టాను తెలుసుకునే పరిస్థితుల్లో లేరన్నారు. మరోవైపు ఈఏడాది ఇన్సురెన్స్ ఇచ్చామని ఘనంగా చెప్పుకుంటున్న వైసీపీ నాయకులు ఒక్కసారి గ్రామాల్లోకి వచ్చి చూడాలన్నారు. ఒక్కో ఎకరానికి 20నుంచి 30వేలు పెట్టుబడి అయితే.. ఇన్సురెన్స్ 2వేలు గరిష్టంగా నాలుగు వేలు వచ్చిందన్నారు. తాజాగా భారీవర్షాలకారణంగా వేరుశెనగ, టమోటా, మిర్చి,బొప్పాయ ఇతర ఉద్యాన పంటలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రస్తుతం నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 30 నుంచి 50వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాను క్షేత్రస్థాయిలో తెలుసుకున్న అంశాలతో ప్రభుత్వానికి రైతుల తరుపు లేఖ రాస్తామని సునీత తెలిపారు.

# తెలుగు సినిమాలకే తొలి ప్రాధాన్యత

- తదుపరే డబ్బింగ్ చిత్రాలు
- టిఎస్, ఎపి ఎగ్జిబిటర్లకు తెలుగు నిర్మాతల మండలి లేఖ

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** పండుగల సమయాల్లో చిత్రాల విడుదలపై తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి కీలక నిర్ణయం తీసుకుంది. అనువాత చిత్రాలను పక్కనపెట్టి తెలుగు సినిమాలకే ప్రాధాన్యత నివ్వాలని ఎగ్జిబిటర్లకు సూచించింది. దీంతో ఈ విషయం సినీ చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశమైంది. ముఖ్యంగా వచ్చే ఏడాది సంక్రాంతి, దసరా తదితర పండుగలకు ఎగ్జిబిటర్లు తెలుగు సినిమాలను ప్రదర్శించేందుకు చర్యలు తీసుకోవాలని తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి స్పష్టం చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఎగ్జిబిటర్లకు తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి తాజాగా లేఖ రాసింది. తెలుగు చలన చిత్రాల పెరిగిన నిర్మాణ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకోవడంతో పాటు, నిర్మాతల శ్రేయస్సు కోరి తెలుగు సినిమాను కాపాడుకుందాం అనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపింది. వచ్చే ఏడాది సంక్రాంతి, దసరా పండగలకు స్ట్రయిట్ తెలుగు సినిమాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ విషయంపై ఇప్పటికే 2017 సంవత్సరంలో తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి సైతం నిర్ణయం తీసుకుందని ఆ లేఖలో వెల్లడించింది. అంతేకాకుండా స్ట్రయిట్ సినిమాలు ఉండగా, డబ్బింగ్ చిత్రాలకు థియేటర్లు ఎలా ఇస్తామంటూ గతంలో ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఘాటుగా వ్యాఖ్యలు చేశారని ఈ సందర్భంగా చలన చిత్ర నిర్మాతల మండలి గుర్తు చేసింది. ఈ నిర్ణయాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఎగ్జిబిటర్లంతా విధిగా పాటించి తెలుగు సినిమాలకు మాత్రమే ప్రాధాన్యత నివ్వాలని విజ్ఞప్తి చేసింది. కాగా వచ్చే ఏడాది సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య, బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి విడుదలకు ఏర్పాట్లు జరుగుతుండగా, మరోపక్క అనూహ్యంగా నిర్మాత దిల్ రాజు తమిళ హీరో విజయ్‌తో నిర్మించిన ద్విభాషాచిత్రం వారసుడు, అలాగే అజిత్ కుమార్ నటించిన తునీవ్ చిత్రాలను కూడా వచ్చే సంక్రాంతికే విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. వారసుడు, తునీవ్ లాంటి అనువాద చిత్రాలకు రెండో ప్రాధాన్యతగా ప్రదర్శించాలని, కేవలం తెలుగు చిత్రాలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ఎగ్జిబిటర్లకు రాసిన లేఖలో వెల్లడించింది. ఈ నేపథ్యంలో తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి తీసుకున్న ఈ నిర్ణయం కాస్తా వివాదాస్పదమవుతోంది.

# మోడీ పర్యటన రాజకీయ దురుద్దేశంతోనే
## సింగరేణి సంస్థలను జలగల్లా పీల్చివేస్తున్నారు: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటన రాజకీయ దురుద్దేశంతో కూడిందే తప్ప రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడేలా లేదని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. మోడీ ప్రభుత్వం నొప్పి లేకుండా జలగ ఎలా రక్తాన్ని పీల్చుతుందో అలాగే ప్రధాని మోడీ కూడా సింగరేణి సంస్థ రక్తాన్ని పీలుస్తున్నారని మండిపడ్డారు. సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, ఈటీ నర్సింహాతో కలిసి నారాయణ ఆదివారం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అవినీతి కుంభకోణానికి మోడీ ప్రభుత్వమే నాయకత్వం వహిస్తుందని నారాయణ విమర్శించారు. తమ కార్యాలయం లోపలికి ఎప్పుడు రాని పోలీసులు, మోడీకి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తే మాత్రం లోపలికి వచ్చారని.. ఈ పోలీసులు మోడీకి చెందిన కేంద్ర బలగాలా? లేదా కేసీఆర్ పోలీసులా? అనేది కేసీఆర్ తేల్చుకోవాలని సూచించారు. మునుగోడులో బీజేపీ ఓడిపోయిన నేపథ్యంలో ఆ పార్టీశ్రేణులు నిరాశ చెందకుండా ఉండేందుకే మోడీ తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వచ్చారని నారాయణ అన్నారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్రం దీనిని ప్రైవేటుపరం చేయలేదని.. అందుకే ఈ సంస్థను బతికి ఉండగానే చంపే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీలో పోలవరం, ప్రత్యేక హోదాలాంటి హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ఏపీలో వైకాపా బలంగా ఉండాలని, టీడీపీ బలహీనంగా ఉంటేనే బీజేపీ బలపడాలన్నదే బీజేపీ ఉద్దేశమన్నారు. సీఎం కేసీఆర్ రాజకీయ ఎత్తుగడల్లో తెలివైనవాడని అందుకే మునుగోడులో కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకొన్నారని తెలిపారు. సిద్ధాంత, విధానాలతోనే టీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చినట్టు నారాయణ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అవినీతి చిల్లరకొట్టుగా ఉంటే.. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత హోల్‌సేల్ సింగిల్ విండో కుంభకోణంగా మారిందని నారాయణ మండిపడ్డారు.




## గాంధీ పీస్ పిల్‌గ్రిమేజ్ అవార్డు అందుకున్న ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవిశంకర్

**వాషింగ్టన్, నవంబరు 13 :** ఆర్ట్ ఆఫ్ లివింగ్ సిద్ధాంతకర్త, ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవిశంకర్ అమెరికాలోని అట్లాంటాలో జరిగిన కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మక గాంధీ పీస్ పిల్‌గ్రిమేజ్ అవార్డు అందుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తన సందేశాల ద్వారా శాంతి స్థాపనకు కృషి చేస్తున్నందుకు రవిశంకర్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్‌కు చెందిన గాంధీ ఫౌండేషన్ ఆఫ్ యుఎస్ఎ ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేసింది. ఈ కార్యక్రమంలో మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్ మేనల్లుడు ఐజాక్ ఫారిస్, భారత కాన్సుల్ జనరల్ డాక్టర్ స్వాతి కులకర్ణి పాల్గొన్నారు. 'నేను ప్రపంచ శాంతికి కట్టుబడ్డాన్ను అన్న నినాదంతో రవిశంకర్ ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తూ శాంతి సందేశమిస్తున్నారు. హింసలేని ప్రపంచం లక్ష్యంగా ఆయన పర్యటిస్తున్నారు. ప్రస్తుతం రవిశంకర్ అమెరికా సంయుక్త రాష్ట్రాలలో పర్యటిస్తున్నారు.



# ఆలయ చరిత్రలోనే యాదాద్రికి రికార్డ్ స్థాయి ఆదాయం



**యాదగిరిగుట్ట, నవంబరు 13, ప్రభాతవార్త :** యాదాద్రి ఆలయ చరిత్రలోనే ఒకరోజు వివిధ కైంకర్యాల ద్వారా, కౌంటర్ల ద్వారా రికార్డు స్థాయి ఆదాయం ఆదివారం చేకూరింది .ఒక్కరోజులోనే 1,09,82,446 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు దాదాపు అన్ని విభాగాల నుండి గతంలో లేనివిధంగా ఎక్కువ ఆదాయం వచ్చింది ప్రధాన బుకింగ్ ద్వారా3,57,650 రూపాయలు,కైంకర్యములు ద్వారా 10,532 రూపాయలు, సుప్రభాతం ద్వారా 3వేల రూపాయలు, వ్రతాలు ద్వారా 13,44,800 రూపాయలు, ప్రచార శాఖ ద్వారా 2,16,600 రూపాయలు, విఐపి దర్శనం ద్వారా 22,65,000 రూపాయలు, యదారుషి నిలయం ద్వారా 2,01,332 రూపాయలు, ప్రసాద విక్రయం ద్వారా 37,36,550 రూపాయలు, పాతగుట్టద్వారా 3,37,650 రూపాయలు, కల్యాణ కట్ట ద్వారా 1,91,700 రూపాయలు, శాశ్వతపూజల ద్వారా 42,645 రూపా యలు, వాహన పూజల ద్వారా 32,500 రూపాయలు, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా 10,50,000 రూపాయలు, సువర్ణ పుష్పార్చన ద్వారా 2,83,160 రూపాయలు, వేద ఆశీర్వచనం ద్వారా 16,200 రూపాయలు, శివాలయం ద్వారా 19,300 రూపాయలు, అన్నదానం ద్వారా 1,78,827 రూపాయలు, బ్రేక్ దర్శనం ద్వారా 6,95,100 రూపా యలు వచ్చినట్లు ఆలయ అధికారులు వివరించారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా ఆలయ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రికార్డు స్థాయిలో గొప్పగా యాదాద్రి దేవస్థానానికి అత్యధిక ఆదాయం రావడం సంతోషంగా ఉందని సహకరించిన వారికి ప్రతిఒక్కరికి ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

# సాగర్‌మాత ఆలయంలో భక్తుల ప్రార్థనలు



**విజయపురిసౌత్, నవంబర్ 13 ప్రభాతవార్త** : విజయపురిసౌత్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సాగరమాత ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ విచారణ గురువు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ మాట్లాడుతూ సర్వ మానవ పాపాలను తొలగించేందుకు దైవ కుమారుడైన ఏసుక్రీస్తు మానవరూపాన్ని ధరించి నమస్త జీవకోటి ఆచరించాల్సిన విధి విధానాలను వెలుగులోకి తెచ్చారని వెల్లడించారు. ఏసుక్రీస్తు సూచించిన మార్గాన్నిప్రతి ఒక్కరూ అనుసరించాలని సాగర్‌మాత ఆలయ విచారణ గురువు హృదయకుమార్ పిలుపునిచ్చారు. శాంతిమార్గాన పయనిస్తూ శత్రువులను సైతం ఆప్యాయంగా దగ్గరకు తీసుకోవాలన్నారు. దైవ సందేశాన్ని పాటించి సమాజంలో మంచి వ్యక్తులుగా గుర్తింపు పొందాలని చెప్పారు. అనంతరం దివ్యబలి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

# మృతురాలి కుటుంబానికి బ్రహ్మారెడ్డి పరామర్శ

**విజయపురిసౌత్, నవంబర్ 13 ప్రభాతవార్త** : మూడు రోజుల క్రితం చింతలతండాలో మృతిచెందిన రమావత్ మల్లమ్మ కుటుంబాన్ని మాచర్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదివారం పరామర్శించారు. మల్లమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.20 వేలను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా మల్లమ్మ మృతి పట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట ఎన్.వీరాస్వామి యాదవ్, స్వామినాయక్, చంద్రానాయక్, పి.సత్యనారాయణ, పల్నాడు జిల్లా ఎస్.సి.సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.నాగేంద్రబాబు తదితరులు ఉన్నారు.



# నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

**దుర్గి, నవంబర్ 13, ప్రభాతవార్త :**

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు దుర్గి గ్రంథాలయ ఇన్‌చార్జి గ్రంథాలయాధికారి మాచర్ల మెర్సి తెలిపారు. సోమవారం గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం వేడుకలు, బాలల దినోత్సవం నిర్వహిస్తామన్నారు. 15వ తేదీ పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠన ప్రాముఖ్యత, 16వ తేదీ గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ యస్.ఆర్ రంగనాదన్, పాలూరి నాగభూషణం, ఐయ్యంకి వెంకటరమణయ్యలను స్మరించుకోవటం జరుగుతుందన్నారు. 17వ తేదీ కవి సమ్మేళనాలు, సెమినార్‌లు, రచయితల సందేశాలు, 18వ తేదీ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, క్రీడా పోటీలు, 19వ తేదీన దిశా చట్టం, మహిళా సాధికారతపై చర్చ, 20వ తేదీ వారోత్సవాల ముగింపు, డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన , సామూహిక స్వీయ పఠనం నిర్వహించటం జరుగుతుందన్నారు. పోటీలలో పాల్గొనే విద్యార్థిని, విద్యార్థులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందచేస్తామన్నారు. వివరాలకు 9963191531 సెల్ నెంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

# సాఫ్ట్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ

**విజయపురిసౌత్, నవంబర్ 13 ప్రభాతవార్త** : ఏపి గురుకుల డిగ్రీ కళాశాలలో మూడు రోజుల పాటు సాఫ్ట్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వై.ఎన్.ఎస్.చౌదరి తెలిపారు. కళాశాల పూర్వ విద్యార్థులైన, అమెరికాలో పని చేస్తున్న పి.హర్షవర్ధన్, డాక్టర్ ఎం.అశోక్‌కుమార్‌లు ఆన్‌లైన్ ద్వారా కళాశాలలోని విద్యార్థులకు క్లాసులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ శిక్షణలో ఆత్మస్థైర్యం, ఆంగ్ల మాధ్యమంపై అవగాహన, నైపుణ్యం, కార్పోరేట్ స్థాయిలో నడవడిక, ఇంటర్వ్యూ నైపుణ్యాలు వంటి పలు అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్డ్‌లుగా ఫ్రెండ్‌షిప్ సొసైటీ వారి సహకారంతో ఏ లైఫ్ ఫౌండేషన్ యుఎస్ఏ వారు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హార్టికల్చరిస్ట్ టి.పద్మారావు, కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎం.బాషా, అధ్యాపకులు వినయ్‌బాబు, రామాంజనేయులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**తాడేపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త :**

తాడేపల్లి శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14నుంచి 20వ తేది వరకు స్థానిక తాడేపల్లి శాఖ గ్రంథాలయం నందు నిర్వహించనున్నారు.కార్యక్రమంలో 14వ తేది నెహ్రూ జన్మదినం సందర్భంగా దేశభక్తి గీతాల పోటీలు,15వ తేది పుస్తక ప్రదర్శన,16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ఎస్ఆర్ రంగనాథన్ పాతూరి నాగభూషణం,అయ్యంకి వెంకట రమణయ్య లను స్మరించుకుంటూ సమ్మేళనం,17న కవి సమే ్మళనం సెమినార్లు నిర్వహించబడును.18న ప్రాథమిక మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు క్విజ్ పోటీలు నిర్వహించబడును.19న దిశ మరియు మహిళా సాధికారికత పైచర్చ జరుగును మరియు మహిళలకు విద్యార్థులకు రంగవల్లి కార్యక్రమం నిర్వహించబడును.20వ తేదిన డిజిటల్ గ్రంథాలయంపై అవగాహన చర్చ వంటి కార్యక్రమాలు ఉంటాయని,ఈ వారం రోజుల్లో వివిధ విభాగాల్లో పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి షేక్ నాగూర్ భాష తెలిపారు.

# శరణాలయం బాలబాలికలకు దుప్పట్లు,టవల్స్ పంపిణీ

**తాడేపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త** : చినకాకాని ఫైన్ ఆనంద్ శరణాలయంలో మంగళగిరి రాంబాబు టిఫిన్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం బాలబాలికలకు దుప్పట్లు,టవల్ ్స,టిఫిన్ పంపిణీచేశారు.ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు హాజరై బాలబాలికలకు దుప్పట్లు,టవల్స్ టిఫిన్ పంపిణీచేశారు.అనంతరం మురుగుడు మాట్లాడుతూ ఈ శరణాలయంను 2006లోతాను నవులూరులో ప్రారంభించానని,అయితే ఆనాడు రేకుల షెడ్డులో ఉండేదని,ఈనాడు దాతల సహకారంతో చినకాకాని శరణాలయం అని రంగులతో నిర్మాణం జరిగి బాలబాలికలకు ఎంతో ఉపయోగకరంగా ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు.డిజి నాయక్ దంపతులు మంచి సంకల్పంతో అనాథ బాలబాలికలను చేరదీసి చదివించి మంచి పౌరులుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు.టిఫిన్ సెంటర్ రాంబాబు చలికాలంలో పిల్లలకు దుప్పట్లు,టవల్స్,టిఫిన్ పంపిణీ చేయడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో నగర సంఘం నాయకులు పందేటి సాంబశివరావు,జుఝ్రూ ఏడుకొండలు,ఫైన్ ఫౌండేషన్ చైర్మన్ డిజి నాయక్,శరణాలయం నిర్వాహకురాలు సంధ్యారాణి,సుంకర చరణ్,జె.కిరణ్‌కుమార్,కె.ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# జోన్-2 ప్రెసిడెంట్‌గా బెజవాడ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వసీమ్‌బేగ్

**విజయవాడ కార్పొరేషన్, నవంబరు 13, ప్రభాత"వార్త" :**

బెజవాడలో జరిగిన రాష్ట్ర టౌన్‌ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్‌లో బెజవాడలో టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న వసీమ్ బేగ్ జోన్-2 ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. విజయవాడలో ఆదివారం ఈ ఎన్నికకు రాంబాబు అధికారిగా, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ నాయుడు, కిషోర్‌లు పర్యవేక్షకులుగా నిర్వహించిన రాష్ట్ర టౌన్‌ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్ జనరల్ బాడీ మీటింగ్‌లో ఏకగ్రీవంగా సభ్యులందరి సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా కె.వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా పి.మోహనబాబు, ఉపాధ్యక్షులుగా బి.మురళిగౌడ్, శ్రీనివాస్, అబ్దుల్ సత్తార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ట్రెజరర్‌గా వి.వెంకటకృష్ణ, ఈసి మెంబర్లుగా జి.వెంకటేశ్వరరావు, వి.శేషగిరి, ఎన్.గిరి, జి.కృష్ణ, వి.జగదీష్'లు, జోన్-1 ప్రెసిడెంట్‌గా జగదీష్, జోన్-2 ప్రెసిడెంట్‌గా వసీమ్ బేగ్, జోన్-3 ప్రెసిడెంట్‌గా కృష్ణసింగ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్ సభ్యులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, రావాల్సిన వాటిని సాదించుకుంటామని, అందుకు ప్రతి ఒక్కరు దీనికి సహకరించాలన్నారు. ముఖ్య అతిథులుగా గంధం ప్రసాద్, రఘునందనరావు, రంగప్రసాద్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు ఏవి?

## 'జగనన్న ఇళ్ళు - పేదలకు కన్నీళ్లు'లో 'చిల్లపల్లి' సూటిప్రశ్న

**మంగళగిరి, నవంబర్ 13, ప్రభాతవార్త** : జనసేన పార్టీ ఆధ్వర్యంలో 12,13,14తేదీల్లో నిర్వహించు జగనన్న ఇళ్ళు-పేదలందరికీ కన్నీళ్ళు అనే సామాజిక పరిశీలన కార్యక్రమంలో భాగంగా 13వ తేదీ రెండోరోజు దుగ్గిరాల మండలంలోని జగనన్న కాలనీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు పరిశీలించి అక్కడ పరిస్థితులను ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ...జనావాసంలేని కరెంటు సౌకర్యం,రోడ్డు సౌకర్యం,నీటి సౌకర ్యం మౌలిక సదుపాయాలు లేని విష సర్పాలు సంచరించే పొలాల మధ్యలో గుట్ట ప్రాంతంలో పేదలకు ఇళ్ళు నిరి ్మంచి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని అన్నారు.ఈ ప్రభుత్వం వారు కళ్ళు తెరచి పేదలకు కట్టించిన ఇళ్ళకు వచ్చి ఒక్కసారి చూసి వాళ్ళకి ఎలాంటి మౌలిక సదుపాయాలు కావాలో కల్పించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో జనసేన మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు,చేనేత రాష్ట్ర కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు,తదితరులు పాల్గొన్నారు



# 'గానకోకిల' సుశీల జన్మదినోత్సవ వేడుక

**గుంటూరు కల్చరల్, నవంబర్ 13, ప్రభాతవార్త :**

ఆరు దశాబ ్ధలకు పైగా వివిధ భారతీయ భాషల్లో 50వేల పాటలకు పైగా పాడిన గాయనీ గాయకులందర్ని ఉత్తేజపరుస్తూ ఆదర్శమూర్తిగా వెలుగొందుతున ్న గానకోకిల సుశీల ఆయురారోగ్యాలతో వంద సంవత్సరాలు జీవించాలని అవగాహన మనమూ పాడుదాం రండి బృందసభ్యులు ఆకాంక్షించారు. అవగాహన సంస ్థ కార్యాలయంలో గానకోకిల,గాన సరస్వతీ మెలోడిక్వీన్ సుశీల జన్మదినోత్సవ కార్యక్రమం జరిగింది.గాయకుడు టి.సాయి బాబు మాట్లాడుతూ కోకిలగాత్రంతో వేలాది పాటలు పాడి శ్రోతల హృదయాల్లో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్న గాయనీమణి సుశీల 85వ పుట్టినరోజు జరుపుకోవడం సంతోషకరమైన విషయమన్నారు.రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ భాష ఏదైనా పాటను అర్థం చేసుకుని భావంలో లీనమై పరవశం చెందుతూ పాడటం సుశీల ప్రత్యేకత అన్నారు.సుశీల పాటలను మొగిలి,రవిచంద్ర,రాజశేఖర్ తదితరులు ఆలాపించారు.



# 'ఐకమత్యంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి'

**గుంటూరు విద్య, నవంబర్ 13, ప్రభాతవార్త :**

సమాజంలోని బ్రాహ్మణులంతా ఐక్యమత్యంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని బ్రాహ్మణ ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమ సేవా సమితి జిల్లా అధ్యక్షులు జే.పార్ధసారధి ఆకాంక్షించారు.స్థానిక ఏటి అగ్రహారం పరిధిలోని సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో ఆదివారం ద్వాదశ కార్తీక వన సమారాధన మహోత ్సవాన్ని ఘనంగా నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలన అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న 32వ డివిజన్ కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ ఆచారి మాట్లాడుతూ బ్రాహ్మణులంతా ఒకే తాటిపై ఉండి రాష్ట్ర ప్రభుత్వ పథకాలన్నింటిని అందిపుచ ్చకోవాలన్నారు.బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షులు సిరిపురపు శ్రీధర్ మాట్లాడుతూ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని స్పష్టంచేశారు. .సేవా సమితి నిర్వహించే సేవా కార్యక్రమాలకు బ్రాహ్మణ ప్రముఖులు పులిపాక లక్ష్మీపద్మజ రూ.50,000లు విరాళంగ అందించారు.జ్యోతిష్యం వాస్తు శాస్త్రాల్లో రెండు పిహెచ్‌డిలు అతిపిన్న వయస్సులో పూర్తిచేసిన అరిపిరాల యోగానంద శర్మ,ఈటివి పాడుతా తీయగా ఫైనల్ ్స విజేత వేటూరి గాయత్రిలను ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమ సేవా సమితి తరుపున ఘన సత్కారం గావించారు.



# 'సక్రమ ఆహార అలవాట్లతోనే ఎముకలు,కీళ్ళ వ్యాధుల నియంత్రణ'

**గుంటూరు కల్చరల్, నవంబర్ 13, ప్రభాతవార్త :**

బాల్యం,యవ్వనం నుండి ఆహార నియమాలు వ్యాయామం విషయాల్లో తగుజాగ్రత్తల్ని క్రమశిక్షణను పాటిస్తూ ఉంటే ఎముకల అరుగుదల,మెత్తబడటం,కీళ్ళ సమస్యలు తదితరాల్ని నియంత్రించవచ్చని అవగాహన సంస్థ నిర్వహించిన ఆరోగ్యసభలో ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ వై సుబ్రహ్మణ్యం అన్నారు.అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఆరోగ్యసభకు సంస్థ సీనియర్ సభ్యులు పి.భాస్కరరావు అధ్యక్షత వహించారు.డాక్టర్ వై.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎముకల అరుగుదల జన్యుపరంగా దొడ్డికాళ్ళ వలన జీవనశైలి వలన జరుగుతుందని మంచి ఆహారం తీసుకుంటూ,బరువును అదుపులో ఉంచుకుంటూ వ్యాయమం చేస్తూ అరుగుదల సమస్యను నియంత్రించుకోవచ్చన్నారు.అవసరమైన మేరకు మందులపై ఆధారపడాలని,మోకాళ్ళ ఆపరేషన్లు కూడా చివరిదశలో చివరి ఆప్షన్గఆ చేయించుకోవాలన్నారు.ఆరోగ్య సభానంతరం డాక్టర్ సుబ్రహ్మణ్యంను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో అంజిరెడ్డి,సుబ్రహ్మణ్యం,కె.వి.ఆర్.రెడ్డి తదితరులు ప్రసంగించారు.




# సమాజ్‌వాదీ నేత వైవీ సురేష్‌కు నివాళి

**గుంటూరు విద్య, నవంబర్ 13, ప్రభాతవార్త :**

సమాజ్ వాది పార్టీ నాయకులు,బిఎస్పీ,బలహీన వర్గాలనేత స్వతంత్ర ఉద్యమకారుడు వైవీ సురేష్ 11వ రోజున సంస్మరణ సభ ఆయన స ్వగ్రామం వట్టిచెరుకూరు మండలం యామర్రులో జరిగింది.గ్రామంలో బిసీ బహుజన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సురేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.బిసీ బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు మాట్లాడుతూ సురేష్ పార్టీలో బహుజన,బీసీ ఉద్యమాల్లో క్రియాశీలిగా గళాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా వినిపించిన ఉద్యమకారుడన్నారు.కార ్యక్రమంలో రజక జనసేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు,ప్రముఖ లాయరు ఎల్ దస్తగిరి,కెవిఎస్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బి.విజయభాస్కరరావు,బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొంతా నాగేశ్వరరావు,కాసాల జాకోబ్,గంగోలు శామ్యూల్,రామరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ పోటీ పరీక్షలకు శిక్షణ

**గుంటూరు విద్య, నవంబర్ 13, ప్రభాతవార్త :**

కేంద్రప్రభుత్వం అగి ్నవీర్ వాయు స్కీమ్ కింద వివిధ కేటగిరిల క్రింద ఉద్యోగాలను భర్తీ చేసే ప్ర క్రియలో భాగంగా నిర్వహించే పరీక్షలకు ఆసక్తి ఉన్న అభ్యర్థులకు శిక్షణకోసం ప్రిపరేటరీ కోర్సు మెటీరియల్‌ను అందిస్తుందని క్యాడెట్స్ డిఫెన్స్ అకాడమీ నిర్వాహకులు తెలిపారు.ఎయిర్ ఫోర్స్ ఎక్స్ కేటగిరి గ్రూపు కోసం "వి"యాప్ పై ప్రిపరేషన్ మెటీరియల్ అందిస్తుందని అన్నారు.ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పరీక్షల కోసం అకాడమీ అత్యుత్తమ టీచర్ల ద్వారా ప్రత్యక్ష తరగతులు,మాక్ పరీక్షలను అందుబాటులో ఉంచిందని అన్నారు.

# అలరించిన వేణుగాన శాస్త్రీయ సంగీత కచేరి

**గుంటూరు కల్చరల్, నవంబర్ 13, ప్రభాతవార్త** : స్థానిక లక్ష్మీపురంలోని శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం నెలవారి కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీ త్యాగరాజ కళావేదికగా విద్వాన్ హేరంబ,విద్వాన్ హేమంత్‌ల వేణుగాన యుగళ శాస్త్రీయ సంగీత కచేరీ పలు వాగ్గేయకార కీర్తనలతో శ్రావ్యంగా జరిగింది. వీరికి వయోలిన్‌పై వప్పుగ్యాన్ దేవ్ చెన్నై,మృదంగంపై పి.ఎస్.ఫల్గున్,ఘటంపై హరిబాబు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. సంస్థ సహాయ కార్యదర్శులు గిరిజాశంకర్,వల్లూరి కృష్ణకిషోర్ కళాకారులను సత్కరించారు.




# అభ్యుదయ,భావయువ కవిశ్రీ వశిష్ట సోమేపల్లి

## --కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్

**గుంటూరు కల్చరల్, నవంబర్ 13, ప్రభాతవార్త :**

30వసంతాల నవ యువకుడు తన రచనల ద్వారా తెలుగు సాహిత్య లోకాన్ని కొత్త పుంతలు తొక్కిస్తూ వర్తమాన సాహితీవేత్తలకు స్ఫూరివశిష్ట సోమేపల్లి స్ఫూర్తిదాయకంగా ఉన్నారని ప్రముఖకవి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పేర్కొన్నారు.జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత సోమేపల్లి వెంకటసుబ్బయ్య కుమార్డు శ్రీ వశిష్ట సోమేపల్లి రాసిన ''ఆకురాలిన చప్పుడు" పుస్తకావిష్కరణ సభ స్థానిక లక్ష్మీపురంలోని కాటన్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించారు.పుస్తకాన్ని ఆవిష్కరించి శ్రీవశిష్ట అమ్మమ్మ సౌభాగ్యమ్మకు అందజేసిన అనంతరం ముఖ్యవక్తగా పాల్గొన్న డాక్టర్ శివశంకర్ మాట్లాడుతూ ప్రకృతి,రైతుల ఆక్రందన,అబలలపై అత్యాచారాలు,విధ్వంసం,వలసకూలీలు వంటి కవితలు ద్వారా తన మొదటి ప్రచురణ ద్వారా తనలోని సామాజిక దృక్కోణాన్ని ఆవిష్కరించాడని చెప్పారు.సభకు అధ్యక్షత వహించిన అభ్యుదయ రచయితల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఒక కంటిలో అగ్ని మరొక కంటిలో ఆశువులు కవికి ఉండాల్సిన లక్షణాలన్నారు.సాహిత్య శిల్పి వెంకటసుబ ్బయ్య వారసునిగా శ్రీ వశిష్ట ఉన్నత సాహిత్య పీఠం అధిరోహించాలని ఆకాంక్షించారు.సాహితీవేత్తలు చలపాక ప్రకాష్,అనిల్ డ్యాని,మందరపు హైమావతి లు పుస్తకాన్ని విశ్లేషించారు.సభకు జిల్లా రచయితల సంఘం కార్యదర్శి ఎస్.ఎం.సుభాని స్వాగతం పలుకగా సాహితీవేత్తలు రావెల సాంబశివరావు డాక్టర్ విజయ్ కోగంటి డాక్టర్ వి.నాగరాజ్యలక్ష్మీ,నానా,పలువురు సాహితీవేత్తలు,సోమపల్లి కుటుంబ సభ్యులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# భరతమాత పూజా దినోత్సవ వేడుకలు ప్రారంభం

**గుంటూరు కల్చరల్, నవంబర్ 13, ప్రభాతవార్త** :స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీ పద్మావతి కళ్యాణమండపం వేదికగా ఆదివారం ఉదయం సంస్కార భారతీ అధ్యక్షులు ఇండ్ల శ్రీధర్ వారి బృందం ఆధ్వర్యంలో ప్రారంభమైనాయి.ఈ సందర్భంగా ఆలయపాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య విద్యార్థిని విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ సంస్కారం అంటే మంచి నడవడిక,పెద్దలను గౌరవించడం తోపాటు చక్కటి విద్య అభ్యసించడం వంటివి అన్నారు.ఇటువంటి కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న సంస్థ అధ్యక్షులు ఇండ్ల శ్రీధర్ బాబు వారి బృందాన్ని ప్రశంసించారు.ఉదయం కార్యక్రమాలలోల భాగంగా ఒకటి నుండి 10వ తరగతి వరకు భారతమాత చిత్రపటానికి రంగులు వేసే పోటీలు,సుమతి శతక పద్యాల పోటీలు,దేశభక్తి బృంద గీతాల పోటీలు జరిగాయి.ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ నవంబర్ 13నుంచి జనవరి 25వరకు ప్రతి ఆదివారం జరుగుతాయని విద్యార్థులకు పలు రంగాల్లో పోటీలు జరుగుతాయని,విజేతకు జనవరి 26న బహుమతి ప్రదానం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో పలు ప్రాంతాల పాఠశాలల విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్థిక వ్యవస్థ పతన దిశలో ప్రపంచదేశాలు

## --ప్రముఖ ఆర్థికరంగ విశ్లేషకులు డి.పాపారావు

**గుంటూరు కల్చరల్, నవంబర్ 13, ప్రభాతవార్త** : 1979-80సంవత్సరం వరకు అమెరికా బ్రిటన్‌లతోపాటు ప్రపంచంలోని పెట్టుబడిదారీ దేశాల్లో సంక్షేమ రాజ్యం అమల్లో ఉండేదని 80వ దశకంలో పెట్రోలియం ధరలు ఆరోగ్యంగా పెరగటం ద్వారా మధ్య రాజ్యంలో ద్రవ్యోల్బణం పెరిగి సంక్షోభంలోనికి నెట్టబడిందన్నారు .ఆదివారం స్థానిక బ్రాడీపేట సిపిఎం కార్యాలయం కొరటాల సత్యనారాయణ సమావేశ మందిరంలో కామ్రేడ్ పురుషోత్తమ రాజు 19వ వర్ధంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ పరిస్థితులు "భారతదేశ ఆర్థిక స్థితి-గతి,గమనం" అంశంపై సిహెచ్ శివారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాపారావు మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు భిన్నంగా మనదేశ ఆర్థ్ిక వ్యవస్థ లేదన్నారు.ప్రపంచంలోనే పెట్టుబడిదారీ వ్యవస్థ తన మరణ శాసనం తనకు తానే రాసుకుంటుందని విమర్శించారు.అనేక ప్రపంచ దేశాలతో పాటు భారతదేశంలోని ఆర్థిక విధానాలు,ఆర్థిక అభివృద్ధి పేరుతో జరుగుతున ్న ప్రచారాలు నీటి బుడగలాంటివేనని విశ్లేషించారు."లౌకికవాదం-తాత్వికత పరిణామ క్రమం"పై ఎన్వి నరసింహారావు అధ్యక్షతన డాక్టర్ వి.అంజిరెడ్డి ప్రసంగించారు.ప్రపంచీకరణ-మతం" అంశంపై జనసాహితీ అధ్యక్షులు కామ్రేడ్ దివికుమార్ ముఖ్యవక్తగా మాట్లాడగా సభకు బి.విజయభాస్కరరావు అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో మెమోరియల్ ట్రస్టు ఉపాధ్యక్షులు పి.పోలేశ్వరరావు,కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వర్లు,కామ్రేట్ పురుషోత్తమ రాజు మెమోరియల్ ట్రస్టు కార్యవర్గ సభ్యులు వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర ్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

వట్టిచెరుకూరు,నవంబర్ 13, ప్రభాతవార్త : వట్టిచెరుకూరు మండల కేంద్రంలో గల గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం నుండి గురువారం వరకు వివిధ ఆసక్తికర కార్యక్రమాలతో జరగనున్నాయి.గ్రంథాలయ అధికారిణి ఎన్.కనకదుర్గ మాట్లాడుతూ ఉదయం 10గంటలకు వట్టిచెరుకూరు గ్రంథాలయ నిర్మాణ దాత కుమార్డు మన్నె వెంకట తిరుపతిరావు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయజెండా ఆవిష్కరిస్తారని తెలిపారు. భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం,బాలల దినోత్సవం పురస్క రించుకొని జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్గు గ్రహీత నాదెండ్ల అప్పారావు మాస్టారుచే ప్రసంగం విద్యార్థులు,పాఠకులు,గ్రామస్తుల నడుమ జరగనున్నట్లు తెలిపారు.ఈ వారోత్సవాల సందర్భంగా చాలాకాలం క్రితం గ్రంథాలయం నుంచి పాఠకులు తీసుకెళ్ళిన గ్రంధాలు,పాఠ్యపుస్తకాలు ఫైన్ లేకుండా తీసుకోబడునని తెలిపారు.నూతనంగా మెంబర్‌షిప్ కోరుకునే పాఠకులకు పెద్దవారికి రూ.100లు, విద్యార్థులకు రూ.50లు సాధారణ రుసుమ కలి ్పంచినట్లు తెలిపారు.గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పడాలనుకునే దాతలు 90636 19056 నంబర్‌లో సంప్రదించాలని గ్రంథాలయ అధికారిణి ఎన్.కనకదుర్గ తెలిపారు.



ఆట



# టి20 విశ్వవిజేత ఇంగ్లండ్

## ఐదు వికెట్ల తేడాతో పాకిస్థాన్ ఓటమి
## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్, సిరీస్‌గా శామ్‌కర్రన్

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ జట్టు నిలిచింది. ఇంగ్లండ్ బౌలర్లు, బ్యాటర్లుకూడా సమిష్టిగా రాణించడంతో పాకిస్థాన్‌ను తక్కువస్కోరుకే పరిమితంచేసారు. బెన్‌స్టోక్స్ అజేయంగా అర్ధశతకం బాదాడు. ఇంగ్లండ్ మరో ఓవర్ మిగిలి ఉండగానే ఫైనల్ మ్యాచ్ గెలిచింది. ఇంగ్లండ్ బౌలర్లలో సామ్‌కర్రన్ మూడు వికెట్లు తీసుకోగా ఆదిల్‌రషీద్ రెండు వికెట్లుతీసాడు. ఇంగ్లీష్‌జట్టు టి20 ప్రపంచకప్ గెలవడం రెండోసారి.
2019 వన్డే వరల్డ్‌కప్‌ను సైతం ఆజట్టే గెలిచింది. ఐదు వికెట్ల తేడాతో పాకిస్థాన్‌పై విజయం సాధించిన ఇంగ్లండ్ జట్టులో అటు బ్యాటర్లు, ఇటు బౌలర్లు కూడా సమిష్టిగా రాణించాడు. పాకిస్థాన్‌ను 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 137 పరుగులకే కట్టడిచేసిన ఇంగ్లండ్ బెన్‌స్టోక్స్ దుమ్మురేపడంతో ఫైనల్‌లో విక్టరీకి చేరువచేసింది. 30 ఏళ్లక్రితం 1992 ప్రపంచకప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌లో ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది. 2010లో తొలిసారి టి20 ప్రపంచకప్‌ను గెలిచింది. ఎంసిజిలో టాస్ గెలిచిన జోస్ బట్లర్ ఎలాటి సంకోచం లేకుండా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు.
కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ ఇంగ్లీష్ బౌలర్లు సత్తా చాటారు. ఫస్ట్ హాఫ్‌లో పాకిస్థాన్‌బాగానే ఆడింది. 11 ఓవర్లు ముగిసేసమయానికి రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 84 పరుగులుచేసింది. దీనితో 160 పరుగులుచేస్తుందని అందరూ అంచనావేసారు. ఆతర్వాతనే ఇంగ్లండ్ బౌలర్ల మ్యాజిక్ మొదలయింది. బాబర్ ఆజమ్‌ను ఆదిల్‌రషీద్ పెవిలియన్ చేర్చగా షాన్ మసూద్ షాదాబ్‌ఖాన్ కాసేపు క్రీజులో నిలిచారు. వీరిద్దరూ ఔట్ అయ్యాక పాకిస్థాన్ బ్యాటర్లు పెవిలియన్ క్యూకట్టారు. దీనితో పాకిస్థాన్ 20 ఓవర్లలో 137/8కే పరిమితం అయింది. ఇంగ్లండ్ బౌలర్లలో సామ్‌కర్రన్ నాలుగు ఓవర్లలో 12 పరుగులుమాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీస్తే ఆదిల్‌రషీద్ నాలుగు ఓవర్లలో 22 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీసాడు.స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ తొలి ఓవర్‌లోనే అలెక్స్ హేల్స్ వికెట్ నష్టపోయింది.
ఫిలిప్స్ సాల్ట్ 12పరుగులకే ఔట్ అయ్యాడు. 32పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. ఫామ్‌లో ఉన్న జోస్ బట్లర్‌ను హారిస్ రవూఫ్ ఔట్‌చేయడంతో 45 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్ జట్టు కష్టాల్లోపడింది. ఈ దశలో హ్యారీబ్రూక్ 20తో కలిసి బెన్‌స్టోక్స్ పరిస్థితిని చక్కదిద్దాడు. జట్టుస్కోరు 84 పరుగులవద్దబ్రూక్ ఔట్ కాగా మొయిన్ ఆలీ 13 బంతుల్లో 19 పరుగులుచేసి దూకుడుచూపించాడు. దీనితో ఇంగ్లండ్‌విజయం ఖాయం అయింది. మహ్మద్ వసీంజూనియర్ బౌలింగ్‌లో విజయం ముంగిట మొయిన్ ఆలీ ఔట్ అయినా అర్ధసెంచరీచేసిన బెన్‌స్టోక్స్ ఇంగ్లండ్‌ను గెలిపించాడు. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌కు శాంకర్రన్ ఎంపికయ్యాడు.

## పాక్‌పై ప్రతీకారం తీర్చుకున్న భారత్ ఫ్యాన్స్!




**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ ఫైనల్‌లో ఇంగ్లండ్ విజయంసాధించినట్లు వార్త తెలియగానే భారత్ ఫ్యాన్స్ సోషల్‌మీడియాలో పాక్‌పై తమ కసినంతా తీర్చుకున్నారు. సెమీఫైనల్‌లో ఇంగ్లండ్‌చేతిలో భారత్ పది వికెట్ల తేడాతో ఓడగానే పాకిస్థాన్ ఫ్యాన్స్ తెగరెచ్చిపోయారు. ఆదేశప్రధానిమొదలు చేతిలో సెల్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కడూ భారత్‌ను తెగట్రోల్‌చేసారు. దీనితో టీమిండియా ఫ్యాన్స్ ఇపుడు టైమ్‌రావడంతో రెచ్చిపోయారు. పాకిస్థాన్ ఓటమిని తమ గెలుపుగా సంబరాలు చేసుకున్నారు.
పాకిస్థాన్‌ను ట్రోల్‌చేస్తూ తమ ప్రతీకారంతీర్చుకున్నారు. టీమిండియా ఫ్యాన్స్ క్రికెట్‌గ్రౌండ్‌లో పాక్ అభిమానులవైపు చూసిన చూపులు పాక్ ఫ్యాన్స్‌కు ఎక్కడో తగిలాయి. పాక్ ఓటమితో ఆదేశ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ బ్రోకెన్ హార్ట్ సింబల్‌ను ట్వీట్‌చేసాడు. దీనిపై భారత్‌నుంచి మహ్మద్‌షమీ స్పందిస్తూ సారీ బ్రదర్ ఇట్స్ కాల్ కర్మ అని బదులిచ్చాడు. పాకిస్థాన్ ఓటమిపై ఇండియా ఫ్యాన్స్ ఎంత ట్రోల్‌చేసారంటే ట్విట్టర్‌లో ఇండియన్స్ అనే పద్ద జోరుగాట్రెండ్ అయింది.

## ఫైనల్‌లో దుమ్మురేపిన ఇద్దరు ఇంగ్లీష్ బౌలర్లు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌ఫైనల్‌లో టాస్‌ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్ 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 137 పరుగులుచేసింది. ఇంగ్లీష్‌జట్టులో శామ్‌కర్రన్, ఆదిల్‌రషీద్‌లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో పాక్ బ్యాటర్లు దూకుడుకు బ్రేకులు పడ్డాయి. 11 ఓవర్లుముగిసేసరికి 84/2తో భారీ స్కోరు సాధించేలా కనిపించిన పాకిస్థాన్ వరుసవిరామాల్లో వికెట్లు నష్టపోయింది. తక్కువస్కోరుకేపరిమితం అయింది. న్యూజిలాండ్‌పై సెమీస్‌లో రాణించిన పాక్ ఓపెనర్లు ఫైనల్‌లో బోర్లా పడ్డారు. 29పరుల వద్ద సామ్‌కర్రన్ రిజ్వాన్‌ను బౌల్డ్‌చేసాడు. పవర్‌ప్లే ముగియగానే స్పిన్నర్ ఆదిల్‌రషీద్‌ను రంగంలోకి దింపిన కెప్టెన్ జోస్ బట్లర్ ఫలితం సాధించాడు. రషీద్ తన తొలిబంతికే మహ్మద్ హ్యారిస్‌ను ఔట్‌చేసాడు. దీనితో పాక్ 45పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. మరో ఎండ్‌లో ఉన్న బాబర్ ఆజమ్ మసూద్‌తోకలిసి ఇన్నింగ్స్ నడిపించాడు. అయినా రషీద్ 32 పరుగులవద్ద కాట్ అండ్ బౌల్డ్‌గా పెవిలియన్‌కు పంపించాడు. కాసేపటికా ఇఫ్తికార్ అహ్మద్; స్టోక్స్ బౌలింగ్‌లోఔట్ అయ్యాడు. 12.2 ఓవర్లలో పాక్ 85 పరుగులవద్ద నాలుగో వికెట్ పడింది.ఇన్నింగ్స్ 17వ ఓవర్‌లో సామ్‌కర్రన్ బౌలింగ్‌లో మసూద్ ఔట్ కాగా తర్వాత ఓవర్‌లో షాదాబ్‌ఖాన్‌ను క్రిస్ జోర్డాన్ పెవిలియన్‌చేర్చాడు. 19వ ఓవర్‌లో మహమ్మద్‌నవాజ్, 20వ ఓవర్‌లో మహ్మద్ వసీమ్ జూనియర్ ఔట్ కావడంతో పాక్ 20 ఓవర్లలో 8 వికెట్లనష్టానికి 137 పరుగులకే ఆలౌట్ అయింది.



## టి20 ప్రపంచకప్ ఓటమి ఫలితం
## బిసిసిఐ మదిలో కొత్తరూల్!

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో భారత్ ఘోరంగా ఓటమి పాలవడంపై బిసిసిఐ సీరియస్‌గా ఉంది. వచ్చే టి20 నాటికి భారత జట్టును ఆమూలాగ్రం ప్రక్షాళన చేయాలనిచూస్తోంది. 30ఏళ్లకుపైబడిన వారిని టి20 జట్టుకు ఎంపికచేయకూడదని భావిస్తోంది. అదే జరిగితే మంచి ఫామ్‌లో ఉన్న సూర్యకుమార్‌యాదవ్, విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మలకు కూడా కాలం చెల్లుతుంది. టి20లో ఓటమికి ప్రస్తుతజట్టులో 30 ఏళ్లకుపైబడిన వారే ఎక్కువ ఉండటం అన్న భావన వ్యక్తం చేస్తోంది. అయితే గత ఏడాదే టి20లోకి అరంగేట్రంచేసిన సూర్య మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. వచ్చే ఏడాది వన్డేలు, టెస్టులకు అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో ఆటగాళ్లపై భారం పడకుండా వారి ఫిట్‌నెస్ దెబ్బతినకుండా చూడటంకోసం బిసిసిఐ ఈనిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రచారంజరుగుతోంది. అయితే బిసిసిఐ అధికారికంగాప్రకటించకపోయినా సూర్య ఫ్యూచర్‌పై ఫ్యాన్స్ ఆందోళనతో వెలుగులోకి వచ్చింది. ఈనిర్ణయం తీసుకుంటే ముందు సెలక్షన్ కమిటీనే ప్రక్షాలనచేయాలని ఫ్యాన్స్ డిమాండ్‌చేస్తున్నారు. క్రికెట్‌గురించి ఆధునికంగా ఆలోచించే కోచ్‌ను ఎంపికచేయాలని మోడ్రన్‌క్రికెట్‌కు సరిపడే క్రికెటర్లను ఎంపికచేయాలనిసూచిస్తున్నారు. 30 ఏళ్లరూల్ అమలయితే సూర్యతోపాటు పాండ్యాకూడా ఆడలేరని ఫ్యాన్స్ చెపుతున్నారు. 30ఏళ్లు పైబడిన ఆటగాళ్లతోనే సిఎస్కే ఐపిఎల్‌ట్రోఫీ గెలిచిందని గుర్తుచేస్తున్నారు. ఫిట్‌నెస్ నైపుణ్యం ఆధారంగా ఆటగాళ్లను ఎంపికచేయాలేకాని వయసునుబట్టికాదని విమర్శలు వెల్లువెత్తాయి. ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా ఎంపికైనవారిలో కోహ్లీ, సూర్యలతోపాటు ఐదుగురు 30 ఏళ్లుపైబడిన ఆటగాళ్లున్నారు. క్రికెట్‌లో అసలు దోషులు క్రికెటర్లుకాదు సెలక్టర్లు, మేనేజ్‌మెంట్, ఫైర్‌పవర్ ఉన్న ఆటగాళ్లను వీరు ఎంపికచేయడంలేదన్న విమర్శలు ట్రోల్ అవుతున్నాయి.

## షాహీన్ గాయపడటమే మమ్మల్ని దెబ్బతీసింది: బాబర్

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ 2022 ఫైనల్‌లో తమ ఓటమికి బ్యాటింగ్ వైఫల్యంతోపాటు కీలకసమయంలో షాహీన్‌అఫ్రిది గాయపడటమే ప్రధానకారణమని పాకిస్థాన్ కెప్టెన్ బాబర్‌అజమ్ అన్నాడు. ఇంగ్లండ్‌తో ఓటమి తర్వాత స్పందించిన బాబర్ షాహీన్ గాయపడకుండా ఉంటే ఫలితం మాకు అనుకూలంగా ఉండేదన్నాడు. ఛాంపియన్స్ ఇంగ్లండ్‌కు అభినందనలని ఈ విజయానికి వారుపూర్తిగా అర్హులని అన్నాడు.
మాప్లేయర్లకు నేను చెప్పిందికూడా ఒక్కటేనని, మనం మన సహజమైన ఆటను ఆడదామన్నానని చెప్పాడు. బ్యాటింగ్‌లో మేం 20 పరుగులు తక్కువచేసాం. అయినా మా బౌలర్లు అసాధారణ రీతిలో కట్టడిచేసారని, మా బౌలింగ్‌యూనిట్‌ప్రపంచంలోనే ఉత్తమమైనదని బాబర్ కితాబునిచ్చాడు. కీలక సమయంలో షాహీన్ గాయపడటం మా విజయావకాశాలను దెబ్బతీసిందని బాబర్ వెల్లడించాడు.

# డిజిటల్ రూపాయితో నష్టాలే ఎక్కువ !


**న్యూఢిల్లీ, నవంబరు 13:** నగదుకు బదులు డిజిటల్ కరెన్సీని వినియోగించే ట్రెండ్ పెరుగుతోంది. ప్రపంచంలోని ఇతర దేశాల మాదిరిగానే, భారతదేశంలో కూడా క్రిప్టోకరెన్సీని ఉపయోగించే ట్రెండ్ వచ్చేసింది. అయితే కరెన్సీ



వల్ల కలిగే ప్రయోజనాలు ఎంతగానో ఉన్నట్లే నష్టాలు కూడా చాలా ఎక్కువ. ఆన్‌లైన్ మోసం నుంచి ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతు వరకు రకరకాలుగా మోసాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పూర్తిగా దేశీయ డిజిటల్ కరెన్సీని తీసుకురాబోతోంది. రిజర్వ్ బ్యాంకు భారతదేశపు మొట్టమొదటి డిజిటల్ రూపాయి పైలట్ ప్రాజెక్ట్‌ను ఈ నెల 1 నుంచి ప్రారంభించింది. డిజిటల్ కరెన్సీ త్వరలో రిటైల్ లేదా మార్కెటింగ్‌లో కూడా ఉపయోగించబడుతుంది. సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీ అని కూడా పిలువబడే డిజిటల్ రూపాయి ఇప్పటికే పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించబడింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకారం, డిజిటల్ కరెన్సీ వినియోగం వాణిజ్యంలో పెను మార్పులకు దారితీస్తుంది. ఈ నాణేలపై ప్రభుత్వ ముద్ర ఉండడంతో ఆర్థిక మోసం, నష్టం జరిగే అవకాశం ఉండదు. డిజిటల్ రూపాయి కోసం తొమ్మిది బ్యాంకులను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గుర్తించింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఎస్ బ్యాంకు, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు, హెచ్‌ఎస్‌బిసి బ్యాంకులు న్నాయి. దేశంలో డిజిటల్ లావాదేవీలు పెంచడంతో పాటు భౌతిక కరెన్సీ నిర్వహణకు అయ్యే ఖర్చును తగ్గించుకోవడంలో భాగంగా ఆర్‌బిఐ డిజిటల్ రూపాయి తీసుకొస్తోంది. డిజిటల్‌రూపాయి వర్చువల్ కరెన్సీ కాబట్టి దానికి ఎటువంటి రిస్క్ ఉండదు. ప్రపంచంలో ఉన్న వర్చువల్ కరెన్సీ. ఇ-రూపాయి డబ్బు లావాదేవీ ప్రక్రియను సులభతరం చేస్తుంది. నోట్ల ప్రింటింగ్ ఖర్చు కూడా ఉండదు. ఎలాంటి ఇబ్బందిలేకుండా ఫాస్ట్ ఎక్ఛేంజ్ సాధ్యమవుతుంది. ఎటువంటి అదనపు లావాదేవీ రుసుము లేకుండా అన్ని చెల్లింపులు చేయవచ్చు. సిబిడిసి లేదా ఇ-రూపాయిలు నిజమైన కరెన్సీకి సమానం. అందుకే కాగితం నోట్లకు బదులుగా ఇ-కరెన్సీ కూడా ఉపయోగించబడుతుంది. యూపిఐ ద్వారా లావాదేవీలకు వినియోగదారుకు బ్యాంకు ఖాతా అవసరం. డిజిటల్ కరెన్సీలకు బ్యాంకు ఖాతా అవసరం లేదు. డిజిటల్ కరెన్సీలకు గడువు తేదీ ఉండదు. ఈ డిజిటల్ కరెన్సీని జీవితాంతం ఉపయోగించుకోవచ్చు. అలాగే డిజిటల్ కరెన్సీ ఏవిధంగానూ దెబ్బతినదు లేదా నాశనం చేయబడదు. బిట్ కాయిన్ వంటి కరెన్సీలలో ఇ-రూపాయిలు ఆర్థిక ప్రమాదానికి అవకాశం లేదు.

## కొత్త పింఛన్‌పై నెలకొంటున్న సందేహాలు!

**ముంబై, నవంబరు 13:** ఎన్‌పిఎస్ (జాతీయ పెన్షన్ పథకం) అనేది సబ్‌స్క్రైబర్లకు వృద్ధాప్య భద్రతను అందించడానికి ప్రభుత్వం ప్రారంభించిన పెన్షన్-కమ్-ఇన్వెస్ట్‌మెంట్ పథకం. ఇందులో పొదుపు చేసిన 60యేళ్లు నిండిన తర్వాత 60శాతం వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. మిగతా డబ్బు యాన్యుటీలుగా మారుతుంది. 75యేళ్ల వయస్సులో మొత్తం నిధులు లేదా కొంత తీసుకునే ఆప్షన్ ఎంచుకోవచ్చు. దీన్ని పిఎఫ్‌ఆర్‌డిఎ నిర్వహిస్తుంది. పిపిఎఫ్ అనేది భారత ప్రభుత్వం ప్రారంభించిన దీర్ఘకాలిక పదవీ విరమణ పొదుపు పథకం, ఇది పదవీ విరమణ తర్వాత మెరుగైన జీవితాన్ని అందిస్తుంది. ఈ ఖాతాలో చేసిన కనిష్టంగా 500 పొదుపు చేయ్యొచ్చు. గరిష్టంగా 1.5 లక్షలు పొదుపు చేయొచ్చు. పిపిఎఫ్‌కు ఆదాయపుపన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద పన్ను మినహాయింపు ఉంటుంది. దీన్ని మెచ్యూరిటీ కాలం 15 సంవత్సరాలు. పిపిఎఫ్ చాలా సురక్షితమైనది. రిస్క్ లేనిది, ఎందుకంటే ఇది ప్రభుత్వం నిర్దేశించిన ఫిక్స్‌డ్ రిటర్న్ స్కీమ్, అయితే




ఎన్‌పిఎస్ అనేది మార్కెట్‌కి రిటర్న్‌లపై ఆధారపడి ఉంటుంది. ఎన్‌పిఎస్‌లో పదవీ విరమణ తర్వాత 60శాతం మాత్రమే విత్‌డ్రా చేసుకోవచ్చు. మిగతా 40శాతంతో వార్షిక యాన్యుటీని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. పిపిఎఫ్‌లో మెచ్యూరిటీ మొత్తానికి సంబంధించి ఎటువంటి పరిమితులు లేవు. పిపిఎఫ్‌లో వడ్డీ, మెచ్యూరిటీ మొత్వానికి పన్ను ఉండదు కాబట్టి పిపిఎఫ్ మంచిపన్ను ఆదా చేసే పెట్టుబడి. ఇది ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద మినహాయింపును అందిస్తుంది. సెక్షన్ 80సిసిడి కింద ఎన్‌పిఎస్ విషయంలోరూ.2లక్షల వరకు మొత్తం ప్రయోజనం ఉంటుంది. 2లక్షలు దాటితే పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఎన్‌ఆర్‌ఐలు ఎన్‌పిఎస్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టవచ్చు కానీ పిపిఎఫ్‌లో పెట్టుబడి పెట్టలేరు.

## రూ.2.85 లక్షల కోట్లకు మైక్రోఫైనాన్స్ రుణాలు



**ముంబై, నవంబరు 13:** దశాబ్దం క్రితం 16 వేల కోట్ల రూపాయలుగా ఉన్న సూక్ష్మ రుణాల వ్యాపార పరిమాణం గత ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 2.85 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్- ఎంఎఫ్ఐలు, చిన్న ఫైనాన్స్ బ్యాంకులు, బ్యాంకులు మొదలైన దాదాపు 100 సంస్థలు ఈ రుణాలు ఇస్తున్నాయి. 2025 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఈ మార్కెట్ పరిమాణం 17 లక్షల కోట్ల రూపాయలకు చేరగలదని పరిశ్రమ వర్గాలు రూపొందించిన నివేదికలో వెల్లడైంది. మైక్రో ఫైనాన్స్ సంస్థల నెట్‌వర్క్ సిఇఒ అలోక్ మిశ్రా ఈ విషయాలు వెల్లడించారు. సగటు రుణ పరిమాణం, కాల వ్యవధులు పెరుగుతున్నాయని ఆయన చెప్పారు. ప్రస్తుతం నాలుగింట మూడొంతుల రుణాల కాల వ్యవధి 18 నెలలకుపైగా ఉంటోందన్నారు. ఈ రంగం దాదాపు 1.6 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తోందని మిశ్రా వివరించారు. ఎక్కువగా రుణ కార్యకలాపాలు టాప్ 300 జిల్లాలకు మాత్రమే పరిమితమవుతున్నాయని, వీటిని మరింతగా విస్తరించాల్సి ఉందని చెప్పారు. మరోవైపు రెండేళ్ల కొవిడ్ దెబ్బతో మైక్రోఫైనాన్స్ సంస్థలు 5-19 శాతం వరకూ నష్టపోయాయని పేర్కొన్నారు. అయితే, కరోనా మహమ్మారి తగ్గుముఖం పడుతుండడంతో మొండిబాకీల రికవరీ క్రమంగా మెరుగుపడుతోందని మిశ్రా తెలిపారు.

## వాణిజ్యం

## 'బాబాజీ' బ్యాంకు లైసెన్సు రద్దుచేసిన ఆర్‌బిఐ

**ముంబై, నవంబరు 13:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకులపై కఠినంగా వ్యవహరిస్తోంది. నిబంధనలు పాటించని బ్యాంకులపై కొరడా ఝుళిపిస్తోంది. రూల్స్ ఉల్లంఘించిన బ్యాంకుల లైసెన్స్‌లు రద్దు చేయడం, భారీ జరిమానా విధించడం వంటి చర్యలకు దిగుతోంది. ఇక తాజాగా దేశంలో ఒక ప్రధాన బ్యాంకు లైసెన్స్‌ను రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రలోని యవత్మాల్‌లోని బాబాజీ డేట్ మహిళా సహకారి బ్యాంకు లిమిటెడ్ లైసెన్స్‌ను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రద్దు చేసిది. ఈ మేరకు ఆర్‌బిఐ ప్రకటించింది. రుణదాతకు తగినంత మూలధనం, సంపాదన అవకాశాలు లేనందున ఈ చర్య తీసుకున్నట్లు రిజర్వ్ బ్యాంకు తెలిపింది. బ్యాంకు విడుదల చేసిన డేటాను ఉటంకిస్తూ రిజర్వ్ బ్యాంకు డిపాజిటర్లలో 79శాతం మంది తమ డిపాజిట్ల పూర్తి మొత్తాన్ని డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ నుంచి పొందేందుకు అర్హులు. ఈ బ్యాంకు లైసెన్స్‌ని రద్దు చేసినందున బాబాజీ డేట్ మహిళా సహకారి బ్యాంకు లిమిటెడ్, ఆర్‌బిఐ అందించిన సమాచారం ప్రకారం, ఇతరత్రా డిపాజిట్లు తీసుకోవడం, చెల్లింపులు చేయడం వంటి 'బ్యాంకింగ్' వ్యాపారాన్ని కొనసాగించకుండా నిషేధించబడింది.




## బేకరీ రంగంపై గోధుమ ధరల ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, నవంబరు 13:** దేశంలో గోధుమల ధరలు భారీగా పెరిగాయి. మే 2022లో దేశీయ మార్కెట్లో ధరల పెరుగుదల కారణంగా, ప్రభుత్వం గోధుమల ఎగుమతిని నిషేధించింది. అయినా మే నుంచి ఇప్పటి వరకు గోధుమల ధరలు 27శాతం పెరిగాయి. కొద్ది రోజులుగా ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతోంది. అప్పట్లో వంట నూనె ధరలు కూడా భారీగా పెరిగాయి. దిగుమతి పన్ను గోధుమల ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం బహిరంగ మార్కెట్లో నిల్వ చేసిన స్టాక్ నుంచి గోధుమలను విడుదలచేసే అవకాశం ఉంది. ఇది కాకుండా, దేశంలో గోధుమ దిగుమతిపై 40శాతం దిగుమతి పన్ను రద్దు చేసే అవకాశం కూడా ఉంది. ఎగుమతులను నిషేధించిన తర్వాత కూడా గోధుమల ధరలు పెరిగాయి. దేశీయ మార్కెట్లో గోధుమ ధర టన్ను రూ.26,500కి పలుకుతున్నాయి. ప్రపంచంలో గోధుమల ఉత్పత్తిలో భారత్ రెండవ స్థానంలో ఉంది. దేశంలో వినియోగం కూడా చాలా ఎక్కువగా ఉంది. గోధుమ ధరలు పెరిగిన కారణంగా బిస్కెట్లు, బ్రెడ్ వంటి వాటితో తయారైన ఉత్పత్తుల ధరలు పెరిగే అవకాశాలున్నాయి. అయితే కొత్త గోధుమ క్రాప్ రావాలంటే సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో అప్పటి వరకు ధరలను అదుపులో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. ప్రస్తుతం ప్రభుత్వ గిడ్డంగిలో 21.5మిలియన్ టన్నుల గోధుమనిల్వ ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14